సోమవారం
12-08-2024

సంపుటి : 19
సంచిక : 337

పేజీలు : 12, వెల : 4 రూ.

# ది క్రైమ్ న్యూస్

Crime News

తెలుగు దినపత్రిక

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## ప్రజలకు బిగ్ అలర్ట్.. వర్షాలే.. వర్షాలు.. 3 రోజుల వెదర్ రిపోర్ట్ ఇదిగో..



**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** నైరుతి రుతుపవనాలతో తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.. రుతు పవనాలకు తోడు నిన్నటి ద్రోణి సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో దక్షిణ అంతర్గత కర్ణాటక నుండి కొమోరిన్ ప్రాంతం వరకు కొనసాగు తున్నది. దీని ప్రభావంతో ఆదివారం నుంచి నాలుగు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ మిగతా 2లో..

## రైతులకు గుడ్ న్యూస్..

### 109 రకాల పంటల వంగడాలను విడుదల చేసిన ప్రధాని



**న్యూఢిల్లీ (ది క్రైమ్ న్యూస్):** వ్యవసాయ ఉత్పాదకత, రైతుల ఆదాయాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం సరికొత్త విత్తనాలను విడుదల చేశారు. వ్యవసాయ, ఉద్యానవన పంటల్లో అధిక దిగుబడినిచ్చే, రకరకాల వాతావరణల పరిస్థితిని తట్టుకునేలా ఈ బయోఫోర్టిఫైడ్ విత్తనాలను తయారు చేశారు. ఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో అధిక దిగుబడినిచ్చే 109 రకాల పంటల వంగడాలను ప్రధాని మోదీ విడుదల చేశారు. 109 రకాల వంగడాలలో 61 పంటల్లో 34 క్షేత్ర పంటలు, 27 ఉద్యాన పంటలు ఉన్నాయి. ఈ విత్తనాల్లో.. పొలాల్లో పండే పంటల విషయానికొస్తే.. మినుము, నూనెగింజలు, చిక్కుడు, చెరకు, పత్తి సహా ఇతర పంటలు ఉన్నాయి. అలాగే ఉద్యాన పంటల విషయానికొస్తే, వివిధ మిగతా 2లో..

## తెలంగాణలో అమెజాన్ వెబ్ సర్వీసెస్

# విస్తరణ



**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** పెట్టుబడులను ఆకర్షించటమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. తెలంగాణలో డేటా సెంటర్ కార్యకలాపాలపై చర్చలు జరిపారు. ఇప్పటికే తెలంగాణలో అమెజాన్ కంపెనీ కార్యకలాపాలను విస్తరించిన విషయం తెలిసిందే. ప్రపంచంలోనే అమెజాన్ కంపెనీకి చెందిన అతిపెద్ద కార్పొరేట్ భవనం హైదరాబాద్లో ఉంది. గత ఏడాది అమెజాన్ డెడికేటేడ్ ఎయిర్ కార్గో నెట్‌వర్క్ 'అమెజాన్ ఎయిర్' ప్రారంభించింది. అమెజాన్ వెబ్ సర్వీసెస్ కు సంబంధించి హైదారాబాద్లో మూడు డేటా సెంటర్లు ఇప్పటికే పనిచేస్తున్నాయి. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్ ఆధారిత సేవలతో కొత్త హైపర్ స్కేల్ డేటా సెంటర్‌తో పాటు తమ వ్యాపారాన్నివిస్తరించే ఆలోచనలను ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ అమెజాన్‌తో చర్చలు విజయవంతమయ్యాయని ప్రకటించారు. ప్రభుత్వం తరఫున తగినంత సహకారంతో పాటు ఉత్తమమైన ప్రోత్సాహకాలు అందిస్తామని వారికి హామీ ఇచ్చినట్లు చెప్పారు. రాష్ట్రంలో భారీ విస్తరణకు కంపెనీ ముందుకు వస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్ వైస్ ప్రెసిడెంట్ కెర్రీ పర్సన్ మాట్లాడుతూ, హైదరాబాద్‌లో తమ క్లౌడ్ సదుపాయాలను మరింత విస్తరించే అవకాశాలపై ఆనందం వ్యక్తం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో అమెజాన్ వెబ్సర్వీసెస్ క్లౌడ్ సేవల వృద్ధికి హైదరాబాద్ కీలక పాత్ర పోషిస్తుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ వృద్ధిలో ఆశించిన లక్ష్యాలను అందుకునేందుకు తమ కంపెనీ భాగస్వామ్యం తప్పకుండా ఉంటుందన్నారు.

## ఇళ్లపై జాతీయ జెండా ఎగురవేయాలి

### కిషన్‌రెడ్డి పిలుపు



**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** ఇండిపెండెన్స్ డే సందర్భంగా తెలంగాణలో ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురేవయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కోరారు. ఆదివారం (ఆగస్టు11) హైదరాబాద్‌లోని రాంనగర్ చౌరస్తాలో తిరంగా ర్యాలీని కిషన్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. 'జెండా పండుగ ప్రారంభమైంది. గత మూడు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జెండా పండుగను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నాం. హర్ ఘర్ తిరంగా పేరుతో ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగరవేయాలని ప్రధాని పిలుపునిచ్చారు. భారతీయ జనతా యువమోర్చ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా తిరంగా ర్యాలీని తిరంగా యాత్రను నిర్వహిస్తాం. గత ఆగస్టు 15న సుమారు 23 కోట్ల మంది ప్రజలు తమ ఇళ్లపై జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. మళ్లీ ఈసారి అదే స్ఫూర్తిని కొనసాగించాలని ప్రధాని పిలుపునిచ్చారు' అని కిషన్‌రెడ్డి తెలిపారు.

## మణిపూర్‌లో బాంబు పేలుడు..

### మాజీ ఎమ్మెల్యే సతీమణి మృతి



**ఇంఫాల్:(ది క్రైమ్ న్యూస్):** ఈశాన్య రాష్ట్రంలో మణిపూర్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. మణిపూర్‌లో బాంబు పేలుడు ఘటనలో మాజీ ఎమ్మెల్యే భార్య మృతిచెందారు. మరోవైపు.. తెంగ్నౌపాల్ జిల్లాలో ఉగ్రవాదులకు, గ్రామ వాలంటీర్లకు మధ్య జరిగిన కాల్పుల్లో నలుగురు వ్యక్తులు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. వివరాల ప్రకారం.. మణిపూర్‌లోని కాంగ్‌పోక్పి జిల్లాలో బాంబు పేలుడు ఘటన చోటుచేసుకుంది. శనివారం రాత్రి సైకుల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే యమ్‌థాంగ్ హౌకిప్ ఇంటి పక్కనే బాంబు పేలుడు సంభవించింది. ఈ పేలుడు ఘటనలో హౌకిప్ రెండో భార్య సపం చారుబాలా తీవ్రంగా గాయపడ్డారు. అనంతరం ఆమెను స్థానిక ఆసుపత్రికి తరలించగా మృతిచెందినట్టు వైద్యులు మిగతా 2లో..

## ఆకతాయి పనితో కదులుతున్న ట్రైన్ నుంచి దూకిన ప్రయాణికులు

వివరాలు 2లో..

## రాజకీయాల కోసం రాష్ట్ర ప్రయోజనాలు

# తాకట్టు పెట్టొద్దు



**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి లేకపోతే.. రాష్ట్రం నుంచి వెళ్లిపోతామని అమర్‌రాజా సంస్థ చెబుతున్నట్లు వార్తలు రావడంపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. అమర్‌రాజా సంస్థ రాష్ట్రాన్ని వీడుతున్నట్టు వార్తలు రావడం దురదృష్టకరమని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ వైఖరేంటో అర్థంకాక కేన్స్ టెక్నాలజీ అనే సంస్థ తెలంగాణ నుంచి గుజరాత్‌కు వెళ్లిపోయిందని.. వీటితోపాటు కార్నింగ్ సంస్థ తమ ప్లాంట్‌ను చెన్నైకి తరలించిందని గుర్తుచేశారు. ఇప్పుడు అమరరాజా కూడా వెళ్లిపోతానని చెబుతుంటే తెలంగాణ బ్రాండ్ కు ఇది తీవ్ర నష్టం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టటం ఎంతమాత్రం మంచిది కాదని అన్నారు. ప్రభుత్వ పాలసీలు పెట్టుబడులను ఆకర్షించేందుకు అనుగుణంగా కొనసాగించాలని సూచించారు. రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం పెట్టుబడిదారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అలాగే కొనసాగిస్తుందని ఆశిస్తున్నామని కేటీఆర్ తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని అమరరాజా సంస్థ ఇతర ప్రాంతాలకు తరలిపోకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.

## బీజేపీతో కలిసి కాంగ్రెస్ తెలంగాణకు అన్యాయం చేస్తోంది



**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ హామీల్లో ఒక్కటైన రైతుభరోసా ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. అలాగే, నిరుద్యోగులకు గాలికి వదిలేశారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాగా, హరీష్ రావు సిద్దిపేటలో ఆదివారం మీడియాతో మాట్లాడుతూ..' తెలంగాణలో ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేతలు ఆరు గ్యారంటీలు అంటూ గొప్పలు చెప్పి.. అధికారంలోకి వచ్చాక అందరినీ మోసం చేశారు. ముఖ్యంగా రైతులను కాంగ్రెస్ సర్కార్ నిండా ముంచింది. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. ఎన్నికల హామీలు అమలు చేయకపోవడంతో వాటిపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు. హస్తం పార్టీ అధికారంలోకి వచ్చి నెలలు గడిచింది. ఆగష్టు నెల వచ్చినా ఇంకా రైతుబంధు డబ్బులే రాలేదని అన్నారు. మరోవైపు, రైతు భరోసా ఊసే లేదని ఎద్దేవా చేశారు. ఇదే ➤ మిగతా 2వ పేజిలో..

## ఎయిర్‌పోర్టులో ఓ వ్యక్తి వింత ప్రవర్తన.. అనుమానం వచ్చి చెక్ చేయగా!



**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** అధికారుల కళ్లు గప్పి స్మగ్లర్ల ఇల్లీగల్ దందా అంతర్జాతీయ మార్కెట్లో జోరుగా సాగుతుంది. ఈ నేపథ్యంలో విదేశాల్లో చవకగా దొరికే బంగారాన్ని వివిధ మార్గాల్లో స్వదేశానికి తీసుకొచ్చేందుకు కేటుగాళ్లు నానాపాట్లు పడుతున్నారు. తాజాగా బంగారాన్ని తీసుకొచ్చేందుకు యత్నించిన ఓ వ్యక్తిని ఎయిర్ ఫోర్టు అధికారులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు. ఎవరికీ అనుమానం రాకుండా షూలో దాదాపు ఒకటిన్నర కేజీల బంగారాన్ని దాచేశాడు. అయితే అతగాడి నడక, వ్యవహారంలో ఏదో తేడా కొట్టింది. ఇదే విషయం పసిగట్టిన అధికారులు క్షుణ్ణంగా పరిశీలించగా అసలు బండారం బయటపడింది. ఈ సంఘటన హైదరాబాద్ శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీమిగతా 2లో..

## విషాదం..

### రైలు ఢీకొని తండ్రి లైన్‌మెన్, ఇద్దరు కూతుళ్లు మృతి



**మేడ్చల్: (ది క్రైమ్ న్యూస్):** మేడ్చల్ జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. రైలు ఢీకొన్న ఘటనలో తండ్రి, ఇద్దరు కుమార్తెలు మృతిచెందారు. ఈ ఘటన గౌడవెల్లి రైల్వేస్టేషన్ వద్ద జరిగింది. వివరాల ప్రకారం.. రైల్వే లైన్‌మెన్‌గా పనిచేస్తున్న కృష్ణ తన ఇద్దరు పిల్లలను తీసుకుని ట్రాక్ వద్ద పనులు చేసేందుకు వెళ్లారు. ఈ క్రమంలో తన కుమార్తెలను ట్రాక్‌పై కూర్చోబెట్టి కృష్ణ పనులు చేసుకుంటున్నాడు. అదే సమయంలో సడెన్‌గా రైలు రావడంతో ట్రాక్‌పై ఉన్న తన పిల్లలను కాపాడేందుకు కృష్ణ ప్రయత్నించాడు. ఈ క్రమంలో వారిని కాపాడబోయి రైలు తగిలి ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. ఇక, మృతులను రాఘవేంద్ర మిగతా 2లో..

# కేంద్ర మంత్రులు ఇద్దరూ అసమర్థులే..

### బీఆర్ఎస్ నేత షాకింగ్ కామెంట్స్



**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీలు ఒప్పందం ప్రకారమే పనిచేస్తున్నారని బీఆర్ఎస్ నేత రావుల శ్రీధర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్‌ను ఔట్ డేటెడ్ పార్టీ అని బండి సంజయ్ ఆరోపించడం వారి మూర?త్వానికి నిదర్శనం అని విమర్శించారు. ప్రస్తుత బీజేపీ ఎంపీలు అందరూ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నేతల చేతిలోనే ఓడిపోయారని గుర్తుచేశారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి నయా పైసా తేలేని వాళ్లు కూడా కేటీఆర్ అరెస్ట్ గురించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేటీఆర్‌ను రేవంత్ రెడ్డి జైల్లో పెడతారని సంజయ్ ఎలా మాట్లాడతారని నిలదీశారు. కేంద్ర సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సమంజసమా అని ప్రశ్నించారు. ఇద్దరు అసమర్థ కేంద్ర మంత్రులు తెలంగాణ రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రివర్గంలో ఉన్నారని విమర్శించారు. కరీంనగర్ ఎంపీగా ఉన్న బండి సంజయ్ కొత్త కల్వర్టుకైనా నిధులు తెచ్చారా అని నిలదీశారు. చిల్లర మాటలు మాట్లాడి సంజయ్ తన పరువు తీసుకుంటున్నారని రావుల శ్రీధర్ రెడ్డి ఎద్దేవా చేశారు.

## సీతారామ ప్రాజెక్ట్ ట్రయల్ రన్

### ప్రారంభించిన మంత్రులు



**ఖమ్మం:(ది క్రైమ్ న్యూస్):** సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ ట్రయల్ రన్‌ను మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం పుసుగూడెం, కమలాపురం పంప్ హౌస్?లను మంత్రులు పరిశీలించారు. అనంతరం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ, భద్రాద్రి సీతారామ ప్రాజెక్టు 2, 3 లిఫ్ట్ ఇరిగేషన్లను సీఎం రేవంత్‌రెడ్డి ఆగస్టు 15న ప్రారంభిస్తారని తెలిపారు. అదే రోజు రూ.2 లక్షల రుణమాఫీ మిగతా 2లో..

## బండి సంజయ్ సీఎం రేవంత్‌కు కోవర్టు



**హైదరాబాద్: (ది క్రైమ్ న్యూస్):** బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద మండిపడ్డారు. ఆయన ఆదివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై ఫైర్ అయ్యారు. 'నిరుద్యోగులు రోడ్డెక్కుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. బీజేపీ నాయకులు అసలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించటం లేదు. కేంద్ర సహాయ మంత్రి బండి ➤ మిగతా 2వ పేజిలో..

# సిసోడియా విడుదలతోకి కొత్త ఊపిరి..
# ఒక్కసారిగా మారిన ఢిల్లీ రాజకీయ ముఖచిత్రం..



**ఢిల్లీ, (ది క్రైమ్ న్యూస్):** నాయకుడు లేని రాజకీయ పార్టీ.. కెప్టెన్ లేని పడవ ప్రయాణం ఒక్కటే. రాజకీయాల్లో పార్టీల అధినేతలకు ఉన్న ప్రాముఖ్యత అలాంటిది. సిద్ధాంతాలపై నిర్మితమైన పార్టీలకు సైతం నాయకత్వ సమర్థత, వారు తీసుకునే నిర్ణయాలు, అమలు చేసే వ్యూహాలే పార్టీ జయాపజయాలను నిర్ణయిస్తాయి. కొద్ది నెలల్లో దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. పూర్తిగా పట్టణ రాష్ట్రమైన ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ గత దశాబ్దకాలంగా అధికార పీఠంపై పాగా వేసింది. అంతకంటే ముందు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కనీసం ప్రధాన ప్రత్యర్థిగా నిలబడలేకపోయింది. ఈ మధ్య కాలంలో జరిగిన అనేక ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ భారతీయ జనతా పార్టీ మధ్యనే ప్రధాన పోటీ నెలకొంది. తాజాగా జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో విపక్ష కూటమి లో భాగంగా ఆప్, కాంగ్రెస్ పార్టీలు కలిసి పోటీ చేసినా సరే.. కమలదళాన్ని నిలువరించలేకపోయాయి. ఈ సంగతెలా ఉన్నా.. జైలు నుంచి మనీశ్ సిసోడియా విడుదల ఆమ్ ఆద్మీ పార్టీకి ఎంతో ఉపశమనం కల్గించింది. అసెంబ్లీ ఎన్నికల పోరులో ఆ పార్టీ పైచేయి సాధించేందుకు ఆస్కారం కల్పించింది. ఢిల్లీ మద్యం పాలసీ అక్రమాల కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ అగ్రనేతలు అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా.. ఇద్దరూ ఢిల్లీలోని తిహాడ్ జైలు జీవితం గడపాల్సి వచ్చింది. పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కొద్ది నెలల క్రితం అరెస్టవగా, మనీశ్ సిసోడియా 17 నెలల జైలు జీవితం అనంతరం సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో విడుదలయ్యారు. లోక్‌సభ ఎన్నికల సమయంలో అరెస్టయిన కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో ఎన్నికల ప్రచారం చేయగలిగారు. ఆ తర్వాత మళ్లీ లొంగిపోయి జైలు జీవితాన్ని గడుపుతున్నారు. ఆ పార్టీకి వ్యూహకర్తలుగా వ్యవహరిస్తూ సమయానుకూలంగా రాజకీయ ఎత్తుగడలు వేస్తూ అతి తక్కువ సమయంలోనే పార్టీకి జాతీయ హోదా తీసుకురావడంలో అరవింద్ కేజ్రీవాల్ చతురత అత్యంత కీలకం. అలాగే ఆ పార్టీలో సెకండ్-ఇన్-కమాండ్ హోదాలో ఉన్న మనీశ్ సిసోడియా సైతం కేజ్రీవాల్‌కు అన్ని అంశాల్లో చేదోడువాదోడుగా నిలిచారు. ఇద్దరు నేతలు తమ వాక్పటిమతో ఓటర్లను ఆకట్టుకోగలరు. వాగ్ధాటితో ప్రత్యర్థులకు ముచ్చెమటలు పట్టించగలరు. అలాంటి నేతలిద్దరూ జైల్లో ఉంటే ఇక ఆ పార్టీని ఈ ఇద్దరు నేతల మాదిరిగా నడిపించగల సమర్థత మిగతా ఎవరిలోనూ లేదు. ఇదే కేసులో జైలుపాలై విడుదలైన సంజయ్ సింగ్, ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న అతీషి మర్లేనా, కేజ్రీవాల్ సతీమణి సునీత కేజ్రీవాల్ సహా మరెవరూ ఈ ఇద్దరు నేతల స్థాయిని అందుకోలేకపోయారు. అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా కొద్ది నెలలు మాత్రమే మిగిలున్న సమయంలో అగ్రనేతల్లో ఒక్కరైనా బయటకు రాకుండా ఆ పార్టీని ఎన్నికల రణరంగంలో నడిపించడం మిగతావారికి కష్టంగా మారేది. సరిగ్గా ఇదే సమయంలో సిసోడియా విడుదల కావడం ఆ పార్టీకి కొత్త ఊపిరి అందించినట్టయింది. 2025 ఫిబ్రవరిలో ఢిల్లీలోని 70 స్థానాలకు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో సైతం ప్రధాన పోరు ఆమ్ ఆద్మీ పార్టీ మధ్యనే ఉంటుంది. అయితే పూర్వవైభవం కోసం ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికలను ముక్కోణపు పోటీగా మార్చేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈ పరిస్థితుల్లో సిసోడియా విడుదల కారణంగా ఆప్ ఎదుర్కొంటున్న నాయకత్వలేమి సమస్యను కొంతమేర అధిగమించగల్గుతుంది. కారణాలను విశ్లేషిస్తే.. 1. అరవింద్ కేజ్రీవాల్ తరహాలోనే మనీష్ సిసోడియా కూడా ప్రజల్లో ఆదరణ కల్గిన నాయకుడు. తన ప్రసంగాల ద్వారా జనాన్ని పోగుచేసి ప్రజలకు సందేశం ఇవ్వడంలో నిపుణుడు. 2013లో ఢిల్లీలో ఆప్ తొలి ప్రభుత్వం ఏర్పడినప్పుడు, సిసోడియాను కేజ్రీవాల్ డిప్యూటీ సీఎంగా ఎంపిక చేశారు. జైలుకు వెళ్లే వరకు సిసోడియా డిప్యూటీ సీఎంగా కొనసాగారు. 2. సిసోడియా ఆప్ వ్యవస్థాపక సభ్యుడు. ఎన్నికల పోరాట వ్యూహం నుంచి కార్యకర్తల వరకు పార్టీలో అన్నీ ఆయనకు తెలుసు. ఇది మాత్రమే కాదు, ఢిల్లీలోని పాఠశాలలకు సంబంధించి ఆయన చేసిన కృషి అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంది. ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా అధునాతన సదుపాయలతో నాణ్యమైన విద్యను ప్రభుత్వ పాఠశాలల్లో అందించేలా చేయడంలో సిసోడియా చేసిన కృషి మరువలేనిది. అదే ఇప్పుడు ఆయనకు ప్రచారాస్త్రంగా మారనుంది. 3. సిసోడియా బెయిల్ ద్వారా విడుదలవడం ఢిల్లీ రాజకీయాలను ఉద్వేగానికి గురి చేస్తోంది. ఆమ్ ఆద్మీ పార్టీ సైతం జైల్లో ఉన్న అరవింద్ కేజ్రీవాల్, విడుదలైన సిసోడియా ద్వారా భావోద్వేగాలను పండించి ఓట్లు పిండుకోవాలని చూస్తోంది. జైలు నుంచి విడుదలైన తర్వాత మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ప్రజల్లోకి వెళ్లి కేజ్రీవాల్ అరెస్టు గురించి, జైలు జీవితం గురించి చెప్పాలని సూచించారు. తద్వారా కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడుతోందని చిత్రీకరిస్తూ ప్రజల సానుభూతి పొందాలని పథక రచన చేశారు. అది అమలైతే.. సానుభూతి అస్త్రంగా మారే అవకాశం లేకపోలేదు. ఢిల్లీ రాజకీయాల్లో ఎలాంటి మార్పులు రాబోతున్నాయి? జైలుకు వెళ్లే ముందు వరకు మనీశ్ సిసోడియా ఢిల్లీ డిప్యూటీ సీఎంగా ఉన్నారు. ఆయనకు విద్య, ఎక్సైజ్ వంటి కీలకమైన శాఖల బాధ్యతలు ఉండేవి. ఇప్పుడు జైలు నుంచి విడుదలైన తర్వాత మళ్లీ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టగలరా అన్న ప్రశ్న తలెత్తింది. సిసోడియా మాట్లాడుతూ.. తన శక్తిని నాశనం చేయడానికే జైలులో పెట్టారని, అయితే రెట్టింపు శక్తితో తాను జనం మధ్యకు వచ్చానని అన్నారు. ప్రభుత్వ విద్య వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణలను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్తానని కూడా అన్నారు. తద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చదివించుకునే సామాన్య మధ్యతరగతి ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఇప్పటికిప్పుడు ఆయన డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టే అవకాశాలు కనిపించడం లేదు. ఇందుక్కారణం.. ముఖ్యమంత్రి సిఫార్సు చేయకుండా మంత్రివర్గంలోకి ఎవరినీ తీసుకోవడం సాధ్యం కాదు. అలాగని కేజ్రీవాల్ తానున్న తిహాడ్ జైలు నుంచి ఈ సిఫార్సులు చేయడం కూడా సాధ్యపడదు. ఈ క్రమంలో సిసోడియా ముందు రెండు ప్రత్యామ్నాయాలు కనిపిస్తున్నాయి. 1. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం జైలులో ఉన్నందున కేజ్రీవాల్ స్థానంలో ఎన్నికల ప్రచార బాధ్యతలను మనీశ్ సిసోడియా భుజానికి ఎతుకోవాలి. ఆప్ ప్రధాన కార్యాలయంలో సిసోడియా ఇప్పటికే ప్రచార పర్వానికి తెరలేపారు. క్విట్ నియంతృత్వ భారత్ పేరుతో ఒక ప్రచార నినాదాన్ని రూపొందించారు. 2. అరవింద్ కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్ సెప్టెంబర్ 5న హైకోర్టులో విచారణకు రానుంది. గత విచారణ సందర్భంగా హైకోర్టు ఈడీకి పలు ప్రశ్నలు సంధించింది. ఇప్పటికే సిసోడియాకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసినందున, ఆ ప్రభావం కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై ఉంటుంది. హైకోర్టు బెయిల్ మంజూరు చేయకపోతే వెంటనే సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశం ఉంది. బెయిల్ మంజూరైతే.. ఇద్దరు అగ్రనేతలు పార్టీ ప్రచారాన్ని హోరెత్తించడానికి ఆస్కారం ఉంటుంది. మరోవైపు ఢిల్లీలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న భారతీయ జనతా పార్టీ ఇప్పటివరకు మద్యం కుంభకోణం ఆప్ సర్కారుపై పదునైన విమర్శలు చేస్తూ వచ్చింది. అయితే తొలుత సంజయ్ సింగ్, ఇప్పుడు మనీష్ సిసోడియా బెయిల్ పొందడం, కేసుల విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు వ్యాఖ్యానించిన తీరు కమలదళాన్ని వెనుకడుగు వేసేలా చేసింది. అయితే బీజేపీ నేతలు సిసోడియాకు బెయిల్ మాత్రమే వచ్చిందని, కేసులో నిర్దోషిగా బయటపడలేదని ఆప్ సానుభూతి ప్రయత్నాలను తిప్పికొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. మొత్తంగా సిసోడియా విడుదల ఢిల్లీ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చిందనే చెప్పవచ్చు.

## ప్రజలకు బిగ్ అలర్ట్.. వర్షాలే.. వర్షాలు..

శాఖ తెలిపింది. ఏపి, తెలంగాణలో మరో మూడు నాలుగు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఏపీలో రాబోవు మూడు రోజులకు వాతావరణ సూచనలు చూడండి..ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ యానాం : ఆదివారం, సోమవారం, మంగళవారం తేలికపాటి నుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు మరియు బలమైన ఉపరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశాశముంది. దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్: ఆదివారం, సోమవారం తేలికపాటి నుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశముంది.మంగళవారం తేలికపాటి నుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశముంది. రాయలసీమ: ఆదివారం, సోమవారం తేలికపాటి నుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశముంది. మంగళవారం తేలికపాటి నుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు మరియు బలమైన గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశముంది.

## అక్కాచెల్లెమ్మలకు ఆర్టీసీ సదవకాశం..
## 24 గంటల్లో రాఖీలు డెలివరీ అయ్యేలా..




**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** తోబుట్టువులు ఎంతో సంతోషంగా జరుపుకునే పండుగ రాఖీ. ఏడాదంతా ఎక్కడున్నా ఈ ఒక్క రోజైనా కచ్చితంగా అన్నాచెల్లెల్లు, అక్కతమ్ముల్లు కచ్చితంగా కలుసుకుంటారు. రాఖీతో తమ బంధాన్ని చాటుకుంటారు. అయితే దూరంగా ఉన్న వారి పరిస్థితి ఏంటి.? ఇలాంటి వారి కోసమే తెలంగాణ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం తెలంగాణ ఆర్టీసీ అందిస్తోన్న కార్గో సేవలను విస్తరిస్తున్నారు. ఇందులో భాగంగానే రాఖీ పండుగకు నాలుగైదు రోజుల ముందు నుంచి కార్గో సెంటర్లలో ప్రత్యేక కౌంటర్లు తెరిచేందుకు సన్నాహాలు చేస్తున్నారు. దీంతో దూర ప్రాంతాల్లో ఉన్న తమ తోబుట్టువులకు రాఖీలను సులభంగా పంపించేందుకు వీలు కల్పించనున్నారు. రాఖీలతో పాటు స్వీట్ బాక్సులు, బహుమతులు, ఇతర సామగ్రిని కూడా పంపే అవకాశం ఉందని ఆర్టీసీ అధికారులుతెలిపారు. కేవలం తెలంగాణ మాత్రమే కాకుండా దగ్గరల్లోని.. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాలకు కూడా రాఖీలను పంపించుకునే వెసులుబాటును కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు.ఇందులో భాగంగానే రాష్ట్రంలోని అన్ని బస్టాండ్స్‌లోని కార్గో సెంటర్స్‌లో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయనున్నారు. అంతేకాకుండా కార్గో సెంటర్స్‌లో ప్యాకింగ్‌ను ఇచ్చిన 24 గంటల్లోనే డెలివరీ చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతంఅంతా సిద్ధంగా ఉన్నా.. రాఖీల రవాణాకు సంబంధించి ఇంకా ధర ఖరారుచేయనికారణంగా,ఉన్నతాధికారులఅనుమతి కోసం చూస్తున్నారు. అయితే ఇందుకోసం ఎంత ఛార్జీలు వసూలు చేస్తారన్న దానిపై వచ్చే సోమవారం స్పష్టత రానుందని తెలుస్తోంది.

# ఎవరి ధీమా వారిదే..
## వేడెక్కుతున్న విశాఖ రాజకీయం! ఎమ్మెల్సీ ఎన్నిక కోసం పాలకప్రతిపక్షాల ఎత్తుగడలు



స్థానిక సంస్థల కోటలో ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు సమయం దగ్గర పడేకొద్దీ.. అధికార ప్రతిపక్ష పార్టీలు వ్యూహాలకు పదునుపెడుతుండటంతో పొలిటికల్ అట్మాస్ఫియర్ రోజుకోవిధంగా మారుతోంది. ఎవరి వ్యూహం వారిదే.. ఎవరి ధీమా వారిదే అన్నట్టుగా ఉంది వ్యవహారం. ఇప్పటికే మాజీ మంత్రి బొత్స సత్యనారాయణను అభ్యర్థిగా ప్రకటించిన వైసీపీ గెలుపు వ్యూహాలు రచించడంలో బిజీగా ఉంది. ఎట్టి పరిస్థితుల్లోనూ సిట్టింగ్ సీటు చేజారనివ్వొద్దని భావిస్తున్నారు జగన్. అందుకే, విశాఖ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో.. వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. ప్రలోభాలకు లొంగొద్దనీ.. బెదిరింపులకు భయపడొద్దనీ నేతలకు ధైర్యం చెప్పారు. వైసీపీ అభ్యర్థి బొత్స సత్యనారాయణ సైతం.. ప్రచారంలో బిజీగా గడుపుతున్నారు. అనకాపల్లి, నర్సీపట్నం , పాయకరావుపేట ప్రాంతాల్లో పర్యటించి పార్టీ కేడర్‌తో వరుస సమావేశాలు, సమీక్షలు నిర్వహించారు. ఆత్మీయసమ్మేళనాలు ఏర్పాటు చేసి.. కేడర్ నుంచి ఓట్లను అభ్యర్థించారు. స్థానిక సంస్థల కోటలో ఈ ఎన్నిక జరుగుతుంది., మున్సిపాలిటీల్లో ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఉండే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలకు ఎన్నికల్లో ఓటు వేసే అవకాశాన్ని పరిశీలిస్తున్నారు అధికారులు. వైసీపీ రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబురావు, ఎమ్మెల్సీలు రవి బాబు, వరుదు కళ్యాణి ఓటర్లుగా దరఖాస్తు చేసుకున్నారు. ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు చెప్పేందుకు గడువు ముగిసింది. ఎల్లుండి ఓటర్ల తుది జాబితా ప్రకటించనున్నారు అధికారులు. కాగా.. రేపు వైసీపీ అభ్యర్థిగా బొత్స సత్యనారాయణ నామినేషన్ వేయనున్నారు. అయితే ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఎవరో ఇంకా తేలలేదు. త్వరలోనే కూటమి అభ్యర్థిని వెల్లడించనున్నట్లు తెలుస్తోంది.. అయితే, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల మాదిరిగానే ఎమ్మెల్సీ పదవిని కూడా గెలుచుకుంటామని పలువురు కూటమి నేతలు చెబుతుండటం విశేషం. సోమవారం నామినేషన్ వేస్తానని వైసీపీ అభ్యర్థి బొత్స ప్రకటించగా.. కూటమి తరపున బరిలో నిలిచే అభ్యర్థి ఎవరు? అన్నదే ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. బలం లేనిచోట పోటీకి దూరంగా ఉండే అంశాన్ని కూడా కూటమి పరిశీలిస్తోందన్న ముచ్చటా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మరి, కూటమి ఏ వ్యూహంతో ముందుకొస్తుందో చూడాలి.

# రైతులకు గుడ్ న్యూస్..

రకాల పండ్లు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు, పువ్వులు, ఔషధ పంటలు ఉన్నాయి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రైతులతో పాటు శాస్త్రవేత్తలతో కాసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రధాని వారితో పలు అంశాలపై చర్చించారు. ఇక షకాహార లోపం లేని భారతదేశాన్ని రూపొందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. మధ్యాహ్న భోజనం, అంగన్‌వాడీల వంటి అనేక ప్రభుత్వ కార్యక్రమాలతో అనుసంధానం చేయడం ద్వారా బయో ఫోర్టిఫైడ్ రకాల పంటలను ప్రోత్సహించడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టిసారించింది. దీంతో రైతులకు మంచి ఆదాయం రావడంతోపాటు పారిశ్రామికవేత్తలకు కొత్త అవకాశాలు లభిస్తాయని కేంద్రం అంచానవేస్తోంది.

### బీజేపీతో కలిసి కాంగ్రెస్ తెలంగాణకు అన్యాయం చేస్తోంది

సమయంలో నిరుద్యోగులను గాలికి వదిలేశారని చెప్పుకొచ్చారు. రెండు లక్షల ఉద్యోగాలు అంటూ, జాబ్ క్యాలెండర్ అని ఎన్నో బూటకపు మాటలు చెప్పారని విమర్శించారు. రైతులు, నిరుద్యోగులు, యువత, మహిళలు ఇలా చెప్పుకుంటూ పోతే ఈ ప్రభుత్వం అందరినీ మోసం చేసిందని అన్నారు. బీజేపీతో కలిసి కాంగ్రెస్ రాష్ట్రానికి అన్యాయం చేస్తోందని సంచలన ఆరోపణలు చేశారు.

## బండి సంజయ్ సీఎం రేవంత్‌కు కోవర్టు

సంజయ్ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. బండి సంజయ్ కేంద్ర సహాయ మంత్రి కాదు.. సీఎం రేవంత్ రెడ్డికి సహాయ మంత్రిగా మారాడు. బండి సంజయ్ రేవంత్ రెడ్డికి కోవర్టుగా మారారు. కాంగ్రెస్ బీజేపీ బంధం అసెంబ్లీ వేదికగా బయటపడింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యేలని పొగుడుతూ మాట్లాడాడు. ఢిల్లీలో కుస్తీ గల్లిలో దోస్తీ కాంగ్రెస్, బీజేపీ పని. ఈ రెండు పార్టీలకు చెరో 8 పార్లమెంట్ స్థానాలను ప్రజలు ఇచ్చారు.. ఇస్తే రాష్ట్రానికి ఏం తెచ్చారు?. కేసిఆర్‌ను అరెస్ట్ చేయాలని అంటున్నారు బండి సంజయ్. ఎందుకు కేసిఆర్‌ను అరెస్ట్ చేయాలి?. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసినందుకు కేసిఆర్ అరెస్ట్ చేయాలా?. ఈ నెల రెండో తేదీన సుంకిశాల ప్రమాదం జరిగింది. సుంకిశాల ప్రమాదం చిన్నదిగా చూపుతోంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఎందుకు ఆ కాంట్రాక్టు కంపెనీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టడం లేదు ప్రభుత్వం'అని అన్నారు. బండి సంజయ్ శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడుతూ..'సీఎం రేవంత్ మీద నాకు పూర్తి నమ్మకం ఉంది. కేటీఆర్‌ను కచ్చితంగా జైలులో వేస్తారు. ఒకవేళ కేటీఆర్‌ను జైల్లో పెట్టకపోతే బీజేపీ నుంచి పెద్ద యుద్ధమే ఉంటుంది. బీఆర్ఎస్ పాలనను మా కేడర్ మరిచిపోదు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అనే ప్రసక్తే లేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను ఎదుర్కొనే శక్తి బీజేపీ కేడర్‌కు ఉంది' అని అన్నారు.

### సీతారామ ప్రాజెక్ట్ ట్రయల్ రన్ ప్రారంభించిన మంత్రులు

ప్రకటిస్తామన్న ఉత్తమ్.. ఏటా 6 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాలనే సంకల్పంతో ఉన్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా నీటిపారుదల శాఖ అధికారులు పనులు వేగవంతం చేయాలని ఉత్తమ్ అన్నారు. "గతంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు ఎటువంటి అనుమతులు లేవు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత అనుమతులు తీసుకుని వచ్చాం. సీతారామ ప్రాజెక్ట్‌కు అత్యంత ప్రాధాన్యత ప్రాజెక్ట్‌గా గుర్తిస్తున్నాం. 2026న ప్రాజెక్టు పూర్తి స్థాయిలో పూర్తి చేసి గోదావరి జలాలు అందిస్తాం సత్తుపల్లి ట్రంక్ కెనాల్ ద్వారా లక్షా 52 వేలు సాగులోకి వస్తుంది. పాలేరు లింకు కెనాల్‌కి నీళ్లు అందిస్తాం. పాలేరు కింద నాగార్జున సాగర్ కింద భూములకు నీరు అందుతుంది. భద్రాచలం, ఇల్లందుకు సీతారామ ప్రాజెక్టు వచ్చేలా చేస్తాం" అని ఉత్తమ్ తెలిపారు.

## ఎయిర్‌పోర్టులో ఓ వ్యక్తి వింత ప్రవర్తన.. అనుమానం వచ్చి చెక్ చేయగా!

అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే.. దుబాయ్ నుంచి హైదరాబాద్‌కు విమానంలో వచ్చిన ఓ వ్యక్తిని శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఆర్‌జిఐఎ)లో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్ఐ) హైదరాబాద్ జోనల్ యూనిట్ అరెస్టు చేసింది. -528 విమానంలో అంతర్జాతీయ అరైవల్ హాల్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన సదరు ప్రయాణికుడి బూట్లు, వీపుకు తగిలించుకునే సామాన్ల బ్యాగ్‌ను అధికారులు స్కాన్ చేయగా దాదాపు కిలోన్నర బంగారం బయటపడింది. బ్యాటరీ ఆకారంలో ఉన్న రెండు పసుపు రంగు పెద్ద మెటల్ బార్‌లు నిందితుడి ఎడమ కాలి షూలో, బ్యాక్ ప్యాంక్ బ్యాగ్‌లో దాచాడు. అలాగే పసుపు రంగులో ఉన్న ఓ మెటల్ గొలుసును కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 1390.850 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.1,06 కోట్లు ఉంటుందని కస్టమ్స్ అధికారులు అంచనా వేస్తున్నారు. కస్టమ్స్ యాక్ట్ 1962 నిబంధనల ప్రకారం నిందితుడిని అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు.

## మణిపూర్‌లో బాంబు పేలుడు...

తెలిపారు. అయితే, పేలుడు ఘటన సమయంలో హౌకిప్ కూడా ఇంట్లోనే ఉన్నప్పటికీ ఆయనకు ఎలాంటి గాయాలు కాలేదు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు. ఇదిలా ఉండగా.. తాజాగా మణిపూర్‌లోని తెంగ్నౌపాల్ జిల్లాలో ఉగ్రవాదులకు ,గ్రామ వాలంటీర్లకు మధ్య జరిగిన కాల్పుల్లో నలుగురు వ్యక్తులు మరణించారు. యునైటెడ్ కుకీ లిబరేషన్ ఫ్రంట్‌కు చెందిన ఒక ఉగ్రవాది, ముగ్గురు గ్రామ వాలంటీర్లు శుక్రవారం మోల్నోమ్ ప్రాంతంలో జరిగిన కాల్పుల్లో మరణించారు. కాగా గత ఏడాది మే నుండి మణిపూర్‌లోని ఇంఫాల్ వ్యాలీకి చెందిన మెయిటీస్ , పక్కనే ఉన్న కొండల ఆధారిత కుకీల మధ్య జరిగిన జాతి హింసలో వందల సంఖ్యలో ప్రజలు మరణించిన విషయం తెలిసిందే.

### విషాదం.. రైలు ఢీకొని తండ్రి లైన్‌మెన్, ఇద్దరు కూతుళ్లు మృతి

నగర్‌కు చెందిన వారిగా గుర్తించారు. మృతి చెందిన కూతుర్ల పేరు వర్షిత, వరిణిగా స్థానికులు చెప్తున్నారు.

## ఆకతాయి పనితో కదులుతున్న ట్రైన్ నుంచి దూకిన ప్రయాణికులు



కదులుతున్న ట్రైన్‌లో మంటలు చెలరేగుతున్నాయనే అకతాయిలు చేసిన పుకార్లు ప్రయాణికులు ప్రాణాల మీదకు తెచ్చాయి. ఉత్తరప్రదేశ్ బిల్‌పూర్ రైల్వే స్టేషన్ సమీపంలో ప్యాసింజర్లు ప్రయాణిస్తున్న ట్రైన్‌లో మంటలు చెలరేగుతున్నాయని పుకార్లు వ్యాపించాయి. దీంతో ఆందోళనకు గురైన ప్రయాణికులు కదులుతున్న ట్రైన్ నుంచి బయటకు దూకారు. ఈ ప్రమాదంలో ఆరుగురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడినట్లు రైల్వే పోలీస్ అధికారులు తెలిపారు. మొరాదాబాద్ డివిజన్ పరిధిలోకి వచ్చే బిల్పూర్ స్టేషన్ సమీపంలోని హౌరా-అమృత్‌సర్ మెయిల్ జనరల్ కోచ్‌లో ఈ సంఘటన జరిగింది . గాయపడిన వారిని అన్వారీ (26), అఖ్తరీ (45), కుల్దీప్ (26), రూబీ లాల్ (50), శివ శరణ్ (40), చంద్రపాల్ (35)లుగా గుర్తించారు. ఆరుగురు ప్రయాణికులను షాజహాన్‌పూర్ మెడికల్ కాలేజీలో చేర్చినట్లు జీఆర్‌పీ స్టేషన్ ఇన్‌ఛార్జ్ రెహాన్ ఖాన్ వెల్లడించారు. రైల్వే స్టేషన్‌లో గందరగోళం రైలు బరేలీలోని బిల్పూర్ స్టేషన్‌కు చేరుకోగానే గందరగోళం నెలకొంది. రైలులో మంటలు చెలరేగిపోయాయనే పుకారుతో ప్రయాణికులు ఆందోళనకు గురైరయ్యారు. భయాందోళనతో ట్రైన్ చైన్ లాగారు. చాలా మంది ప్రయాణికులు ఇంకా కదులుతున్న రైలు నుండి దూకడంతో తీవ్రంగా గాయపడ్డారు. రైల్లో చోటు చేసుకున్న ఘటనపై రెహాన్ ఖాన్ మాట్లాడుతూ.. కొంతమంది ఆకతాయిలు గాల్లో మంటలు వ్యాపించాయనే పుకార్లు పుట్టించినట్లు మా దృష్టికి వచ్చింది. పుకార్లు చేసిన అనంతరం ట్రైన్ చైన్ లాగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ ఘటనపై రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్) దర్యాప్తు చేస్తుందని ఆయన తెలిపారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు.

# పోల'వరం'.. మాకు శాపం. ఒడిశాలో బీజేడీ కొత్త రాగం

**ఆంధ్రప్రదేశ్, (ది క్రైమ్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవనాడిగా పేరొందిన పోలవరం బహుళార్థసాధక ప్రాజెక్టుపై ఒడిశాలోని బిజూ జనతా దళ్ కొత్త రాగం అందుకుంది. ఏపీలో నిర్మించే ఈ ప్రాజెక్టు ముంపు ప్రాంతం తెలంగాణ, చత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల్లో విస్తరించి ఉంది. దీనిపై సర్వోన్నత న్యాయస్థానంలో వ్యాజ్యాలు కొన్ని పెండింగులో ఉన్నాయి. ముంపు ప్రాంతాలకు 2014 నాటి భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం, పునరావాసం అందించాలని ఒక రాష్ట్రం డిమాండ్ చేయగా.. మరో రాష్ట్రం పూర్తిగా ప్రాజెక్టు నిర్మాణాన్ని వ్యతిరేకించింది. ఇంకో రాష్ట్రం ప్రాజెక్టు నిర్మాణంపై తమకు అభ్యంతరం లేదని, అయితే ప్రాజెక్టు ఎత్తును పరిమితం చేసి ముంపు పరిధిని తగ్గించాలని డిమాండ్ చేస్తోంది. మొత్తంగా ఆయా రాష్ట్రాల డిమాండ్ల సంగతెలా ఉన్నా ఇప్పుడు ఒడిశాలో భారతీయ జనతా పార్టీ ని ఇరకాటంలో పెట్టేందుకు బిజూ జనతా దళ్ పోలవరం అంశాన్ని ఆయుధంగా మలచుకుంటోంది. రెండున్నర దశాబ్దాలుగా ఒడిశా రాష్ట్రాన్ని పరిపాలించిన నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బిజూ జనతా దళ్, కొద్ది నెలల క్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అటు అసెంబ్లీ, ఇటు లోక్‌సభలో ఓటమి పాలైంది. అప్పటి వరకు కేంద్రంలో ఎవరు అధికారంలో ఉంటే వారితో సన్నిహితంగా ఉంటూ నెట్టుకొచ్చిన బీజేడీ నాయకత్వం, రాష్ట్రంలో అధికారం కోల్పోయిన తర్వాత బీజేపీని ఇరకాటంలో పెట్టే ప్రయత్నాలు మొదలుపెట్టింది. తద్వారా రాష్ట్రంలో తాము కోల్పోయిన పట్టు తిరిగి సాధించాలని చూస్తోంది. లేదంటే ఒడిశాలో బీజేపీకి ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ మళ్లీ పుంజుకునే అవకాశాలు లేకపోలేదు. అందుకే.. రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలో అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీని లక్ష్యంగా చేసుకుంది. నిన్న మొన్నటి ఎన్నికల్లో ఓటమిపాలయ్యే వరకు బీజేడీని అనధికార ఎన్డీఏ (%చీణా%) మిత్రపక్షంగా రాజకీయ విశ్లేషకులు అభివర్ణించేవారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన అనేక బిల్లులు, విప్లవాత్మక నిర్ణయాలకు నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బీజేడీ బేషరతుగా మద్దతు తెలుపుతూ వచ్చింది. కానీ చివరకు ఆ బీజేపీ చేతిలోనే ఓటమిపాలై అధికార పీఠాన్ని కోల్పోవాల్సి వచ్చింది. దీంతో ఇప్పటికైనా మేల్కొనకపోతే రాష్ట్రంలో పార్టీ పూర్తిగా తుడుచి పెట్టుకుపోవడం ఖాయమని అధినేత నవీన్ పట్నాయక్ గ్రహించినట్టున్నారు. ఏ కాస్త అవకాశం ఇచ్చినా.. కాంగ్రెస్ మళ్లీ ఊపిరి పోసుకుంటుందని అంచనా వేశారు.



అందుకే బీజేపీని టార్గెట్ చేస్తూ రాష్ట్రంలో రాజకీయ ప్రత్యర్థి స్థానాన్ని పదిలం చేసుకునేందుకు పావులు కదుపుతున్నారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించిన పోలవరం ప్రాజెక్టునే ఇందుకు ఆయుధంగా ఎంచుకున్నారు. ఆంధ్రప్రదేశ్, బిహార్ రాష్ట్రాలకు జరిపిన కేటాయింపులపై దేశవ్యాప్తంగా విపక్షాలు విమర్శలు సంధిస్తున్న తరుణంలో.. పోలవరం ప్రాజెక్టు ద్వారా ఒడిశా ప్రజలకు జరుగుతున్న నష్టంపై ఉద్యమించాలని పట్నాయక్ నిర్ణయించారు. ఆ మేరకు తన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. పోలవరం ఆదివాసీలకు శాపం పోల'వరం' ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు 'వర'ప్రదాయిని కావొచ్చేమో కానీ ఒడిశా ప్రజలకు మాత్రం అదొక శాపమని బీజేడీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ ప్రాజెక్టు కారణంగా మల్కన్‌గిరి జిల్లాలో ఎక్కువ భాగం ముంపునకు గురికానుంది. అందుకే ఒడిశా రాష్ట్రం ఈ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో దావా వేసింది. ఇప్పుడు రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. రాష్ట్రంలో, కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం బీజేపీ భాగస్వామిగా ఉంది. ఈ క్రమంలో ముంపు అంశంపై బీజేపీ అనుసరించే వైఖరి ఏదో ఒక రాష్ట్రంలో నష్టం కల్గించే ప్రమాదం ఉంది. ఇప్పటికే బీజేపీని "ఒడిశా వ్యతిరేక", "ఆదివాసి వ్యతిరేక" పార్టీగా చిత్రీకరిస్తూ బీజేడీ విస్తృతంగా ప్రచారం చేస్తోంది. రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోయిన తర్వాత తన మొదటి రాజకీయ కార్యక్రమంలో భాగంగా బీజేడీ మల్కన్‌గిరిలోని పోలవరం ప్రాజెక్టు కారణంగా మునిగిపోయే ప్రాంతాలకు ప్రతినిధి బృందాన్ని పంపింది. పోలవరం ప్రాజెక్టు ఆమోదిత డిజైన్ ప్రకారం నిర్మాణం పూర్తయితే.. మోటు తహసీల్‌లోని కనీసం 25 గ్రామాలు పూర్తిగా మునిగిపోతాయి. మల్కన్‌గిరి జిల్లాలో మొత్తం 7,656 హెక్టార్ల వ్యవసాయ భూమి, అటవీ భూములు ముంపునకు గురవుతుంది. మల్కన్‌గిరిని సందర్శించిన బృందంలో భాగమైన బిజెడి సీనియర్ నాయకుడు సబ్యసాచి నాయక్ మాట్లాడుతూ ఒడిశాలో పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రభావంపై సరైన అధ్యయనం జరగలేదని అన్నారు. "మేము ప్రభావితమయ్యే అనేక గ్రామాలను సందర్శించాము. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలనే కేంద్రం నిర్ణయంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు" అని నాయక్ వ్యాఖ్యానించారు. బీజేడీ రాజ్యసభ సభ్యురాలు సులతా దేవ్ ఈ అంశాన్ని సభలో లేవనెత్తారు. "ప్రాజెక్ట్ అమలు కారణంగా గిరిజన గ్రామాలతో సహా మొత్తం 162 గ్రామాలు మునిగిపోతాయి. గిరిజన సంక్షేమం గురించి ఇంతగా అరిచిన బీజేపీ ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉంది? ఒడిశాలో జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా బీజేడీ పోరాటం కొనసాగిస్తుంది" అని దేవ్ అన్నారు. పోలవరం ప్రాజెక్టు పనులు చాలా కాలంగా కొనసాగుతున్నాయి. దీనికి 2005లో పర్యావరణ అనుమతులు లభించగా, కేంద్రం 2014 మేలో జాతీయ ప్రాజెక్టుగా గుర్తించింది. ప్రాజెక్ట్ ప్రారంభం నుండి బీజేడీ అభ్యంతరాలను లేవనెత్తుతూ వచ్చింది. అనేక వేదికలపై తమ నిరసన, వ్యతిరేకత వ్యక్తం చేసింది. 2007లో ఒడిశా ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో పిటిషన్ కూడా దాఖలు చేసింది. అయితే 2014లో కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒడిశా అభ్యంతరాలు కేవలం లేఖల రాతకే పరిమితమయ్యాయి. ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతూ.. బీజేడీ అధినేత నవీన్ పట్నాయక్ ముఖ్యమంత్రి హోదాలో ప్రధానమంత్రికి పలుమార్లు లేఖలు రాశారు. 2018 జూన్‌లో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం గోదావరి జల వివాద ట్రిబ్యునల్‌ను ఉల్లంఘించిందని, మల్కన్‌గిరిలో బ్యాక్ వాటర్ విస్తీర్ణాన్ని డిజైన్ సరిగ్గా అంచనా వేయలేదని పట్నాయక్ మోదీకి లేఖ రాశారు. అధికార బీజేపీ పోలవరం ప్రాజెక్టు కారణంగా రెండు రాష్ట్రాల్లో నెలకొన్న సంక్లిష్ట పరిస్థితిని అంచనా వేసుకుంది. నీతి ఆయోగ్ సమావేశానికి ఇటీవల ఢిల్లీకి వచ్చిన ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాఝీ, ఈ కార్యక్రమం ముగిసిన తర్వాత తాను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిశానని, రాష్ట్ర సమస్యలపై చర్చించడానికి, సామరస్య పరిష్కారం కనుగొనడానికి అధికారుల స్థాయితో పాటు సీఎం స్థాయి సమావేశాలను ప్రతిపాదించానని చెప్పారు. మరోవైపు బీజేడీ చేస్తున్న ప్రచారాన్ని ఒడిశా బీజేపీ నేతలు తిప్పికొట్టే ప్రయత్నం చేస్తున్నారు. రెండున్నర దశాబ్దాలుగా అధికారంలో ఉన్న బీజేడీ ఈ అంశంపై గాఢ నిద్రలో ఉందని ఎద్దేవా చేశారు. ఒడిశా ప్రయోజనాలు కాపాడ్డానికి ఇన్నేళ్లుగా ఏమీ చేయలేదని మండిపడ్డారు. తీరా ఇప్పుడు ఓడిపోయాక అన్నీ గుర్తుకొచ్చాయని విమర్శించారు. విమర్శలు, ప్రతివిమర్శల సంగతెలా ఉన్నా.. ఈ అంశంపై అందరికీ ఆమోదయోగ్య సామరస్య పరిష్కారం కనుక్కోవాల్సిన అనివార్యత బీజేపీకి ఏర్పడింది. లేదంటే అటు ఒడిశాలో.. ఇటు ఆంధ్రప్రదేశ్‌లో ఆ పార్టీకి పోల'వరం' ఒక శాపంగా మారే ప్రమాదం పొంచి ఉంది.

## బై, బై పారిస్.. 6 పతకాలతో ఒలింపిక్స్ ప్రచారాన్ని ముగించిన భారత అథ్లెట్లు..


2024: పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ ప్రచారం ముగిసింది. టోక్యో ఒలింపిక్స్‌లో 1 స్వర్ణం, 2 రజతం, 4 కాంస్య పతకాలతో మొత్తం 6 పతకాలు సాధించిన భారత్ ఈసారి పేలవ ప్రదర్శన చేసింది. ఎందుకంటే గతేడాదితో పోలిస్తే ఈసారి భారతీయులు కేవలం 6 పతకాలు మాత్రమే సాధించారు. ఈ ఒలింపిక్స్‌లో భారత్ నుంచి 117 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో కేవలం ఐదుగురు మాత్రమే పతకాలు సాధించడం ఇక్కడ ప్రస్తావించదగ్గ విషయం. 2024: పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ ప్రచారం ముగిసింది. టోక్యో ఒలింపిక్స్‌లో 1 స్వర్ణం, 2 రజతం, 4 కాంస్య పతకాలతో మొత్తం 6 పతకాలు సాధించిన భారత్ ఈసారి పేలవ ప్రదర్శన చేసింది. ఎందుకంటే గతేడాదితో పోలిస్తే ఈసారి భారతీయులు కేవలం 6 పతకాలు మాత్రమే సాధించారు. ఈ ఒలింపిక్స్‌లో భారత్ నుంచి 117 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో కేవలం ఐదుగురు మాత్రమే పతకాలు సాధించడం ఇక్కడ ప్రస్తావించదగ్గ విషయం. అంటే మను భాకర్ రెండు పతకాలు సాధించింది. దీని ప్రకారం పారిస్ ఒలింపిక్స్‌లో భారతీయులు సాధించిన పతకాల జాబితా ఎలా ఉందో చూద్దాం.. యువ షూటర్ మను భాకర్ పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు తొలి పతకాన్ని అందించింది. మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ షూటింగ్‌లో మను కాంస్య పతకాన్ని కైవసం చేసుకోవడం ద్వారా భారత్ పతక ఖాతా తెరిచింది. ఆ తర్వాత 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ ఈవెంట్‌లో మను భాకర్ సరబ్‌జోత్ సింగ్‌తో కలిసి భారత్‌కు 2వ కాంస్య పతకాన్ని అందించింది. దీంతో ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి భారతీయ అథ్లెట్‌గా నిలిచింది. షూటింగ్‌లో భారత్ మూడో పతకం సాధించడం విశేషం. 50 మీటర్ల రైఫిల్ షూటింగ్‌లో స్వప్నిల్ కుసాలే 3వ స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాడు. పురుషుల హాకీ గేమ్‌లో నాలుగో పతకం వచ్చింది. 3వ స్థానం కోసం జరిగిన పోరులో భారత హాకీ జట్టు 2-1తో స్పెయిన్ జట్టును ఓడించి కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. టోక్యో ఒలింపిక్స్‌లో బంగారు పతకం సాధించిన జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా ఈసారి 2వ స్థానంలో నిలిచి రజత పతకంతో సరిపెట్టుకున్నాడు.



దీని ద్వారా వరుసగా రెండు ఎడిషన్లలో పతకాలు సాధించి ప్రత్యేక ఫీట్ సాధించాడు. యువ రెజ్లర్ అమన్ సెహ్రావత్ భారత్‌కు ఆరో పతకాన్ని అందించాడు. పురుషుల రెజ్లింగ్ ఫ్రీస్టైల్ 57 కేజీల విభాగంలో 21 ఏళ్ల అమన్ కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాడు. 50 కిలోల మహిళల రెజ్లింగ్ పోటీలో వినేష్ ఫోగట్ ఫైనల్స్‌లోకి ప్రవేశించినప్పటికీ, చివరి రౌండ్‌లో అదనపు బరువు కారణంగా అతను అనర్హురాలైంది. అయితే, వినేష్ ఫోగట్ సెమీ-ఫైనల్ వరకు అర్హత సాధించినందున రజత పతకాన్ని ప్రదానం చేయాలని క్రీడల మధ్యవర్తిత్వ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. వినేష్‌కు అనుకూలంగా తీర్పు వస్తే రజత పతకం ఖాయం కానుంది.

## 2025-26 నాటికి ఇదే లక్ష్యం

**ఢిల్లీ: (ది క్రైమ్ న్యూస్):** అమిత్ షా ఫ్యూయెల్ (పెట్రోల్, డీజిల్) వాడకాన్ని తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఇందులో భాగంగానే ఎలక్ట్రిక్, సీఎన్‌జీ వాహనాలు ఉత్పత్తిని ప్రోత్సహించడం చేస్తోంది. కేంద్ర మంత్రి 'నితిన్ గడ్కరీ' హైడ్రోజన్ వాహనాలను ఉత్పత్తి చేయాలని కంపెనీలకు చెబుతున్నారు. అంతే కాకుండా ఇథనాల్ వాడకాన్ని



పెంచాలని సూచిస్తున్నారు. ఇప్పుడు కేంద్ర హోం మంత్రి 'అమిత్ షా' కూడా ఇథనాల్ ఉత్పత్తిని పెంచాలని కోరుతున్నారు. మోదీ ప్రభుత్వం 2025-26 నాటికి 20 శాతం ఇథనాల్‌ను కలపాలనే లక్ష్యాన్ని సాధిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా శనివారం అన్నారు. ఇథనాల్ ఉత్పత్తి పెరిగితే ముడిచమురు దిగుమతి తగ్గుతుందని అమిత్ షా చెప్పారు. దీనికోసం చక్కెర మిల్లులు ఇథనాల్‌ను ఉత్పత్తి చేయాలని కోరారు. పెట్రోల్ వినియోగం తగ్గితే.. పర్యావరణ కాలుష్యం కూడా తగ్గుతుందని నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ కోఆపరేటివ్ షుగర్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో అమిత్ షా అన్నారు. దాదాపు 5000 కోట్ల లీటర్ల పెట్రోలుకు వెయ్యి కోట్ల లీటర్ల ఇథనాల్ అవసరం ఉంటుందని కూడా ఆయన చెప్పారు. బీఎస్ఎన్ఎల్ యూనివర్సల్ 4జీ, 5జీ సిమ్: ఎక్కడైనా.. ఎప్పుడైనా ఇథనాల్‌ను కలపడం వల్ల పర్యావరణం మెరుగుపడటమే కాకుండా.. చక్కెర మిల్లుల లాభాలు పెరగడం వల్ల రైతులకు మేలు జరుగుతుందని అమిత్ షా అన్నారు. ఇథనాల్ ఉత్పత్తిపైన ప్రతి 3 నెలలకు ఒకసారి సమీక్షించి నిర్ణయాలు తీసుకుంటామని, మంత్రుల బృందం ద్వారా ఇథనాల్ మిశ్రమాన్ని ప్రధానమంత్రి స్వయంగా పర్యవేక్షిస్తారని షా అన్నారు.

## మధ్యప్రదేశ్‌లో కూలిపోయిన ట్రైనీ విమానం



**భోపాల్: (ది క్రైమ్ న్యూస్):** మధ్యప్రదేశ్‌లోని గుణ జిల్లాలో ప్రైవేట్ ఏవియేషన్ అకాడమీకి చెందిన ట్రైనీ విమానం కూలిపోయింది. ఈ ఘటనలో ఇద్దరు పైలట్లు గాయపడినట్లు పోలీసు అధికారులు తెలిపారు. రెండు సీట్లున్న సెస్నా 152 విమానం ఆదివారం మధ్యాహ్నం 1.30 గంటలకు కూలిపోయింది. సుమారు 40 నిమిషాల పాటు గాలిలో ఉన్న విమానం ఇంజన్ వైఫల్యం కారణంగా కూలిపోయినట్లు గుణ పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ దిలీప్ రాజోరియా వెల్లడించారు. విమానంలో ఉన్న ఇద్దరు పైలట్లకు గాయాలయ్యాయి. గాయపడిన పైలట్లను స్థానిక ఆస్పత్రికి తరలించారు. అయితే టెస్టింగ్, నిర్వహణ కోసం కొన్ని రోజుల క్రితం పలు విమానాలు ఇక్కడికి చేరుకున్నాయని అధికారులు తెలిపారు. విమానం కూలిపోవటంపై దర్యాప్తు చేపట్టినట్లు అధికారులు పేర్కొన్నారు.

## భోగాపురం ఎయిర్‌పోర్ట్ గురించి గుడ్ న్యూస్ చెప్పిన రామ్మోహన్ నాయుడు



**భోగాపురం, (ది క్రైమ్ న్యూస్):** భోగాపురం విమానాశ్రయం పనులు అనుకున్న దానికంటే వేగంగా జరుగుతున్నాయని అన్నారు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు. ఉత్తరాంధ్ర రూపురేఖలు మార్చే శక్తి ఈ ప్రాజెక్ట్‌కు ఉందన్నారు. విమానాశ్రయ పనులను పరిశీలించిన రామ్మోహన్‌నాయుడు.. పనుల్లో పురోగతిని ప్రతి నెల ప్రజలకు తెలియజేస్తున్నామని తెలిపారు. గత నెల నుంచి ఇప్పటి వరకు 4 శాతం పురోగతి ఉందని చెప్పారు. విమానాశ్రయ పనుల్లో ఇప్పటి వరకు 36 శాతం పూర్తయ్యాయని తెలిపారు. నిర్మాణాన్ని గడువు కంటే ముందే పూర్తి చేస్తామని చెప్పారు. నిర్మాణ సంస్థలు వేగంగా పూర్తి చేస్తున్నాయన్నారు. ఏపీలోని శ్రీకాకుళం, దగదర్తిలో, కుప్పం, నాగార్జునసాగర్‌లోనూ విమానాశ్రయాల ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఏపీతోపాటు తెలంగాణలోనూ కొత్త ఎయిర్‌పోర్టుల నిర్మాణం కోసం ఎప్పటి నుంచో ప్రతిపాదనలు ఉన్నాయని రామ్మోహన్ నాయుడు తెలిపారు. వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెం, రామగుండంలో కొత్త ఎయిర్‌పోర్టులు నిర్మించాలని కోరుతున్నారన్న కేంద్రమంత్రి.. వాటి సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తున్నామని వెల్లడించారు. తెలుగురాష్ట్రాలకు ఎక్కువ ప్రయోజనం జరిగేలా చూస్తామన్నారు. ఇక దేశంలో ఎయిర్‌పోర్టుల అవసరం ఉందన్నారు రామ్మోహన్‌నాయుడు. రాబోయే రోజుల్లో ఎయిర్‌పోర్టుల కోసం భూమి సేకరించడం కష్టమవుతుందని.. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని కొత్త విమానాశ్రయాల నిర్మాణం చేపట్టడం ఎంతో కీలకమని అన్నారు. ఉడాన్ స్కీమ్ వల్ల మన దేశ విమానయాన శాఖ ప్రపంచంలోనే ఉన్నతంగా తయారైందని రామ్మోహన్ నాయుడు చెప్పుకొచ్చారు.

## సాగర్‌కు పోటెత్తిన పర్యాటకులు.. భారీగా ట్రాఫిక్ జామ్



**నల్గొండ, (ది క్రైమ్ న్యూస్):** నాగార్జున సాగర్‌కు పర్యాటకుల తాకిడి పెరగడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఆదివారం సెలవు దినం కావడంతో తెలుగు రాష్ట్రాల నుంచి ప్రాజెక్ట్ అందాలను చూసేందుకు పర్యాటకులు భారీగా తరలివచ్చారు. దీంతో సాగర్ పరిసర ప్రాంతాదలు కిటకిటలాడాయి. ట్రాఫిక్ జామ్ కారణంగా అంబులెన్స్ ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకోవడంతో రోగి, బంధువులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండలా మారింది. వారం రోజులుగా ప్రాజెక్టు క్రస్ట్‌గేట్ల నుంచి దిగువకు నీటి విడుదల కొనసాగుతోంది. మరోవైపు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు డ్యామ్ వద్ద సీఆర్పీఎఫ్ సిబ్బంది అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. రాజకీయ నాయకుల సిఫార్సు ఉన్నవారిని మాత్రమే డ్యామ్ పైకి పంపుతున్నారని పర్యాటకులు ఆరోపిస్తున్నారు.

## హిండెన్‌బర్గ్ ఎఫెక్ట్.. మోదీ సర్కార్‌కు ట్విస్ట్ ఇచ్చిన ఖర్గే!




**ఢిల్లీ: (ది క్రైమ్ న్యూస్):** సెబీ ఛైర్‌పర్సన్ మాధబి పూరీ, ఆమె భర్తపై హిండెన్‌బర్గ్ సంచలన ఆరోపణలు చేసింది. అదానీ గ్రూప్ షేర్ల విలువలను కృత్రిమంగా పెంచేందుకు వీరిద్దరూ దోహదపడ్డారని హిండెన్‌బర్గ్ రీసెర్చ్ చెప్పుకొచ్చింది. ఈ నేపథ్యంలో మోదీ సర్కార్ హయాంలో సెబీ బండారం బట్టబయలైందని ప్రతిపక్ష నేతలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. తాజాగా కాంగ్రెస్ మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ఇక, ఖర్గే తాజాగా ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఈ భారీ కుంభకోణంపై జేపీసీ విచారణ జరపాలి. దీనిపై విచారణ జరగనంతవరకు ప్రధాని మోదీ తన స్నేహితుడు(అదానీ)కి సహాయం చేస్తూనే ఉంటారు. ఇదే సమయంలో హిండెన్‌బర్గ్ విషయంలో జనవరి 2023లో సుప్రీంకోర్టు.. సెబీ, అదానీకి క్లీన్ చిట్ ఇచ్చిందని గుర్తు చేశాడు. నేడు ఆర్థిక సంబందాలకు అధినేతగా చెప్పుకునే అదే సెబీ అసలు బండారం బయటకు వచ్చింది. దేశంలో మధ్యతరగతికి చెందిన చిన్న, మధ్యతరగతి పెట్టుబడిదారులు.. వారు కష్టపడి సంపాదించిన డబ్బును స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెడుతుంటారు. వారు సెబీని విశ్వసిస్తున్నందున వారికి రక్షణ అవసరం అంటూ కామెంట్స్ చేశారు. కాగా, అంతకముందు కాంగ్రెస్ నేతలు హిండన్‌బర్గ్ రీసెర్చ్ విషయంలో కేంద్రంపై తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ నేత జైరాం రమేష్ కేంద్రాన్ని టార్గెట్ చేస్తూ.. అదానీ గ్రూప్ చేస్తున్న కుంభకోణాలపై దర్యాప్తు విషయంలో సెబీ ఆసక్తి కనబరచకపోవడానికి గల కారణం ఇప్పుడు అర్థమైంది. దీనిని సుప్రీం కోర్టు నిపుణుల కమిటీ కూడా గుర్తించలేకపోయింది అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు.

## అంతుచూస్తా.. టీడీపీ నేత బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి దౌర్జన్యం



**నంద్యాల (ది క్రైమ్ న్యూస్):** నందికొట్కూరు మునిసిపాలిటీలో స్థల వివాదంలో సీపీఎం నాయకులపై టీడీపీ నేత బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి నోరు పారేసుకున్నారు. రెచ్చిపోయిన బైరెడ్డి.. అంతు చూస్తానంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ నుంచి వెళ్లిపోండి అంటూ సీపీఎం నాయకులపై చిందులు తొక్కారు. 20 ఏళ్లుగా ఈ స్థలంలోనే ఉన్నాం.. పన్నులు చెలిస్తున్నాం. న్యాయం చేయకపోగా మాపైనే దౌర్జన్యం చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీకి మేము పన్నులు కూడా చెల్లించామని.. తమకు న్యాయం చేయమంటే మున్సిపాలిటీ అధికారులు, బైరెడ్డి రాజశేఖర రెడ్డి అన్యాయం చేస్తున్నారంటూ బాధితులు ఆందోళన బాటపట్టారు.

# సంపాదకీయం

## పార్లమెంట్..నీతి ఆయోగ్‌ల ప్రతిష్ట పెరగాలి!


బడ్జెట్ సమావేశాల్లో కూడా అధికార పార్టీ తీరు మారడం లేదు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు నింపాదిగా, సమయోచితంగా, ప్రజలు మెచ్చుకునేలా సమాధానాలు ఇవ్వడంలో మంత్రులు విఫలం అవుతున్నారు. నీట్‌పై జరిగిన చర్చలో ఇది కనిపించింది. ఇకపోతే సమావేశాల సందర్భంగా నిత్యం సభలో ప్రధాని ఉండడం లేదు. సమస్యలను లేవనెత్తినప్పుడు లేచి సమాధానం ఇవ్వడం బాధ్యత. తెలంగాణకు బడ్జెట్ కేటాయింపుల విషయంలో ఆందోళన వ్యక్తం అవుతున్న వేళ కనీసంగా కేంద్రం బాధ్యతగా ఇంతవరకు సానుకూల సమాధానం ఇవ్వలేదు. నీతి ఆయోగ్ సమావేశాల్లో చర్చలు కూడా నిష్ఫలం అవుతున్నాయి. అక్కడ కేంద్ర రాష్ట్రాల సమస్యలపై చర్చించడం లేదు. తాజాగా శనివారం జరుగుతున్న నీతి ఆయోగ్ సమావేశానికి తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి సహా పంజాబ్, కేరళ, జార్ఖండ్ తదితర రాష్ట్రాల సిఎంలు దూరంగా ఉన్నారు. ఇది చాలా సీరియస్‌గా ఆలోచన చేయాల్సిన అవసరం కేంద్రంపై ఉంది. వారు లేకుంటే ఆయా రాష్ట్రాల ప్రాతినిధ్యం లేనట్లుగా గుర్తించి, వారిని పిలిచి మాట్లాడాలి. ఇకపోతే బిజెపియేత రాష్ట్రాల సిఎంలు లేవనెత్తే సమస్యలపై అధికార బిజెపి పార్టీకి చెందిన ఎంపిలు, కేంద్ర మంత్రులు ఎదురుదాడితో దాటవేయడం సరికాదు. బడ్జెట్‌లో లోటుపాట్లను గుర్తించి... ప్రధాని మోడీ కూడా ఎందుకు ఇలా జరిగిందో చూస్తానని చెప్పలేక పోయారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే నిధులు ఇవ్వకూడదా అన్నది చెప్పాలి. మీరిచ్చే నిధులు కాంగ్రెస్ పార్టీకి ఇస్తున్నారా అన్నది చెప్పాలి. నిరుద్యోగం, ధరల పెరుగుదల, జిఎస్టీ తదితర సమస్యలపై ఎందుకు చర్చించరో చెప్పడం లేదు. విభజన సమస్యలపై విధివిధానాలు లేకుండా పదేళ్లు గడిపారు.

భారతదేశం,ప్రజాస్వామ్యం గురించి గొప్పలు చెప్పడం మనకు బాగా అలవాటయ్యింది. అయితే చట్టసభల్లో చర్చించకుండానే చట్టాలు వస్తున్నాయి. చట్టసభల్లోచర్చించకుండా సమస్యలను దాట వేస్తున్నారు. ఎందుకిలా చేస్తున్నామన్న ఆలోచనచేయడం లేదు. రాబోయే తరాలకు ఎలాంటి సందేశం ఇవ్వబోతున్నారో చెప్పడం లేదు. అధికార, విపక్షాలు తమ రాజకీయ ఎజెండాతో పనిచేయడం వల్లనే ఇలా జరుగుతోంది. ఇలా ఒక్క సమస్యపైనా చర్చించకుండా కాలం గడిపేస్తున్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన పార్లమెంట్ అధికారంలో ఉన్న ఒకరిద్దరు నేతల కనుసన్నల్లో సాగుతున్నాయి. పార్లమెంటులో చర్చ అన్నది ప్రజలకు సంబంధించిన వ్యవహారం. ఇదేదో అధికార,విపక్షాల సమస్యగా చూస్తున్నారు. ఇక్కడ 140కోట్ల ప్రజలంతా ఆందోళనలతో ఉన్నా పట్టించుకోవం లేదు. వరదలతో దేశం మునుగుతున్నా చర్చించడం లేదు. భారతదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మేడిపండు చందంగా మారిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి.

వ్యక్తిస్వామ్యం,నిరంకుశత్వం ప్రబలి పోతోంది. పార్లమెంట్, అసెంబ్లీల్లో ప్రజల సమస్యలపై చర్చ జరగడం లేదు. అధికార విపక్షాలు కలసి ఇదేదో తమ సొంత జాగీరుగా భావించి.. సమావేశాలను నడుపుకుంటున్నారు.

అధికారంలో ఏ పార్టీ ఉన్నా ఇదే తంతు సాగుతోంది. బిజెపి అధికారం చేపట్టిన తరవాత అసలు సమస్యలపై చర్చ అన్నది మరచిపోయారు. గతంలో వాజపేయ్, అద్వానీ, పివి నసింహారావుల హయాంలో కూడా సమస్యలపై చర్చ జరిగేది. వారు నిత్యం సమావేశాల్లో పాల్గొనే వారు. కానీ ప్రస్తుతం సమస్య ఏదైనా పార్లమెంటులో చర్చకు రావడం లేదు. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీల్లో ఇదే పద్దతి సాగుతోంది. రాష్ట్రాల్లో కూడా అధికార పార్టీ నేతలు చర్చలకు అవకాశం ఇవ్వడం లేదు. నిరుద్యోగం, దేశంలో పెరుగుతున్న ధరలు, జీఎస్టీ పెంపు, వరదలు లాంటి అంశాలపై చర్చించి జవాబివ్వాలని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌ను ప్రభుత్వం ఏమాత్రం పట్టించు కోవడం లేదు. ఏటా వరదలు వస్తున్నాయి. నీరంతా వృధాగా సముద్రంలో కలిసి పోతోంది. వరదల్లో ప్రజలు మునిగి పోతున్నారు. అయినా పట్టింపు లేదు. మోడీ పదేళ్ల అధికారంలో ఈ సమస్యలపై ఏనాడూ చర్చించ లేదు. సమస్యలను సమస్యగా చూడడం మానేశారు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైన ప్పుడల్లా ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రతి అంశంపై చర్చించడానికి తాము సిద్ధమని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి, ప్రధాని ప్రకటించడం ఆనవాయితీగా మారింది. తొలిరోజు ప్రధాని మోడీ కూడా సభ సజావుగా సాగాలని, ఈ సమావేశాలకు ప్రాధాన్యం ఉంటుందని అంటున్నారు. అయితే పార్లమెంట్ సమావేశమైన తర్వాత అలాంటి సుహృద్భావ వాతావరణం మాత్రం కనపడడం లేదు. నిజంగా ఎందుకు ఇలా చేస్తున్నారో బిజెపి అగ్రనేతలు చెప్పాలి. ఎందరో కొత్త సభ్యులు పార్లమెంట్ గడప తొక్కారు. పార్లమెంట్‌ను నడిపించేం దుకు రాజనీతిజ్ఞత అవసరం. మనం ఉన్నదే ప్రజల కోసం అన్న కోణంలో అధికార పక్షం ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండి.. సమస్యలపై చర్చించడం ద్వారా ప్రజలకు సందేశం ఇవ్వాలి. చట్టసభల్లో ప్రజా సమస్యలను చర్చించేందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వాలి. వారు సమస్యలను ప్రస్తావిస్తే చర్చించాలి. వారిచ్చే సూచనలను పరిగణన లోకి తీసుకోవాలి. చర్చల ద్వారా ప్రజల మనోగతాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలి. అప్పుడే చట్టసభల కు విలువ ఉంటుంది. గతంలో ఎప్పుడూ చర్చలకు ప్రాధాన్యం ఉండేది. సమస్యలపై తక్షణ చర్చలు చేపట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. చట్టసభలకు గౌరవం ఇనుమడించేలా అధికార విపక్షాలు కలిసి పనిచేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. చట్టసభలను పాలకులే ఎక్కువగా గౌరవించాలి. ప్రజల సమస్యల పై చర్చించడం అలవాటు చేసుకోవాలి. ప్రజల సమస్యలపై చర్చించిన తరవాతనే విధాన నిర్ణయాలు తీసు కోవాలి. లేకుంటే ప్రజా సమస్యలు పార్లమెంట్ దాకా రావు. పార్లమెంటులో మంచి సంప్రదాయం నెలకొల్పేం దుకు బిజెపి నేతలు ముందుకు రాకుంటే వారికి కూడా చరిత్రగుణ పాఠం చెప్పడం ఖాయం. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివిధ రూపాల్లో చర్చించేం దుకు ఉన్న అవకాశాలను వినియోగించు కోవాలి. ఎందుకంటే నిరుద్యోగం వారికి కనపడడం లేదు. ధరల పెరుగుదల వారి లెక్కలోకి రావడం లేదు. వరదలు, ప్రజల బాధలు వారి లెక్కల్లో లేవోమో. ఇలాంటి పరిస్థితులను అధిగమించి కొత్త సంప్రదాయాలను నెల కొల్పాలి. భారత పార్లమెంట్ ప్రతిష్టను ఇనుమడింప చేయాలి. నీతి ఆయోగ్ ప్రతిష్టను కూడా పెంచేలా చేయాలి.

# కాలేయ వ్యాధులకు దూరంగా ఉండాలి



### ఆహారపు అలవాట్లను మార్చుకోవాలి

### జూలై 28న ప్రపంచ కాలేయ వ్యాధి దినోత్సవం

న్యూఢిల్లీ : ప్రస్తుతం కాలంలో ఉన్న పరిస్థితులు, ఆహారపు అలవాట్లు, జీవన విధానాలు, ఉద్యోగంలో ఒత్తిళ్లు, మానసిక ఒత్తిళ్లు, నిద్రలేనితనం తదితర కారణాలతో మనిషి ఎన్నో వ్యాధుల బారిన పడుతున్నాడు. ఇందులో హెపటైటీస్ వ్యాధి. ఇది చాలా ప్రమాదకరమైనది. ఇది శరీరంలోని కాలేయంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఏ,బి,సి,డి,ఇలు వెలుగు చూసిన ఈ వ్యాధిలో హెపటైటీస్ వ్యాధి చాలా ప్రమాదకరమైనదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాధి తీవ్రత సిర్రోలిక్ దశకు చేరుకుని ఏకంగా కాలేయం పూర్తిగా దెబ్బతింటుంది. ఈ దశలోకాలేయం మార్పిడి చేయాల్సి వస్తుంది. అందుకు వ్యాధి బారినపడకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే ఈ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.అయితే 2011లో జూలై 28వ తేదీని ప్రపంచ కాలేయ వ్యాధి (హెపటైటిస్) దినోత్సవాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించి ఈ రోజున సదస్సులు నిర్వహించడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని నిర్ణయించింది. దీంతో ప్రతియేటా జూలై 28న ప్రపంచ కాలేయ వ్యాధి దినోత్సవాన్ని జరుపుకొంటున్నాము.హెపటైటిస్ బీ వైరస్ను కనుగొన్న నోబెల్ గ్రహీత బరూచ్ శామ్యూల్ బ్లంబర్గ్ కు గుర్తుగా ఆయన పుట్టిన రోజు సందర్భంగా ఈ రోజును ఏర్పాటు చేశారు.కాలేయ వ్యాధి ఎక్కువగా ఎవరికి వస్తుంది. ఈ వ్యాధి అధికంగా మద్యం సేవించే వారికి వస్తున్నట్లు తెలుస్తోంది. శరీరంలో చేరే మద్యాన్ని విసర్జించే క్రమంలో కాలేయం ఎక్కువగా శ్రమకు గురవుతుంది. కాలేయం సామర్థ్యానికి మించి మద్యం సేవించినట్లయితే కాలేయ మెల్లమెల్లగా దెబ్బతింటుంది. ఫలితంగా ఆల్కహాలిక్ ఫ్యాటీలివర్ డిసీజ్, ఆల్కహాలిక్ హెపటైటీస్ ఆల్కహాలిక్ సిర్రోసిస్ వ్యాధులు దరిచేరుతాయి. ఆల్కహాలిక్ ఫ్యాటి లివర్ డిసీజ్‌లో కాలేయం కణాల్లో కొవ్వు పేరుకుపోతుంది. అలాగే కాలేయం పనితీరు సక్రమంగా ఉన్నా.. ఎంజైమ్ విడుదలలో హెచ్చు తగ్గులు చోటు చేసుకుంటాయి.ఈ పరిస్థితిని మద్యం మానేసి సరిదిద్దుకోవాలి. అతిగా మద్యం సేవించే వారి కాలేయం వాపునకు గురై గట్టిగా తయారవుతుంది. దీనినే ఆల్కహాలిక్ హెపటైటీస్ అంటారు.ఈ వ్యాధితో కాలేయం పనితీరు క్రమంగా అదుపు తప్పుతుంది. వ్యాధి తీవ్రత పెరిగితే కాలేయం విఫలమవుతుంది. హెపటైటిస్ బి, హెపటైటిస్ సి, వైరస్‌ల వల్ల కాలేయం కేన్సర్‌కు దారి తీసే అవకాశం ఎక్కువగా ఉంటుంది..లివర్ క్యాన్సర్ ముప్పుహెపటైటిస్ ఇన్‌ఫెక్షన్ లివర్ క్యాన్సర్‌కు కూడా దారి తీసే అవకాశం ఉంది. సాధారణ కాలేయ క్యాన్సర్‌ను హెపటో సెల్యూలార్ క్యాన్సర్ అని అంటారు. దీర్ఘకాలికంగా ఆల్కహాల్ తీసుకునే వారికి ఈ వ్యాధి ఏర్పడుతుంది. దీన్ని కడుపు పైభాగంలో నొప్పితో పాటు బరువు తగ్గడం వంటి లక్షణాలతో గుర్తించవచ్చు. పసిరికలు, నీళ్ల విరేచనాలు వంటి లక్షణాలు కూడా కనిపిస్తుంటాయి. ప్రాథమికంగా రక్తపరీక్ష (ఏఎఫ్‌బీ), అల్ట్రా సౌండ్ పరీక్షలతో గుర్తించవచ్చు. అవసరాన్ని బట్టి సీటీ స్కాన్, ఎండోస్కోపీ, బయాప్సీ పరీక్షలు చేయించాల్సి ఉంటుంది.'వన్ లైఫ్, వన్ లివర్'.ఈ సంవత్సరం 2023, ప్రపంచ హెపటైటిస్ డే థీమ్ ' వన్ లైఫ్, వన్ లివర్ '. వైరల్ హెపటైటిస్ నివారణ, రోగనిర్ధారణ మరియు చికిత్సను మెరుగుపరచడానికి అవసరమైన కొలతలను వేగవంతం చేయడానికి, తద్వారా కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి మరియు ప్రపంచవ్యాప్తంగా 2030 హెపటైటిస్ నిర్మూలన లక్ష్యాలను సాధించడానికి ప్రపంచవ్యాప్తంగా కృషి చేస్తున్నారు.

# వరదలతో అంటువ్యాధుల ప్రమాదం

### పారిశుధ్య పనులకు పెద్దపీట వేయాలి



విజయవాడ : ప్రతి ఏటా వానాకాలంలో అంటు వ్యాధులు ప్రబలడం సర్వసాధారణంగా మారింది. చలికాంల వచ్చే సరికి స్వైన్ ఫ్లూ లాంటి వ్యాధులు విజృంభిస్తుంటాయి. పట్టణాలు,పల్లెలు అనే తేడా లేకుండా స్వచ్ఛంగా ఉంచాలని పదేపదే ప్రచారం చేస్తున్నా ప్రజలు పట్టించుకోవడం లేదు. ఎవరికి వారు తమకేంటన్న భావనతో అపరిశుభ్రతకు కారణమవుతున్నారు. రాష్ట్రంలో గతంలో ప్రజలు డెంగీ, తదితర వైరల్ జ్వరాలతో ఇబ్బందులు పడేవారు. పశ్చిమగోదావరి జిల్లా కేంద్రం ఏలూరులో ప్రజల నిర్లక్ష్యం కారణంగా నగరం కంపు కొడుతోంది. మురుగునీటి పారుదల సక్రమంగా లేకపోవడం వల్ల ఏలూరులో వింతవ్యాధి గతంలో ప్రజలను తీవ్రంగా భయపెట్టింది. ఇటీవలి వరదల వల్ల ఉభయ గోదావరిజిల్లాల్లో అంటువ్యాధుల ప్రమాదం ఏర్పడింది. బురదతో పాటు, మంచినీట సమస్య ప్రజలను వెన్నాడుతోంది. ఇకపోతే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నామని నాయకులు చెపుతున్నా వాస్తవం వేరే రకంగా కనిపిస్తోంది. పారిశుధ్య లేమి కారణంగానే ఇటువంటి వ్యాధులు ప్రబలుతున్న విషయం సుస్పష్టం. ఈ క్రమంలో ప్రజలు పురపాలకసంస్థపై ధ్వజమెత్తుతున్నారు. అపరిశుభ్రత కారణంగా దోమలు విజృంభించడం, వింతవ్యాధులు విజృంభించడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నది. సీజనల్ వ్యాధుల నివారణ ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. బహిరంగ ప్రదేశాలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు దోమల నివారణతో పాటుగా పారిశుధ్య నిర్వహణ చేసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో పారిశుధ్య నిర్వహణ పైన దృష్టి సారించి, ప్రభుత్వ ప్రయత్నాలతో కలిసి రావాలి.ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు సొంత ఇళ్లలోని పారిశుద్యం అత్యంత కీలకమైన అంశం. ఇళ్ళలో పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సి ఉంది. ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యవంతం చేసి, పారిశుధ్య నిర్వహణలో వారిని భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వ అధికారులు, పురపాలక ప్రతినిధులు కృషి చేస్తూనే ఉన్నారు. ఇళ్ళలో పారిశుధ్య నిర్వహణ చేపట్టి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పదేపదే కోరుతున్నారు. ముఖ్యంగా దోమల వృద్ధికి అవకాశం ఉన్న ఉన్న నీటి తొట్లు, నీటి నిలువ ప్రదేశాల్లో నీటిని తొలగించే చర్యలు తీసుకోవాలన్నారు. దీంతోపాటు ఇంటి మూలల్లో ఉన్న ఉపయోగంలో లేని వస్తువులను తీసివేసి, దోమల లార్వా వృద్ధికి అవకాశం లేకుండా చేసే చర్యలను చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పారిశుధ్య నిర్వహణ పైన పైన దృష్టి సారించి సీజనల్ వ్యాధుల బారి నుంచి కాపాడుకునే ప్రయత్నం ప్రారంభిం చాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఇళ్ళ ముందు కానీ లేదా ఇంటి లోపల నీటి నిలువ ఉండే ప్రాంతాల్లో నీటిని తొలగించే ప్రయత్నం చేయడం లేదా వాటిపైన నూనెను చల్లడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. దీంతోపాటు ఇళ్లలో ఉన్న పనికిరాని లేదా ఉపయోగం లేని లేని వస్తువులను తొలగించుకోవాలని కోరారు. అప్పుడేసీజనల్ వ్యాధులను రాకుండా నిరోధించగలమని అన్నారు. కాలువల్లో వాడిపడేసిన వ్యర్తాలను, ప్లాస్టిక్‌ను పడేయడం వల్ల కూడా మురికినీరు నిలిచి పోతోంది. దీనికి ప్రజలే బాధ్యత వహించాలి. పారిశుద్యానికి ప్రజలు నడుం బిగిస్తేనే మంచిది.

# బిఆర్‌ఎస్ హయాంలో 5వేల మందికి డబుల్ పెన్షన్లు

### ఆధారాలతో బయటపెడతానన్న మంత్రి సీతక్క

హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీలో మాటల యుద్ధం నడిచింది. బడ్జెట్ పై ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఇందుకు ధీటుగా ప్రభుత్వంలోని ఎమ్మెల్యేలు, మంత్రులు అంతే ధీటుగా సమాధానమిచ్చారు. ఈ క్రమంలోనే మంత్రి సీతక్క బీఆర్ఎస్ హయాంలో ఎన్నో అవినీతి అక్రమాలు జరిగాయని వాటన్నిటిని సరిచేస్తూ వస్తున్నామని చెప్పారు. పింఛన్ల విషయంలో ఎన్నో అవకతవకలు జరిగాయని తెలిపారు. 5 వేల మందికి డబుల్ పెన్షన్లు ఇచ్చారని చెప్పారు. అలాంటి వారి జాబితాను కూడా ప్రకటిస్తామని అన్నారు. ఆనాడు దివాళా తీయించి, అక్రమాలు చేసిన వారు ఇప్పుడు మాట్లాడుతున్న తీరు దారుణం అంటూ విమర్శలు గుప్పించారు. ఈ వ్యాఖ్యలకు హరీశ్ రావు స్పందిస్తూ తాము సరిగ్గా చేయలేదు కాబట్టే ప్రజలు తమను ప్రతిపక్షంలో కూర్చోబెట్టారని చెప్పారు.


# మేడిగడ్డపై దుష్ప్రచారం తగదు

### మాజీమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్ : వ్యవసాయంపై ఒక్క మంత్రికి కూడా అవగాహన లేదని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి విమర్శించారు. ఆంధ్రా బాసుల మోచేతి నీళ్లు తాగిన వీళ్లకు తెలంగాణ గురించి ఏం తెలుసని ఎద్దేవా చేశారు. కృష్ణా, గోదావరి నదులు ఆంధ్రా కోసమే పుట్టినట్లు గతంలో పాలకులు వ్యవహరించారని అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. నీళ్లు ఎలా లిఫ్ట్ చేయాలో తెలిసే కేసీఆర్ కన్నెపల్లి వద్ద పంప్ హౌస్ నిర్మించారన్నారు. మేడ గడ్డకు ఏదో జరిగిందని ప్రభుత్వం చెబుతున్నది. ఇప్పుడు మేడిగడ్డ వద్ద 10 లక్షల క్యూసెక్కుల నీళ్లు వృథాగా పోతున్నాయని చెప్పారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, సింగూరు ప్రాజెక్టులు నీళ్ల లేక ఎండిపోతున్నాయని చెప్పారు. కోదాడ, సూర్యాపేట నియోజక వర్గాల్లో రైతులు నీళ్ల కోసం ఎదురుచూస్తున్నా రని వెల్లడించారు. ఎన్‌డీఎస్ఏ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం సాకులు చెబుతున్నదని విమర్శించారు. ప్రభుత్వానికి నీళ్లు ఇచ్చే ఉద్దేశం లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి కాళేశ్వరంపై నాటకాలు ఆడుతున్నా యన్నారు. ఎన్‌డీఎస్ఏ హైదరాబాద్ రాకుండా ఢిల్లీ నుంచే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పినట్లు రిపోర్ట్ ఇచ్చిందని విమర్శించారు.

# ఉగ్రం వీరం మహావిష్ణుం జ్వాలంతం

యాదాద్రి : విష్ణుమూర్తి యొక్క దశావతారాలలోని 4వ అవతారమే నరసింహస్వామి అవతారం. నృసింహ జయంతి వైశాఖ శుక్ల చతుర్ధతి నాడు జరుపుకొంటారు. నరసింహస్వామి రూపంలో దేహం మానవ రూపం, తల సింహం రూపంలో అవతరించిన దేవుడు.నృసింహస్వామి మాహా శక్తి వంతమైన అవతారంగా చూడాలి. ఇదే రోజున విష్ణుమూర్తి హిరణ్యకశిపుడిని సంహరించి, ధర్మాన్ని నిలబెట్టాడు కాబట్టి నృసింహ జయంతిని వేడుకగా జరుపుకొంటారు. నృసింహ జయంతి వృత్తాంతం ప్రకారం ప్రహ్లాదుడి కోసం ఆయనజన్మించారు. హిందూ పురాణాల ప్రకారం త్రిమూర్తులలో విష్ణువు లోకపాలకుడు. సాధు పరిరక్షణ కొరకు, దుష్టశిక్షణ కొరకు ఆయన ఎన్నో అవతారాలలో యుగయుగాన అవతరిస్తాడు. అలాంటి అవతారాలలో 21 ముఖ్య అవతారాలను ఏకవింశతి అవతారములు అంటారు. వానిలో అతి ముఖ్యమైన 10 అవతారాలను దశావతారాలు అంటారు. ఈ దశావతారాలలో నాలుగవ అవతారము నారసింహావతారము. మహాలక్ష్మిని సంబోధించే 'శ్రీ' పదాన్ని చేర్చి శ్రీనారసింహుడని ఈ అవతార మూర్తిని స్మరిస్తారు. హిరణ్యకశ్యపుడిని అంతమొందించి, ప్రహ్లాదుడినికాపాడే లక్ష్యంతో ఈ అవతారం ఏర్పడింది.



ఆధ్యాత్మికం

# ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు

## •నెరవేరిన ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసుల అకాంక్ష
## •సీతారామ ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ ట్రయల్ రన్







**ఉమ్మడి ఖమ్మం జిల్లా. బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** సీతారామ ఎత్తిపోతల పథకం లో భాగంగా ములకలపల్లి మండలం పూసగూడెంలో నిర్మించిన రెండవ పంప్ హౌస్ ట్రయల్ రన్ కార్యక్రమాన్ని రాష్ట్ర నీటిపారుదల శాఖ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, వ్యవసాయ, సహకార , చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, హౌసింగ్, సమాచారం పౌరసరఫరాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా మంత్రి బటన్ నొక్కి పంప్ హౌస్ ట్రయల్ రన్ నిర్వహించారు. అనంతరం పత్రిక సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా వ్యవసాయ, సహకారమరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఎట్టి పరిస్థితుల్లో గోదావరి జలాలను ఉపయోగించాలని ఉద్దేశంతో 2017 న ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన నిర్వహించామని తెలిపారు. మొదటి ఐదు సంవత్సరాలు పని పనులు బాగానే నడిచిన తరువాతే ఐదు సంవత్సరాలు నత్త నడకన సాగాయని తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా కొత్తూరు, ఆర్కే రంగాపురం పూసుకుడం మూడు పంప్ హౌస్ ల ద్వారా గోదావరి జలాలను 104 కిలోమీటర్ల వరకు తీసుకువెళ్ల గలిగాం అని తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 9.8 కిలోమీటర్ల దగ్గర మారెళ్ళ పాడు ఎత్తిపోతల పథకం ద్వారా తుమ్మల చెరువుకి పనులు జరుగుతున్నాయని, దానికి కొంత భూసేకరణ కెనాల్ పనులు పూర్తి చేస్తే అక్కడ సుమారు 15,795 ఎకరాలకు అశ్వాపురం మండలంలో సాగులోకి వస్తుందని తెలిపారు. 74వ కిలోమీటర్ వద్ద 38 వేల ఎకరాల కు సాగునీరు దించే అవకాశం ఉందని, దీనికి కూడా భూసేకరణ పూర్తి చేస్తే ఈ సంవత్సరం వచ్చే సీజన్ కల్లా పూర్తి చేస్తే సాగులోకి వస్తుందని తెలిపారు. 74 కిలోమీటర్ల నుంచి 98వ కిలోమీటర్ వరకు రెండవ ప్యాకేజీ లో 34 వేల ఎకరాలు సాగులోకి వస్తుందని 380 కోట్లు ఖర్చు పెట్టాలని, దీనికిగాను త్వరగా భూసేకరణ టెండర్లు పూర్తి చేయడం ద్వారా పైభాగానికి సాగునీరు ఇచ్చే అవకాశం ఉందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కోరారు. 102 కిలోమీటర్ల వద్ద రాజీవ్ లింకు కెనాల్ ముఖ్యమంత్రి ఇరిగేషన్ మంత్రి తర్వాత మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అది కేవలం సాగర్ కు నీరు ఇబ్బంది వచ్చినప్పుడు గోదావరి జలాలను వాడుకోవడానికి ఉపయోగపడుతుందని, ఈ ప్రాజెక్టు పూర్తి చేయడం ద్వారా తక్కువ ఖర్చుతో లక్ష ఇరవై వేల ఎకరాల పైన మీడియం ప్రాజెక్ట్ లైన వైరా లంకసాగర్ నాగార్జునసాగర్ ఆయకట్టులకు నీరు ఇవ్వచ్చు అని మంత్రి తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచారం పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రెండు మూడు లిఫ్ట్ పంపుల ట్రైలర్ ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల చిరకాల వాంఛ నెరవేరిందని అన్నారు. జలయజ్ఞంలో భాగంగా నాడు దివంగత నేత డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. దాన్ని గత ప్రభుత్వం రిలీజ్ అయిన పేరుతో సుమారు తొమ్మిది రెట్ల అధిక విషయంతో 18 వేలకోట్ల వ్యయంతో మొదలుపెట్టి దానికి తల తోక రెండు తెలియకుండా, అక్కడ ఒక గుంట ఇక్కడ ఒక గుంట తొవ్వుకుంటూ పోతే ఈ ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాత వాటి అన్నింటినీ సరిచేసి దీనిలో మొదటి ప్రాధాన్యత దేనికి ఇస్తే బాగుంటుంది, అనిసుమారు 8000 కోట్ల పైన గత ప్రభుత్వం నిరుపేయోగంగా ఖర్చుపెట్టిన ప్రజల డబ్బును ప్రజలకు ఉపయోగపడే విధంగా సరిచేసి రాబోయే కొద్ది రోజుల్లో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించబోతున్నామని తెలిపారు. పినపాక,అశ్వరావుపేట,సత్తుపల్లి, మధిర, వైరా,పాలేరు మరియు ఖమ్మం నియోజకవర్గంలోని ఒక మండలం ఈ ప్రాంతాలన్నింటికీ ఈ ప్రాజెక్టు ద్వారా లబ్ధి చేకూరుతుందని మంత్రి తెలిపారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలోకేవలం భద్రాచలం మరియు ఇల్లందు నియోజకవర్గాలకు సాగునీరు అందేలా చూడాల్సిన అవసరం ఉందని అన్నారు. సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ మరియు భూసేకరణ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేసి వచ్చే సీజన్ కల్లా సాగునీరు అందించాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కోరారు. నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు ఇది చారిత్రాత్మక రోజు అని ఎన్నో దశాబ్దాల నుండి గోదావరి జలాలు ఉమ్మడి ఖమ్మం జిల్లా లోని కొన్ని లక్షల ఎకరాల లో పారటానికి ఇది ముందు అడుగు గా భావిస్తున్నానని అన్నారు. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎక్కువ కట్టుకు తక్కువ ఖర్చుతో నీరు అందించాలని దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మా ప్రభుత్వం యొక్క లక్ష్యం ప్రతి ఏడాది 6 నుండి 6:30 లక్షల కొత్త ఏర్పాటు చేయడమని అన్నారు. ఈ ఐదు సంవత్సరాలు కాలంలో పై నుండి 35 లక్షల కొత్త ఆయకట్టుకు నీరు అందించడమే మా ప్రభుత్వంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మల్లు బట్టి విక్రమార్క క్యాబినెట్ మంత్రుల ముఖ్య లక్ష్యం అని తెలిపారు. దీనిలో భాగంగానే ఈరోజు సీతారామ ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ ట్రైలర్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ కొత్వల శ్రీనివాస్, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాహుల్ బొజ్జ ఐఏఎస్ నీ టిపారుదుల శాఖ సెక్రెటరీ, ప్రశాంత్ జీవన్ పాటిల్ స్పెషల్ సెక్రటరీ నీటిపారుదల శాఖ,ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ అనిల్ కుమార్,చీఫ్ ఇంజనీర్ విజయభాస్కర్, ఎస్సీ కొత్తగూడెం ఎస్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ భద్రాచలం వెంకటేశ్వర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ కుమార్ మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓసిపి 5లో పాత మిషనరీని తొలగించి కొత్త వాటిని తెప్పించండి

- బేస్ వర్క్ షాప్ కు షెడ్ నిర్మించి సౌకర్యాలు కల్పించాలి
- రక్షణ చర్యలు చేపట్టకుండా యాజమాన్యం బొగ్గు ఉత్పత్తి తీయాలనుకోవడం సరైంది కాదు
- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** సింగరేణిలో రక్షణ చర్యలు చేపట్టకుండా యాజమాన్యం బొగ్గు ఉత్పత్తి చేయాలని ఆదేశాలు జారీ చేయడం సరైంది కాదని, దీని వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదాలు జరుగకుండా యాజమాన్యం మెరుగైన రక్షణ చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య పేర్కొన్నారు. ఆదివారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియాలోని ఓసిపి 5లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో గత మూడు సంవత్సరాలుగా రక్షణ పై యాజమాన్యం సమావేశం నిర్వహిం చకపోవడం వల్ల కార్మికులు పలు సమస్యలను ఎదుర్కొం టున్నారని ఆయన తెలిపారు. ఓసిపి 5లో నడిచే మిషనరీ అంతా కాలం చెల్లిందని, తరచూ రిపేరు లతో వాటిని నడిపె ఆపరేటర్లు బ్రేక్ డౌన్ వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని, బొగ్గు ఉత్పత్తి కి నష్టం జరుగుతుందని ఆయన అన్నారు. పాత వాటి స్థానంలో కొత్త మిషనరీ తెప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఓసిపి 5 లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామని ఆయన అన్నారు. ఏఐటియుసి ప్రాజెక్టు కార్యదర్శి గుర్రం ప్రభుదాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, నాయకులు గండి ప్రసాద్, చంద తిరుపతి, రాయుడు శ్రీనివాస్, ఎ. రాజిరెడ్డి, సోమ నర్సయ్య, భక్తి శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రకోట లో జరిగే స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలకు తెలంగాణ రాష్ట్ర యువ ప్రతినిధిగా
### తొర్తి శ్రీనివాస్ ఎంపిక



**కరీంనగర్ టౌన్, ఆగస్టు11(ది క్రైమ్ న్యూస్):** ఢిల్లీలోని ఎర్రకోట లో ఆగస్టు 15 న జరిగే 77 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల చారిత్రాత్మక కార్యక్రమానికి హాజరు కావాల్సింది గా యువశక్తి యూత్ సభ్యులు తొర్తి శ్రీనివాస్‌కు ఆహ్వానం అందింది. సామాజిక సేవా రంగంలో చేస్తున్న కృషి కి నెహ్రూ యువ కేంద్ర,కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడాశాఖ,భారత ప్రభుత్వం ఎంపిక చేసింది.దేశం నలుమూలల నుంచి 68 మంది యువకులను మేర భారత్ వాలంటీర్ లు గా ఎంపిక చేసింది.ఇందులో తెలంగాణ రాష్ట్రానికి శ్రీనివాస్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు.గతంలో ను ఢిల్లీ లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మేరీ మాటి, మేరీ దేశ్ కార్యక్రమానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కి ప్రాతినిధ్యం వహించారు.ఉమ్మడి జిల్లా ఉత్తమ యువజన సంఘం అవార్డ్ ,విద్యార్థి,సామాజిక ఉద్యమాల్లో,జాతీయత భావాలను పెంపొందించేందుకు, దేశ సేవనే పరమావధి గా ముందుకు సాగు తానని ఈ అవకాశం కల్పించిన అధికారులకు,కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి...

**- ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొనాలి అని పిలుపు - వోడితల ప్రణవ్ బాబు**



**జమ్మికుంట ఆగస్టు 11 (ది క్రైమ్ న్యూస్):** వర్షాకాలం సందర్భంగా గ్రామాలలో డెంగ్యూ, మలేరియా లాంటి వైరల్ జ్వరాలు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆ భాధ్యత ఆయా మండలాల ఎంపిడిఓలు తీసుకోవాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపల్ ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని కోరారు. ప్రతీ ఒక్కరూ ఇంటి పరిసరాల్లో చెత్త,నీరు నిల్వఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.అంతేకాకుండా గ్రామాల్లో పారిశుధ్యంపై ఎంపిడిఓలు ఆయా శాఖల అధికారులతో సమన్వయపరుస్తూ ప్రత్యేక దృష్టి పెట్టాలని, మిషన్ భగీరథ ద్వారా వచ్చే నీటిని, గ్రామాల్లో నీటి సరఫరా చేసే ట్యాంకులను, మినరల్ వాటర్ ప్లాంట్ లను శుభ్రంగా ఉంచుకోవాలనీ ప్రణవ్ సూచించారు. వీలైనంత వరకు ప్రజలకు అవగాహన కల్పించేలా చేయాలనీ కోరారు. వర్షాకాలం ప్రభుత్వం స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం పట్ల అందరికీ అవగాహనపరచాలని దీన్ని సక్రమంగా అమలు చేస్తే వైరల్ జ్వరాల నుండి తప్పించుకోవచ్చని సూచించారు.

# బోనం ఎత్తిన మొండికుంట

**- అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు చెల్లింపు...**
**- మల్లొచ్చే ఏడు వరకు మా కుటుంబాలను మా పాడిపంటలతో సల్లగా దీవించు తల్లి అంటూ బోనాలు చెల్లించిన మహిళలు..**



**మణుగూరు, అశ్వాపురం, (ది క్రైమ్ న్యూస్):** మొండికుంటలో బోనాల పండుగ సందర్భంగా ఎంతో వైభవంగా భక్తిశ్రద్ధలతో మా కుటుంబాలను మా పాడి పంటలను కాపాడు తల్లి అంటూ మహిళలు బోనాలు ఎత్తుకొని పొలిమేరలో ఉన్న ఆ ముత్యాలమ్మ అమ్మవారికి బోనాలు చెల్లించారు అసలు బోనం అంటే బోనమ్ అంటే తెలుగులో భోజనం అని అర్థం, ఇది మాతృదేవికి నైవేద్యం. ఇంట్లో ఉన్న జానపద ప్రజలు పాలు, బెల్లంతో పాటు నూనె మట్టి లేదా ఇత్తడి కుండలో వండుతారు, వీటిని వేప ఆకులు, పసుపు వెర్మిలియన్లతో అలంకరిస్తారు. మహిళలు ఈ కుండలను తమ తలపై మోసుకెళ్ళి, ముత్యాలమ్మ దేవాలయం వద్ద ఉన్న మాతృదేవికి గాజులు మరియు చీరలతో సహా బోనం సమర్పణ చేస్తారు. బోనలులో మైసమ్మ, పోచమ్మ, యెల్లమ్మ, డోక్కలమ్మ, పెదమ్మ, పోలరమ్మ, అంకలమ్మ, మరేమ్మ, నూకలమ్మ మొదలైన వివిధ రూపాల్లో ఆరాధించడం జరుగుతుంది.

## నల్ల వజ్రం కీర్తి అవార్డు గెలుచుకున్న అడవిశ్రీరాంపూర్ సాయి మారుతి కళా బృందం



**ముత్తారం.ఆగస్టు.11.(ది క్రైమ్ న్యూస్):** రామగుండం ఎన్టీపీసీలోని (ఈడీసీ) ఆడిటోరియంలో తార ఆర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో ఆదివారం నల్ల వజ్రం కీర్తి పురస్కారాలు 2024 భారతీయ సాంస్కృతిక సాంప్రదాయ ప్రదర్శనల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి కళాకారులు పాల్గొని ఆట, పాటలతో ఆలరించారు. అందులో భాగంగా ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన శ్రీ సాయి మారుతి కళాబృందం వారు నల్ల వజ్రం అవార్డును గెలుపొందారు. ఈ అవార్డును తార ఆర్ట్స్ అకాడమీ చైర్మన్ సంకే రాజేష్, రామగుండం ఏసిపి ప్రతాప్ చేతుల మీదుగా జ్ఞాపికను అందుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాకారులు కునూరి సత్యనారాయణ గౌడ్, గోస్కుల రమేష్, అనవేణ తిరుపతి, పాంచాల చక్రపాణి, బొనగాని విద్యాసాగర్, తోడేటి శశి కుమార్, నిమ్మతి సంపత్, ఏగోలపు వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారం నూతన ఎస్సైగా గోపతి నరేష్




**ముత్తారం.ఆగస్టు.11.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం నూతన ఎస్సైగా గోపతి నరేష్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని తెలిపారు.నూతనంగా వచ్చిన ఎస్ఐకి ఠాణాలోని పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.ఇక్కడ పనిచేసిన ఎస్సై మధుసూదన్ రావు మంచిర్యాల సిసిఎస్ కు బదిలీపై వెళ్ళారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పొన్నం, ప్రణవ్



**హుజురాబాద్ ఆగస్టు 11 (ది క్రైమ్ న్యూస్):** హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి కుమార్తె వివాహం హనుమకొండలో జరగగా రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు చక్కటి దంపత్యాన్ని కొనసాగించాలని, జీవితంలో మరింత ముందుకు వెళ్లాలని వారు ఆకాక్షించారు.

## రీల్స్ పిచ్చి.. వరదలో కొట్టుకుపోయిన ఐదుగురు యువకులు

**రాజస్థాన్(ది క్రైమ్ న్యూస్):** రాజస్థాన్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో.. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. అంతేకాకుండా.. జలపాతాల వద్ద సందర్శకులు తెగ ఎంజాయ్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. జైపూర్‌కు సమీపంలోని కనోటా డ్యామ్ కూడా నీటి ప్రవాహం భారీగా ప్రవహిస్తోంది. అయితే.. ఆదివారం సెలవు దినం కావడంతో సందర్శకులు ఈ డ్యామ్ చూసేందుకు వచ్చారు. కాగా.. డ్యాం సందర్శనకు వచ్చిన వారిలో ఐదుగురు యువకులు డ్యామ్ నీటిలో కొట్టుకుపోయారు. అయితే.. డ్యామ్ పై రీల్స్ చేస్తుండగా ఒక యువకుడు జారి నీటి ప్రవాహంలో పడ్డాడు. ఆ యువకుడిని రక్షించేందుకు వెళ్లి ఐదుగురు గల్లంతయ్యారు. ప్రధాని మోడీ ఎందుకు భయపడుతున్నారు..? హిండెన్‌బర్గ్ రిపోర్ట్‌పై రాహుల్ గాంధీ వెంటనే ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్ అక్కడికి చేరుకుని గల్లంతైన యువకుల కోసం వెతికారు. ఇప్పటి వరకు వారి ఆచూకీ లభించలేదు. గల్లంతైన యువకులు జైపూర్‌లోని శాస్త్రి నగర్ ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించారు. అయితే.. మొదట జారిపడ్డ యువకుడు రాజ్ నీటి ప్రవాహం నుంచి ఎలాగోలా బయటకు వచ్చి ప్రాణాలు కాపాడుకున్నాడు. అతన్ని కాపాడటానికి వెళ్లిన మిగతా యువకులు హర్ష్, వినయ్, వివేక్, అజయ్, హర్కేష్ గల్లంతయ్యారు. వీరి కోసం ఎస్‌డిఆర్ఎఫ్, సివిల్ డిఫెన్స్ బృందం వెతుకులాట కొనసాగిస్తోంది. ఇదిలా ఉంటే.. జైపూర్‌లో భారీ వర్షాలు దృష్ట్యా సోమవారం అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర పాఠశాలలను మూసివేయాలని జిల్లా కలెక్టర్ విద్యాశాఖను ఆదేశించారు.

# జర్నలిస్టులకు కేటాయించిన స్థలంలో ఇళ్ల నిర్మాణానికి..

## - ఎమ్మెల్యే గాంధీ హామీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని ఆదివారం శేరిలింగంపల్లి మండల జర్నలిస్టులు కలిశారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ (టియుడబ్ల్యూజే) ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా స్థాయి జర్నలిస్టు నాయకులతో కలిసి ఎమ్మెల్యే ను కలిసిన జర్నలిస్టులు తమ ఇళ్ల నిర్మాణం కోసం ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే గాంధీ సహకారంతో గతంలో చందానగర్ లోని సర్వే నెంబర్ 174లో కేటాయించిన 1 ఎకరం స్థలంలో జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని కోరారు. టియుడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు ఫైళ్ల విఠల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, జిల్లా ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తో సమావేశమై ఇళ్ల నిర్మాణం పై చర్చించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ దశాబ్దాలుగా శేరిలింగంపల్లి లో జర్నలిస్టులుగా పనిచేస్తూ సొంత ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టుల కోసం ఎమ్మెల్యే గాంధీ సహకారంతో 2023లో 1 ఎకరం భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. చందానగర్ లోని సర్వే నెంబర్ 174లో గల 1 ఎకరం భూమిని శేరిలింగంపల్లి జర్నలిస్టుల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం కోసం నాటి రంగారెడ్డి కలెక్టర్ హరీష్ ప్రొసీడింగ్ నెంబర్ ఎల్సి 1/2533/2023ని 2023వ సంవత్సరం సెప్టెంబర్ 19వ తేదీన జారీ చేశారని, స్థానిక రెవెన్యూ అధికారులు సైతం సర్వే, పంచనామా నిర్వహించి స్థలాన్ని అప్పగించారని తెలిపారు. తమకు కేటాయించిన భూమిలో ఎమ్మెల్యే గాంధీ చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. జర్నలిస్టుల ఇళ్ల కోసం కేటాయించిన భూమిలో ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని, భూమి కేటాయింపులో ముందుండి మంజూరు చేయించిన ఎమ్మెల్యే గాంధీ ఇళ్ల నిర్మాణంలో సైతం సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు చందానగర్ కేటాయించిన భూమిలో ఇళ్ల నిర్మాణం కోసం తనవంతు సహకారం అందిస్తానని హామీ



ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో శేరిలింగంపల్లి టెంజు మాజీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు పి.అమృత్ గౌడ్, ఉపాధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, కోశాధికారి లక్ష్మీనారాయణ, టెంజు అధ్యక్షుడు పి.సాగర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కె. కిషోర్ కుమార్,ప్రెస్ క్లబ్, టెంజు నాయకులు, జర్నలిస్టులు ఎల్లేష్, ఖదీర్, షకీల్, కె. రాజు, రాజేష్ గౌడ్, అనిల్ కుమార్ ముదిరాజ్, క్రిష్ణా సాగర్ , శివ ముదిరాజ్, ప్రశాంత్ రెడ్డి, హేమంత్ రెడ్డి, యాదయ్య, ప్రభాకర్ రెడ్డి, కృష్ణమాచారి, దేవేందర్, సురేష్, రాజు, ఆనంద్ గౌడ్, సత్యం, రామకృష్ణ, మల్లేష్, శ్రీనివాస్, రాజేష్, రాకేష్, భాస్కర్, అశోక్, కర్రబాబు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ టెస్ట్ల పేరుతో కాంట్రాక్టు కార్మికులను వేధింపులకు గురి చేయొద్దు

## - సిఎంపిఎఫ్ స్లిప్‌లు ఇవ్వాలి - కార్మికుల జీతాల నుంచి రికవరీ చేసిన సిఎంపిఎఫ్ డబ్బుల ను డిపాజిట్ చేయాలి - సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్బర్ అలీ





**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు 30 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని ప్రవేశ పెట్టిన యాజమాన్యంకు అభినందనలు తెలుపు తున్నామని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్బర్ అలీ పేర్కొన్నారు. ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల కు 30 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని యాజమాన్యం ప్రవేశపెట్టినందుకు కాంట్రాక్టు కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారని, కాని ఇట్టి సౌకర్యం కేవలం హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకులో ఖాతా ఉన్న కాంట్రాక్టు కార్మికుల కు వర్తిస్తుందని యాజమాన్యం పేర్కొనడం సరిగా లేదని, దీని వల్ల ఈ బ్యాంకు లో ఖాతా లేని వారికి తీవ్ర నష్టం జరుగుతుందని ఆయన అన్నారు, కనుక ఇది అన్ని బ్యాంకుల లో ఖాతా ఉన్న కాంట్రాక్టు కార్మికుల కు ఇట్టి ప్రమాద బీమా సౌకర్యాన్ని వర్తించే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా సింగరేణి లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల ను మెడికల్ టెస్ట్ ల పేరుతో వేదింపులకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కంపెనీ లో పని చేస్తున్న పర్మనెంట్ కార్మికులు తీవ్ర అనారోగ్యాలకు గురైన వారు, ప్రమాదాల్లో గాయపడ్డ వారు కాళ్ళు, చేతులు విరిగి, కండ్లు కనపడక, చెవులు వినపడక సరిగా విధులు నిర్వహించలేని వారిని మెడికల్ అన్ ఫిట్ చేయమంటే చేయకుండా యాజమాన్యం ఊడిచె పని, తుడిచే పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను మెడికల్ టెస్ట్ ల పేరుతో పని లో నుండి తీసెస్తామని బెదిరింపు లకు గురి చేయడం సరైంది కాదని, ఇట్టి విధానాన్ని మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల కు ఇంత వరకు సి.ఎం.పి.ఎఫ్ చిట్టీలు ఇవ్వలేదని, కొంత మంది కి సిఎంపిఎఫ్ రికవరీ ఐనా డిపాజిట్ చేయలేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి కాంట్రాక్టు కార్మికుల కు సి.ఎం.పి.ఎఫ్ చిట్టీలు ఇవ్వాలని, అదేవిధంగా చాలీచాలని జీతంతో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల కు హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్, ఏఐటియుసి ప్రజా సంఘాల నాయకులు కందుకూరి రాజారత్నం, మద్దెల దినెష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌తో ప్రజా యుద్ధాన్ని నిర్మూలించలేరు

- ద్రోహులను కోవర్టులను పార్టీ ఎప్పటికీ క్షమించదు
- అర్జున్ రాజ్ కుమారులను కూడా కోవర్టులగా మార్చారు
- భద్రాద్రి కొత్తగూడెం, అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ

**చర్ల,(ది క్రైమ్ న్యూస్):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వ్యూహాత్మక సూరజ్ కుండ్ బహుముఖ దాడిలో ఆపరేషన్ కగార్ మోసపు ఎత్తుగడలతో ప్రజా యుద్ధాన్ని నిర్మూలించలేరని విప్ల ద్రోహులను కోవర్టులను పార్టీ ప్రజలు ఎప్పటికీ క్షమించరని భారత కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టు భద్రాద్రి కొత్తగూడెం అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ కార్యదర్శి ఆజాద్ పేరుతో ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. గుంటూరు జిల్లాకు చెందిన కాకర్ల రవికుమార్ పి డి ఎస్ యు విద్యార్థి సంఘంలో పనిచేస్తూ 2016లో పార్టీ రాజకీయాలకు ఆకర్షితుడై పార్టీలో చేరాడు. 2023 ఏప్రిల్ నెలలో రవి లో వస్తున్న మార్పులను ప్రవర్తన వ్యవహార పద్ధతిలో తప్పుడు భావాలు లంపెన్ బుద్దులు తలెత్తడంతో ఇంటికి పంపించడం జరిగింది. రవితో పాటు భార్య కల్పన పోలీసులు ఎదుట సరెండర్ అయ్యి పోలీస్ ఇన్ ఫార్మర్ గా విప్లవ ద్రోహిగా మారాడు. పార్టీలో పని చేస్తున్న క్రమంలో పరిచయం ఉన్న వ్యక్తులను కూడా పోలీస్ ఇన్ ఫార్మర్లుగా కోవర్టులుగా తయారు చేశాడు. అందులో భాగంగా అర్జున్ రాజ్ కుమార్ లను కోవర్టులుగా తయారు చేసాడు అని తెలిపారు. గాలి నారాయణరెడ్డి అలియాస్ రాజ్ కుమార్ (36) అనంతపురం జిల్లా చిన్న కొత్తపల్లి మండలం వర్రం పల్లి గ్రామానికి చెందిన ఇతను 2020 అక్టోబరులో సోషల్ మీడియా ద్వారా పార్టీకి ఆకర్షితుడై పూర్తి కాలం కార్యకర్తగా చేరి 2023 జనవరి 7 వరకు పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి పని చేస్తున్న క్రమంలో శబరి ఏరియా వెంకటాపురం దగ్గర అరెస్ట్ అయ్యాడు. అరెస్ట్ చేసాక 15 రోజులు పోలీస్ కస్టడీలో ఉన్నాడు. నువ్వు ఇన్ఫార్మర్ గా మారాలని లేకపోతే నీపై అనేక కేసులు పెట్టి 30 సంవత్సరాలు జైల్లోనే చస్తావని భయభ్రాంతులకు గురిచేసిన లొంగకపోవడంతో రెండు కేసులు పెట్టి జైలుకు పంపారు. సంవత్సరం తర్వాత బెయిల్ పై జైలు నుండి అడుగు బయట పెట్టగానే పోలీసులు విజయవాడ తీసుకుని పోయారు. ఎస్ టి బి, డి.ఎస్.పి,ఎస్పీ తోపాటు ఇంటిలిజెంట్ అధికారులు కోవర్టుగా పనిచేయాలని ఐదు రోజులపాటు మోటివేషన్ చేసిన వినకపోవడంతో కాకర్ల రవిని పిలిపించి ఒప్పించారన్నారు. దీంతో కోవర్టుగా పనిచేయడం తప్ప మరో మార్గం లేదని





కోవర్టుగా ఒప్పుకొని 2024 ఫిబ్రవరిలో పార్టీలో పని చేస్తానని వచ్చాడు. పోలీసుల కాకర్ల రవి కాంట్రాక్ట్ లో ఉంటూ పార్టీకి ద్రోహం చేయ పూనుకున్నారు. దుండి తేజ అమర్నాథ్ అలియాస్ అర్జున్ బాపట్ల జిల్లా చీరాల గ్రామానికి చెందిన వ్యక్తి ఇతడు పార్టీ రాజకీయాల పట్ల విశ్వాసంతో దోపిడీ లేని రాజ్యాధికారం కై పోరాడాలని నిర్ణయించుకొని 2021 డిసెంబర్ నెలలో పూర్తి కాలం కార్యకర్తగా చేరాడు. అప్పటినుండి 2024 ఫిబ్రవరి వరకు పార్టీకి ప్రజలకు విశ్వాసంగా పార్టీ క్రమ శిక్షణను అమలు చేస్తూ పనిచేశాడు. పనిచేస్తున్న క్రమంలో కగార్ దాడిని రాజకీయంగా అర్థం చేసుకోకపోగా కాకర్ల రవి మాటలు నమ్మి కోవర్టుగా తయారు అయ్యాడు. దీంతో ప్రజల పట్ల పార్టీ పట్ల విశ్వాసం కోల్పోయి కోవర్టు పనిచేయడానికి ఒప్పుకున్నాడు అన్నారు. ఈ మోసకారి యుద్ధం పార్టీకి ప్రజలకు కొత్తేమీ కాదని మీ మోసపు ఎత్తుగడలతో విప్లవోద్యమాన్ని నిర్మూలించలేరని లేఖలో ఘాటుగా పేర్కొన్నారు.

# డబ్బు కాజేసిన సైబర్ నేరగాళ్లు

**లక్షెట్టిపేట, (ది క్రైమ్ న్యూస్):** మండలంలోని కొత్తూరు గ్రామాని చెందిన వ్యక్తి బ్యాంక్ అకౌంట్ నుండి సుమారు 88వేల రూపాయలను సైబర్ నేరగాళ్లు దోచుకున్న ఘటన మండలంలో చోటు చేసుకుంది. ఆదివారం బాధితుడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. సీఐ అల్లం నరేందర్ తెలిపిన వివరాల ప్రకారం బడితునికి టెలిగ్రామ్ లో ఒక యాప్ వచ్చి అందులో ఒక లింక్ పంపి అది ఓపెన్ చేయగానే 900రూపాయలు వస్తాయని చెప్పగా తాను అట్టి లింక్ ఓపెన్ చేసాడు. సైబర్ నెరగాడు చెప్పిన విధంగా డబ్బులు రావడంతో మరి కొద్ది రోజుల తర్వాత మళ్ళీ వాళ్ళ మాట నమ్మి 10వేలు డిపాజిట్ చేస్తే 19వేలు వస్తాయని చెప్పడంతో మొదట తాను చెప్పిన విధంగా డిపాజిట్ చేయగా 19000 వచ్చాయి. అదేవిధంగా మరొక రోజు 16372/- రూపాయలు చేస్తే 23 వేల 126 వస్తాయని చెప్పగా నేను డబ్బులు వేస్తాను అని చెప్పగా తను వేసిన కొద్ది సేపటికే డబ్బులు రావడంతో సంతోషపడి. మరికొన్ని రోజులకి 16వేలు వేస్తే 23వేలు వస్తాయని చెప్పగా వేసాడు. నెరగాడు చెప్పిన విధంగా డబ్బులు వచ్చాయి. అలా డబ్బులు వస్తున్నాయని అనుకుని గత నెల సైబర్ నెరగాడు పంపిన మరొక లింకుపై క్లిక్ చేసి 20వేలు పంపితే 68వేలు వస్తాయని చెప్పడంతో 20వేలు లింకులోని యాపులో డిపాజిట్ చేసాడు. తను చేసిన 20వేలు హోల్డ్ లో పడ్డాయని వాలెట్లో చూపుతున్నాయని 68,807/-రూపాయలు డిపాజిట్ చేస్తే 20వెలతో కలిపి వస్తాయని చెప్పగా 68,807/-కూడా డిపాజిట్ చేసాడు. సైబర్ నేరగాని వద్దనుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో మోసపోయానని సైబర్ క్రైమ్ 1930కి కాల్ చేసి పిర్యాదు చేయడం జరిగింది. ప్రజలెవ్వరు బాంక్ లావాదేవీలు ప్రైవేట్ యాప్ ల్లో మనీ ట్రాంజెక్షన్ చేయకూడదని గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి బాంక్ వివరాలు ఓటిపిలు అడిగిన చెప్పకూడదన్నారు. సోషల్ మీడియాలలో వచ్చే కొన్ని యాప్ లను నమ్మి మోసపోకూడదన్నారు. ఎవరన్నా బాంక్ అకౌంట్ లోనుండి డబ్బులు పోయినట్లు సైబర్ నేరగాళ్ల చేతిలో డబ్బులు పోయిన వెంటనే 1930కి కాల్ చేసి పిర్యాదు చేయాలని. ఇంకా ఎటువంటి పలు అనుమానాలు ఉన్న వెంటనే పోలీసు స్టేషన్ కి వచ్చి సంప్రదించాలి సీఐ అల్లం నరేందర్ తెలిపారు.

# రేషన్ బియ్యం పట్టివేత...



**జమ్మికుంట ఆగస్టు 11 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామంలో కానిస్టేబుల్ షణ్ముఖరావు హొంగార్డు సతీష్ లు గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమాన స్పదంగా బండారి స్వామి తండ్రి పేరు రాజయ్య గ్రామం వంగర, రేవెల్లి కుమార్ ఓదెల మండలం పోత్కాపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు తమ ద్విచక్ర వాహనంపై బియ్యం మూటలు వేసుకుని రావడం చూసి అతనిని ప్రశ్నించగా తాను గ్రామాలలో రేషన్ బియ్యం కొనుగోలు చేసి ఇక్కడ ఒకచోట నిలువ చేసుకున్నామని తెలుపగా ఆ స్థలానికి వెళ్లి వారు అక్రమంగా నిల్వ ఉంచిన 14 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగింది.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్





**కమలాపూర్, (ది క్రైమ్ న్యూస్):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన బండారి రాజయ్య, అన్నబోయిన లక్ష్మమ్మ, ఉప్పలపల్లి గ్రామానికి కి చెందిన ర్యాకం రాజేశ్వరరావు మృతుల కుటుంబాలను కేంద్ర హెూంశాఖ సహాయం మంత్రి బండి సంజయ్ పరామర్శించారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఉప్పల్ రైల్వే స్టేషన్ లో మౌలిక వసతులు కల్పించాలని ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని అలాగే తిరుపతి నుండి కరీంనగర్ వెళ్లే రైలు ని ఉప్పల్ రైల్వే స్టేషన్ లో హాల్టింగ్ అయ్యేలా చూడాలని బండి సంజయ్ కి స్థానిక నేతలు వినతి పత్రం అందజేశారు. స్పందించిన బండి సంజయ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# విరంచి టైల్స్ ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్ ప్రతినిధి, ఆగస్టు 11(క్రైమ్ న్యూస్):** యువత ప్రభుత్వ ఉద్యోగాల వైపే కాకుండా... పది మందికి ఉపాధి కల్పించే విధంగా స్వశక్తి ఎదగలని కేంద్ర హెూంశాఖ సహయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఆదివారం కరీంనగర్ పట్టణం విద్యానగర్‌లోని గల కజరియా,అంజనీ,ఆస్ట్రల్, మైక్ లాటి క్రియేట్ టైల్స్ కి సంబంధించిన డీలర్ విరంచి ఎంటర్ ప్రైజెస్ ని బండి సంజయ్ ప్రారంబించారు. ఈ సందర్భంగా విరంచిఎంటర్ ప్రైజెస్ యాజమాన్యం బండి సంజయ్‌ను ఘనంగా సన్మానించారు. టైల్స్ డీలర్ యాజమాని గోవర్ధన రఘురామ చారి భవిష్యత్తులో మరిన్ని డీలర్ షిప్ లు తీసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని...అదేవిధంగా నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా ఎదగాలనిబండిసంజయ్ ఆకాంక్షించారు. విరంచి ఎంటర్‌ప్రైజెస్ ఏజెన్సీని ప్రారంభించిన అనంతరం షాప్ లోని టైల్స్ మోడల్స్ ని బండి సంజయ్‌పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విరంచి ఎంటర్ప్రైజెస్ యాజమాని గోవర్ధన రఘురామ చారి,బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి, కార్పొరేటర్లు కచ్చు రవి బండ సుమ రమణ రెడ్డి, రాపర్తి విజయ ప్రసాద్, కొండపల్లి సరిత సతీష్ పాల్గొన్నారు.

# అగ్నిపథ్‌పై గందరగోళపరిచేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయి



**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** 'అగ్నిపథ్' మంచి పథకమని పేర్కొంటూ ప్రతిపక్షాలు విద్యార్థుల్లో గందరగోళం సృష్టించి విద్యార్థులను రెచ్చగొట్టి రాజకీయ మైలేజీ పొందేందుకు ప్రయత్నిస్తున్నాయని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ఆరోపించారు. పథకంలో ఏదైనా సమస్య ఉంటే సరిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రతిపక్షాల కుట్రలో ఇరుక్కుని విద్యార్థులు నిర్ణయాత్మకంగా ఉండవద్దని సూచించారు. ఆదివారం ఢిల్లీ డిఫెన్స్ అకాడమీలో జరిగిన ఫ్రెషర్స్ డే వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఆశా వర్కర్స్ యూనియన్ నుండి ప్రాతినిధ్యాన్ని స్వీకరించిన కేంద్ర మంత్రి ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కులం.. సమాజాన్ని సమానంగా నడిపిన వ్యక్తి సర్వాయి పాపన్న.. దేశానికి ఆర్మీ జవాన్లే కీలమని, వాళ్లే రియల్ హీరోస్ అని అన్నారు. ఎంతో నిబద్ధతతో వేలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. అలాగే దేశం కోసం సేవ చేయాలని మిమ్ముల్ని ఇక్కడికి పంపిన మీ తల్లిదండ్రులు నిజమైన దేశభక్తులని కొనియాడారు. ఇక అగ్నిపథ్ పథకం చాలా అద్భుతమైనదని, దీనిపై లేనిపోనివి చెప్పి విద్యార్థులు యువతను రెచ్చగొట్టేందుకు కొన్ని పార్టీలు ప్రయత్నాలు చేస్తున్నాయని చెప్పారు. దీనిపై ఆరోపణలు చేసి యువతను ఆగం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. యువత ఆలోచించాలని, ఈ పథకంతో ప్రతీ ఏడాది వేల ఉద్యోగాలు వస్తాయని, ఎంతోమంది అగ్నివీరులు తయారవుతున్నారని బండి సంజయ్ తెలిపారు.

# మహిళలు ప్రతీ అవకాశాన్ని వినియోగించుకోవాలి

## • రూ.50లక్షలతో నిర్మించిన రోడ్లను ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి

**తిమ్మాపూర్, ఆగస్టు 11 (క్రైమ్ న్యూస్):** మహిళలు ప్రతీ అవకాశాన్ని వినియోగించుకొని అభివృద్ధి లోకి రావాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సూచించారు.కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంతో పాటు రామకృష్ణాకాలనీలో గతంలో మంజూరైన రూ. 50లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ఆదివారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రజలు ఆయనకు దప్పుచప్పుళ్ళ నడుమ, టపాసులు పేల్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి బండి సంజయ్ కొబ్బరికాయ కొట్టి, శిలాఫలకాలు ఆవిష్కరించారు.గ్రామంలో సుమారు 1500 మంది మహిళా సంఘ సభ్యులకు భవనం నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని కోరారు.సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులకు గురై ఇటీవల పోరండ్ల లో ఆత్మహత్య కు పాల్పడ్డ అఖిల కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని పోరండ్ల బీజేపీ కార్యకర్తలు సంజయ్ ను కోరారు. ప్రజా శ్రేయస్సుకే పనులు ప్రజల శ్రేయస్సుకే ఎంపీ నిధుల ద్వారా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు బీజేపీ మండలాధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వరా చారి పేర్కొన్నారు. గతంలోని తెలంగాణ ప్రభుత్వం ఎంపీ నిధులను ప్రజలకు చేరువకాకుండా దుర్వినియోగం చేసిందని ఆరోపించారు.కానీ ప్రస్తుతమున్న కాంగ్రెస్ ప్రభుత్వమన్న , ఎంపీ నిధులను ప్రజా శ్రేయస్సు కోసం వాడేలా చూడాలని డిమాండ్ చేసారు. ఈ



కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ కే. విజయ్ కుమార్,ఎంపిడివో టి.విజయ్ కుమార్,పంచాయత్ రాజ్ డిఈ మంజు భార్గవి,ఏఈ సురేందర్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి,మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి,రాష్ట్ర నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, కరివేద మహిపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు రంగు భాస్కర్, నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి,మాజీ జడ్పిటీసి ఎడ్ల జోగిరెడ్డి, సీనియర్ నాయకులు సానగొండ వాసు,సొల్లు అజయ్ కుమార్,చింతం శ్రీనివాస్, బూట్ల



శ్రీనివాస్,వేల్పుల రవీందర్ యాదవ్,కిన్నెర అనిల్,గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,వేల్పుల ఒదయ్య,ఎడ్ల భూంరెడ్డి, ఆవుల వేణు,తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖనిలో సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలి

## - రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని 50 డివిజన్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులు చేపట్టాలి - వర్షాకాలం కావడంతో రోగాల బారిన పడకుండా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి

**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** రామగుండం నియోజకవర్గం ఐక్య స్వచ్ఛంద సంస్థల వేదిక ఆధ్వర్యంలో మార్కండేయ కాలనీలోని పల్లెర్ల రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ఐక్య స్వచ్ఛంద సంస్థల వేదిక అధ్యక్షులు మంచి కట్ల దయాకర్ హాజరై మాట్లాడుతూ రామగుండం నగర పాలక సంస్థలు అనేకమైనటువంటి సమస్యలున్నప్పటికీ అవి నెరవేర్చడంలో సంబంధించిన అధికారులు విఫలమ వుతున్నారని వారు అన్నారు. రామగుండం నియోజకవర్గంలో అనేకమంది నిరుద్యోగులు వివిధ ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం కోచింగ్ సెంటర్లలో శిక్షణ తీసుకుంటున్నారు అందులో చాలామంది పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారు ఉన్నారు అప్పులు చేసి వివిధ ఉద్యోగాల కోసం పుస్తకాలతో కోచింగ్ సెంటర్లలో ఫీజులు పడుతున్నారు. మన కార్పొరేషన్ పరిధిలోనే నిరుద్యోగుల కోసం విద్యార్థుల కోసం సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలని కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రతి ఒక్కరు తమ ఇంటి పన్ను లో లైబ్రరీ సెస్ కు ఎనిమిది శాతం పన్ను చెల్లిస్తున్నారని కావున దానిలో భాగంగా ఈ ప్రాంతంలో నిరుద్యోగుల కోసం సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలని మద్దెల దినేష్ పేర్కొన్నారు. మద్దెల దినేష్ మాట్లాడుతూ అదేవిధంగా వర్షాకాలం



రావడంతో 50 డివిజన్లో ఎక్కడి చెత్త అక్కడే పేర్కొని ప్రజలు నానా రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని రోడ్లమీద గల్లీలలో పిల్లలు స్కూల్కు వెళ్తున్న, మహిళలు ఉద్యోగాలకు వెళు న్న, ఇతర పనుల మీద బయటికి వెళ్లే ఎక్కడ చూసినా కుక్కల బెడద ఉంటున్నప్పటికీ ప్రజలు బయటికి వెళ్లామంటే భయభ్రాంతులకు గురవుతున్నారని వాటిని నిర్మూలించాల్సిన అవసరం మున్సిపల్ కార్పొరేషన్ సంబంధించిన అధికారులపై ఉందన్నారు. అదేవిధంగా అన్ని డివిజన్లో రోడ్లు మొత్తం పూర్తిగా చెడిపోయి నడవనికే ఇబ్బందికరంగా ఉన్నదని అలాగే నూతన రోడ్లు వేయాలని చెత్తాచెదారంతో నిండిపోయి పందులు స్వైర విహారం చేస్తున్న నగరపాలక సంస్థ పట్టించుకోకపోవడం బాధాకరమని గోలివాడ చంద్రకళ గారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా వర్షాకాలం రావడంతో చిన్నాచితక పనులు చేసుకుంటున్న పూరి గుడిసెల్లో ఉంటున్న వారికి ప్రభుత్వం అండగా నిలవాల్సి ఉందని వారికి మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు హాస్టల్లో శిథిలావస్థకు చేరుకొని అనేక రకాలుగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాటిని సందర్శించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెల్తమని సుద్దాల అనూరాజ్ అన్నారు. రామగుండం నియోజకవర్గంలో పేద నిరుపేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన అదే విధంగా ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు నిలిచిపోయిన సందర్భంగా వారికి అండగా నిలవాలని స్వచ్ఛంద సంస్థల సమావేశంలో పలు తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు నసీమా, శ్రీదేవి, శిరీష, సుజాత, సరిత, మందల రామ దేవి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్, రాజకీయ వర్గాల్లో హిండెన్‌బర్గ్ నివేదిక ప్రకంపనలు

బిగ్ సూన్ ఇండియా' అంటూ భారత స్టాక్?మార్కెట్ ఇన్వెస్టర్స్‌లో గుబులు రేపిన హిండెన్?బర్గ్.. సంచలన ప్రకటన చేసింది. గతేడాది అదానీ గ్రూప్?పై సంచలన నివేదిక విడుదల చేసి.. ఆ కంపెనీ షేర్లు భారీగా పతనమవడానికి కారణమైన హిండెన్‌బర్గ్.. ఇప్పుడు ఏకంగా సెబీ చీఫ్ మాధబి పురి బచ్‌తో పాటు?ఆమె భర్తపై సంచలన ఆరోపణలు చేసింది. అదానీ గ్రూప్ స్టాక్స్‌ని ఆర్టిఫీషియల్‌గా పెంచేందుకు ఉపయోగించిన మారిషస్?అఫ్?షోర్ ఫండ్స్‌లో మాధబి, ధవల్?బచ్‌కు వాటాలు ఉన్నాయంటూ తాజాగా నివేదిక ఇచ్చింది. అదానీ సోదరుడు వినోద్ అదానీ పెట్టుబడులు పెట్టిన సంస్థల్లో సెబీ చీఫ్ మాధబి పురి, ఆమె భర్త ధవల్ కూడా పెట్టుబడులు పెట్టారని ఆరోపించింది. సెబీ చైర్‌పర్సన్‌గా మాధబి బాధ్యతలు చేపట్టడానికి కొన్నిరోజుల ముందు, అంటే 2017 మార్చి 22న ఆమె భర్త ధవల్ మారిషస్‌ను సంప్రదించినట్లు హిండెన్‌బర్గ్ తాజాగా ఆరోపించింది. గ్లోబల్ డైనమిక్ ఆపర్చునిటీస్ ఫండ్‌లో పెట్టుబడులు పెట్టడానికి ట్రైడెంట్ ట్రస్ట్ అనే మారిషస్ ఫండ్ అడ్మినిస్ట్రేటర్‌ను ధవల్ సంప్రదించినట్లు- హిండెన్‌బర్గ్ ఆరోపించింది. తన భార్య పేరుమీద ఉన్న ఆస్తులను బదలాయించి, వాటికి తానే ఆథరైజ్డ్ పర్సన్‌గా ఉంటానంటూ ధవల్ చెప్పారన్న అంశాన్ని హిండెన్‌బర్గ్ తెరమీదకు తెచ్చింది. మారిషస్ సంస్థలో ధవల్ పెట్టుబడుల నికర విలువ 10 మిలియన్ డాలర్లు, అంటే 83 కోట్ల రూపాయలని హిండెన్‌బర్గ్ చెబుతోంది. అదానీ గ్రూప్‌పై సరిగా విచారణ చేయకపోవడానికి



కూడా ఇదే కారణమంటూ హిండెన్‌బర్గ్ ఆరోపించింది. ఈ ఆరోపణలే ఇప్పుడు ప్రకంపనలు పుట్టిస్తున్నాయి. ఆరోపణల్లో వాస్తవం లేదంటున్న సెబీ చీఫ్ దంపతులు అయితే హిండెన్‌బర్గ్ ఆరోపణలను సెబీ చైర్‌పర్సన్ మాధబి పురి, ఆమె భర్త ధవల్ తోసిపుచ్చారు. ఈ ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదు. అవన్నీ నిరాధారమని ప్రకటన విడుదల చేశారు. తమ జీవితం తెరిచిన పుస్తకమనీ.. ఆర్థిక వ్యవహారాల వివరాలను ఎప్పటికప్పుడు సెబీకి ఇస్తూనే ఉన్నట్టు చెప్పుకొచ్చారు. ఏ సంస్థ కోరినా ఆ వివరాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. తమది పారదర్శక విధానం అంటున్న అదానీ గ్రూప్ హిండెన్‌బర్గ్ లేవనెత్తిన అంశాలతో తమకు సంబంధం లేదని గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ తెలిపింది. సెబీ చీఫ్‌తోనూ, ఆమె భర్తతోనూ తమకు ఎలాంటి వ్యాపారపరమైన సంబంధం లేదని గౌతమ్ అదానీ గ్రూప్ తెలిపారు. నియంత్రణ సంస్థల నిబంధనల ప్రకారం తాము పారదర్శక విధానాలను అవలంబిస్తున్నట్లు అదానీ గ్రూప్ స్పష్టం చేసింది. జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని డిమాండ్ ఇక రాజకీయపక్షాలు సైతం ఈ వివాదంలోకి ఎంటరయ్యాయి. హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ చేత విచారణ జరిపించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. సెబీ వంటి సంస్థల విశ్వసనీయతను కాపాడాలంటే జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాల్సిందేనని కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారి కోరారు. మోదీ రాజీనామా చేయాలని ఆప్ డిమాండ్ ఇక ఆమ్ ఆద్మీ అయితే.. ఏకంగా ప్రధాని మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తోంది. హిండెన్‌బర్గ్ రెండు నివేదికలతో.. సెబీకి, అదానీకి మధ్య లింకులు ఉన్నాయని ఆ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ ఆరోపించారు. హిండెన్‌బర్గ్ ఆరోపణలపై దర్యాప్తు చేయాలని గతంలోనే సుప్రీంకోర్టు ఆదేశిస్తే.. ఈ దర్యాప్తు ఎక్కడికి వెళుతుందో చెప్పలేమని సెబీ అనడాన్ని ఆమ్‌ఆద్మీ ఎంపీ సంజయ్‌సింగ్ తప్పుబట్టారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను బీజేపీ గట్టిగానే తిప్పికొడుతోంది. దేశంలో ఆర్థిక ఆత్మనిర్భరత కోసం తాము పనిచేస్తుంటే, ఆర్థిక అరాచకం ప్రబలడానికి కాంగ్రెస్, ఇతర విపక్షాలు కుట్రలు చేస్తున్నాయని బీజేపీ మండిపడింది. దేశ ఆర్థిక సంస్థలపై దాడులు చేస్తున్న ఈ పార్టీలకు, విదేశీ సంస్థలతో ఎలాంటి సంబంధం ఉందో చెప్పాలని బీజేపీ ఎంపీ సుధాంశు త్రివేది డిమాండ్ చేశారు.

# తుంగభద్ర గేటు ప్రమాదానికి కారణాలేంటి? రిపేర్ చేయడానికి ఎంత సమయం?



తుంగభద్ర డ్యామ్ 19వ గేటు కొట్టుకుపోయిన ఘటనపై కర్నాటక ప్రభుత్వం అప్రమత్తమైంది. దీనిపై అత్యవసర సమావేశం నిర్వహించిన రాష్ట్ర ఉన్నతాధికారులు.. డ్యామ్ దగ్గర పరిస్థితిని అంచనా వేసేందుకు నిపుణుల బృందాన్ని పంపించింది. డ్యామ్ దగ్గరకు చేరుకున్న నిపుణుల బృందం.. గేటు కొట్టుకుపోవడానికి కారణాలపై ఆరా తీశారు. ఏ రకంగా పునరుద్ధరించాలనే అంశంపై కసరత్తు చేస్తున్నారు. స్టాప్‌లాక్ ఎలిమెంట్స్ ద్వారా నీటి వృధాను అరికట్టవచ్చా లేదా అనే అంశంపై చర్చిస్తున్నారు. దీనిపై వీలైనంత త్వరగా ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నారు. ఈ ఘటనలో అధికారుల నిర్లక్ష్యం ఉందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే వరద రాకముందే గేట్లు తనిఖీ చేశామంటున్న అధికారులు.. పటిష్టంగా ఉన్నట్లు ప్రభుత్వానికి నివేదిక అందించామంటున్నారు. గేట్లపై ఒత్తిడి పెరగడంతో గేటు కొట్టుకుపోయి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. డ్యామ్ కింద కర్నాటకలో 9 లక్షల 26 వేల ఎకరాలు, ఆంధ్రా, తెలంగాణలో మరో మూడు లక్షల 40 వేలు కలిపి మొత్తం 12 లక్షల 60 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. డ్యాంను పరిశీలించిన కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్.. మూడు రాష్ట్రాల ప్రజలను అప్రమత్తం చేశారు. వీలైనంత త్వరగా గేట్‌ను రిపేర్ చేస్తామన్న డీకే.. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాయలసీమ రైతులకు తుంగభద్ర డ్యామ్ జీవనాధారం. అనంతపురం, కర్నూలు జిల్లాలకు గుండెకాయలాంటిది. దీన్ని నమ్ముకొని రైతులు లక్షలాది ఎకరాల్లో మిర్చి సాగుచేశారు. డ్యామ్ గేట్ కొట్టుకుపోయిన ఘటనపై ఏపీ సీఎం చంద్రాబాబు ఆరా తీశారు. డ్యామ్ బోర్డుకు అవసరమైన సాయం అందించారని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. తుంగభద్ర డ్యామ్.. పూర్తి సామర్థ్యం 105 టీఎంసీలు. పూర్తి స్థాయిలో నిండి నిండుకుండలా మారింది. తాజా నిల్వలను అంచనా వేస్తే 65 నుంచి 70 టీఎంసీల నీటిని ఖాళీ చేయాల్సిన అవసరం ఉందంటున్నారు అధికారులు. 32 గేట్ల నుంచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. స్పిల్‌వేకి దిగువకు వాటర్ లెవల్ తగ్గితేనే 19వ క్రస్ట్‌గేట్ రిపేర్ సాధ్యమని చెబుతున్నారు. అందుకే డ్యామ్‌లో నీటిమట్టాన్ని 20 అడుగులకు తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు. 69 ఏళ్ల తుంగభద్ర డ్యామ్ చరిత్రలో మొదటిసారి ప్రమాదం జరిగింది. ఇంత పెద్ద ప్రాజెక్ట్‌కు స్టాప్ లాక్స్ పెట్టకపోవడంపై నిపుణులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. వర్టికల్ గేట్లు కావడంతో నీటిని ఆపడం కష్టమని చెప్తున్నారు. ఒకవేళ స్టాప్ లాక్స్ అమర్చాలంటే వారం రోజుల టైమ్ పడుతుంది.

# రూ. 850 కోట్ల ఖరీదైన 50 గ్రాముల రాయి స్మగ్లింగ్.. ముగ్గురు అరెస్ట్!




**పట్నా, (ది క్రైమ్ న్యూస్):** గుట్టుచప్పుడు కాకుండా అత్యంత విలువైన కాలిఫోర్నియం రాయిని స్మగ్లింగ్ చేస్తున్న ముఠాను బీహార్ పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు. వారి నుంచి 50 గ్రాముల కాలిఫోర్నియంను స్వాధీనం చేసుకున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో దీని విలువ దాదాపు రూ.850 కోట్లు ఉంటుందని అంచనా. ఇంతటి విలువైన రేడియోధార్మిక పదార్థం కాలిఫోర్నియంను ముగ్గురు స్మగ్లర్లు గోపాల్‌గంజ్ పోలీసులు అరెస్టు చేసినట్లు గోపాల్‌గంజ్ ఎస్పీ స్వర్ణ్ ప్రభాత్ శుక్రవారం తెలిపారు. ఒక్కో గ్రాము విలువ రూ.17 కోట్లు పలుకుతుందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అత్యం విలువైన వస్తువు అక్రమ రవాణా చేస్తున్నట్లు పక్కా సమాచారం అందింది. ఆ మేరకు జిల్లా ఇన్వెస్టిగేషన్ యూనిట్ స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్-7, స్పెషల్ టాస్క్ ఫోర్స్ తో సహా వివిధ ప్రత్యేక విభాగాలు సంయుక్తంగా రంగంలోకి దిగాయి. కుచయ్‌కోట్ పోలీస్ స్టేషన్‌కు చెందిన స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో స్పెషల్ టీం బీహార్-ఉత్తరప్రదేశ్-బల్తారీ సరిహద్దులో మోహరించాయి. ఇదే మార్గంలో గురువారం సాయంత్రం మోటార్‌బైక్ మీద వస్తున్న ఇద్దరిని తనిఖీ చేయగా కాలిఫోర్నియం దొరికింది. వారి నుంచి నాలుగు మొబైల్ ఫోన్‌లు, 50 గ్రాముల కాలిఫోర్నియం స్వాధీనం చేసుకున్నాం. స్మగ్లర్లు చాలా నెలలుగా విలువైన వస్తువును విక్రయించడానికి ప్రయత్నిస్తున్నట్లు సమాచారం అందింది' అని ప్రభాత్ తెలిపారు. దీనిపై అణు ఇంధన శాఖకు కూడా సమాచారం ఇచ్చామన్నారు. ఈ కేసులో అరెస్టైన నిందితులను ఉత్తరప్రదేశ్‌లోని ఖుషినగర్ జిల్లా తమ్‌కుహి రాజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పర్సౌని బుజుర్గ్ గ్రామానికి చెందిన ఛోటే లాల్ ప్రసాద్ (40), గోపాల్‌గంజ్‌లోని నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కౌశల్య చౌక్, వార్డు నంబర్ 22లో నివాసం ఉంటున్న చందన్ గుప్తా (40), గోపాల్‌గంజ్‌లోని కుషహర్ మఠియా నివాసి చందన్ రామ్‌గా పోలీసులు గుర్తించారు. నిజానికి కాలిఫోర్నియం అత్యంత అరుదైన రేడియోధార్మిక పదార్థం. ఇది సహజసిద్ధంగా లభించే పదార్థం కాదు. ప్రయోగశాలల్లో హెచ్చు పీడనంతో కూడిన ఐసోటోప్ రియాక్టర్లలో దీనిని తయారు చేస్తారు. దీన్ని తయారు చేయగల సామర్థ్యమున్న అణు రియాక్టర్లు రెండే ఉన్నాయి. అందులో ఒకటి అమెరికాలో, రెండోది రష్యాలో ఉంది. 1950లో దీన్ని తొలిసారిగా తయారు చేశారు. ఈ రేడియో ధార్మిక పదార్థాన్ని భూగర్భంలో బంగారు, వెండి నిల్వల అన్వేషణతోపాటు చమురు, నీటి పొరలను గుర్తించేందుకు వినియోగిస్తారు.

# బెండకాయలో ఉన్న ఆరోగ్య ప్రయోజనాలు తెలుసా..?

# ఖాళీ కడుపుతో ఇలా వాడితే బోలెడు లాభాలు..



బెండకాయ చాలా మందికి ఇష్టమైన కూరగాయ. దీంతో ఎన్నో రకాల వంటకాలు తయారుచేస్తాం. బెండకాయ ఫ్రై, బెండకాయ మసాలా, కర్రీ, చారు ఇలా ఎన్నో వంటకాలు. అయితే, రోజూ ఖాళీ కడుపుతో బెండకాయ నీళ్లు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. బెండాకాయను రాత్రంతా నీళ్లలో నానబెట్టి మర్నాడు ఉదయం ఈ నీటిని తాగాలని చెబుతున్నారు. బెండకాయ నీటి కోసం ముందుగా లేత బెండకాయలను నాలుగు తీసుకుని శుభ్రంగా వాష్ చేసుకోవాలి. ఆ తర్వాత వాటిని నిలువునా, అడ్డంగా ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఒక బౌల్‌లో డ్రింకింగ్ వాటర్ పోసి అందులో కట్ చేసుకున్న బెండకాయ ముక్కలు వేయాలి. రాత్రంతా అవి నీటిలో బాగా నానిపోతాయి. ఆ మర్నాడు బెండకాయ నీటిని వడకట్టి నీటిని తాగండి. ఇక దీంతో కలిగే లాభాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు.. బెండకాయలో ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, ఫైబర్, మాంగనీస్, విటమిన్ సి కలిగి



ఉంటాయని చెప్పారు. ఇందులో విటమిన్ బి, సి, ఫోలిక్ యాసిడ్, ఫైబర్ పుష్కలంగా ఉన్నాయి. ఇది ఆకలిని తగ్గిస్తుంది. తద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అలాగే, ఫెన్నెల్ వాటర్ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడానికి, జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది. బెండకాయలో మాంగనీస్ ఉంటుంది. ఇది జీవక్రియ, రక్తంలో చక్కెర నియంత్రణకు కీలకమైన ఖనిజం. బెండకాయలో కరిగే, కరగని ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. రక్తంలో చక్కెరను నియంత్రించడంలో ఇది ప్రభావవంతంగా ఉంటుంది. ఇది శరీరం నుండి కార్బోహైడ్రేట్ల శోషణను నెమ్మదిస్తుంది. జీర్ణక్రియను ఆలస్యం చేస్తుంది. బెండకాయలో విటమిన్ ఎ, సి మరియు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది రక్తాన్ని శుద్ధి చేయడంతోపాటు టాక్సిన్స్‌ను బయటకు పంపుతుంది. ఇది చర్మం వృద్ధాప్య ప్రక్రియను ఆలస్యం చేయడంలో, మచ్చలు ఇతర చర్మ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. బెండకాయలో ఫైబర్, ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, కాల్షియం, ఫాస్పరస్ పుష్కలంగా లభిస్తాయి. ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, సోడియం, కాపర్ వంటి పోషకాలు ఉన్నాయి. బెండకాయ రోగనిరోధక వ్యవస్థపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. బెండకాయలో ఫ్లేవనాయిడ్స్, పాలీఫెనాల్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు అధికం. కళ్లకు , ఎముకలకు బెండకాయ చాలా మంచిది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు బెండకాయ చాలా మంచిది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో బెండకాయ నానబెట్టిన నీటిని తాగితే రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బెండకాయలో క్యాన్సర్ నిరోధక గుణాలు ఉన్నాయి. పేగు క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుచడంలో బెండకాయ సహాయపడుతుంది. బరువు తగ్గడానికి, రక్తపోటు నియంత్రణలో బెండకాయ సహాయపడుతుంది. బెండకాయను ఉడికించేటప్పుడు నూనె తక్కువ వాడితే ఆరోగ్యానికి మంచిది.

# ఆరు గంటల కంటే తక్కువగా నిద్రపోతున్నారా.. అయితే మీ బాడీ ఇక షెడ్డుకే, లేటెస్ట్ సర్వేలో షాకింగ్ నిజాలు

నిద్ర లేమి చాలా మందికి జీవితంలో ఒక భాగమైపోయింది. డిజిటల్ క్రియేటర్స్ అవార్డ్‌లో ఇటీవల జరిగిన ఇంటరాక్షన్ సందర్భంగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కూడా మనిషి నిద్ర ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. చాలామంది తమ నిద్ర దినచర్యకు సంబంధించి క్రమశిక్షణతో లేరని నొక్కి చెప్పాడు. ప్రపంచ నిద్ర దినోత్సవం సందర్భంగా లోకల్ సర్కిల్స్ నిర్వహించిన తాజా సర్వేలో గత రెండేళ్లలో, రోజుకు 7 గంటలు కూడా నిరంతరాయంగా నిద్రపోవడంలో అనేక మంది పౌరులు సమస్యలు ఎదుర్కొంటున్నారని వెల్లడించింది. సర్వే ప్రకారం, 61 శాతం మంది భారతీయులు గత 12 నెలల్లో రాత్రిపూట 6 గంటల కంటే తక్కువ నిరంతరాయంగా నిద్రపోగా, 38 శాతం మంది రాత్రిపూట 4 నుండి 6 గంటల నిరంతరాయ నిద్రను పొందుతున్నారు. వారిలో దాదాపు 23 శాతం మంది పౌరులు 4 గంటల వరకు నిద్రపోవడం లేదట. అయితే 50 శాతం మంది ప్రజలు రోజుకు 6 గంటల కంటే తక్కువ నిద్రపోతున్నారట. సర్వేలో అత్యంత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, ఇంతకు ముందు నిర్వహించిన సర్వేలతో పోల్చినప్పుడు, ప్రతిరోజూ 6 గంటల కంటే తక్కువ నిద్రపోయే భారతీయ పౌరుల శాతం 2022లో 50 శాతం నుండి 2023లో 55 శాతానికి పెరిగింది. 2024లో నిద్ర లేమి ఫిర్యాదులతో ప్రతివాదులు 61 శాతానికి నిరంతరంగా పెరుగుతున్నారని సర్వే పేర్కొంది. 72 శాతం మంది ప్రతివాదులు నిద్రలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సార్లు వాష్‌రూమ్‌ని ఉపయోగించడం కోసం మేల్కొంటారని చెప్పారు. అంతరాయం లేని నిద్ర వెనుక మానసిక ఆరోగ్య సమస్యల నుండి శారీరక ఆరోగ్య సమస్యల వరకు ఉండవచ్చు. ఇక దాదాపు 72 శాతం మంది తమ నిద్రలో ఒకసారి లేదా అంతకంటే ఎక్కువ సార్లు వాష్‌రూమ్‌ని ఉపయోగించారు. సర్వేలో దాదాపు 43 శాతం మంది వ్యక్తులు నిద్రపోవడానికి చాలా సమయం తీసుకుంటున్నారని, ఇక ఉదయాన్నే ఇంటి కార్యకలాపాలకు దూరంగా ఉంటారని చెప్పారు. -19 మహమ్మారి సమయంలో వారి నిద్ర నాణ్యత క్షీణించిందని సర్వేలో



పాల్గొన్న 26 శాతం మంది వ్యక్తులు గుర్తించారు. యోగ, ధ్యానం నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మంచి నిద్ర కోసం కొన్ని చిట్కాలు రోజూ నడవడం, గంటపాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల నిద్ర మెరుగుపడుతుంది. ఆరోగ్యంగా తినండి లేదా తేలికపాటి రాత్రి భోజనం చేయండి. రాత్రి భోజనం, నిద్రవేళ మధ్య 3 గంటల గ్యాప్ ఉంచండి. నిద్రకు 3 గంటల ముందు టీ లేదా కాఫీకి దూరంగా ఉండండి. మంచి నిద్ర కోసం మీరు పుస్తకాన్ని చదవవచ్చు. ధ్యానం చేయవచ్చు

## ఈ సూపర్ ఫుడ్స్‌తో మెరిసే చర్మం సొంతం



కాంతులీనే చర్మం కోసం పలువురు రకరకాల చర్మ సంరక్షణ ఉత్పత్తులను వాడుతూ ప్రయోగాలు చేస్తుంటారు. చర్మ సౌందర్యాన్ని సహజ సిద్ధంగా పెంపొందించి చర్మ నిగారింపులో కీలకంగా పనిచేసే ఆహార పదార్థాలను మాత్రం నిర్లక్ష్యం చేస్తుంటారు. యూఎస్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ 2020 పరిశోధనా కథనంలో ప్రస్తావించిన వివరాల ప్రకారం పోషకాహారానికి చర్మ ఆరోగ్యంతో సంబంధం ఉందని వెల్లడైంది. దెబ్బతిన్న చర్మాన్ని పోషకాహారం, మన ఆహారపు అలవాట్లతో చక్కదిద్దవచ్చని పోషకాహార నిపుణులతో పాటు డెర్మటాలజిస్టులూ చెబుతున్నారు. మీ చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలంటే ఐదు భారతీయ సూపర్ ఫుడ్స్‌ను ఎంచుకోవాలని ఎండీ, డెర్మటాలజిస్ట్ డాక్టర్ జుష్య భాటియా సరిన్ ఇన్‌స్టాగ్రాంలో షేర్ చేశారు. నట్స్ నుంచి కూరగాయాలు, మసాలా దినుసులు, తృణధాన్యాల వంటివి వివిధ రెసిపీల్లో వాడితే చర్మ సంరక్షణ, చర్మ ఆరోగ్యం మెరుగవుతుందని చెబుతున్నారు. టమాటాలు చర్మ సౌందర్యానికి అద్భుతంగా పనిచేస్తాయని ఆమె చెబుతున్నారు. ఇందులో ఉండే లైకోపీన్ అనే యాంటీ ఏజింగ్, యాంటీఆక్సిడెంట్స్ చర్మానికి మేలు చేస్తాయి. టమాటా సూప్స్, టమాటా కర్రీ వంటి వండిన టమాటా డిష్‌లను అధికంగా తీసుకోవాలని ఇన్‌స్టాగ్రాం రీల్‌లో ఆమె వివరించారు. ఇంకా రెడ్ క్యారెట్స్, వాటర్ మెలన్స్, పపాయాల వంటివి కూడా చర్మ సంరక్షణకు ఉపయోగపడతాయని తెలిపారు. ఇక చర్మ ఆరోగ్యానికి మేలు చేసే ఐదు ఆహార పదార్థాలను పరిశీలిస్తే..

## ఆలివ్ షాట్స్.. ఇప్పుడిదే సరికొత్త ట్రెండ్

షాట్స్ అంటే మద్యానికి సంబంధించిన గ్లాసులే గుర్తుకొస్తాయి. కానీ ఇప్పుడో సరికొత్త ట్రెండ్ మొదలైంది. అదే ఆలివ్ ఆయిల్ షాట్స్! ఓ రెండు టేబుల్ స్పూన్ల ఆలివ్ నూనెను గుటుక్కున మింగేయడమే. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. సాక్షాత్తు కర్దాషిన్, జెన్నిఫర్ లోపెజ్ మద్దతిస్తున్న ట్రెండ్. జెన్నిఫర్‌కు ఆలివ్ ఆయిల్ మీద ఎంత నమ్మకం అంటే తన తరగని అందానికి రహస్యం బొటిక్స్, సర్జరీలు కాదు, ఆలివ్ ఆయిల్ సేవనమే అని చెబుతారు. నిజంగానే ఆలివ్ ఆయిల్‌తో చాలా ఉపయోగాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే పాలిఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్స్ చర్మ సంరక్షణకు దోహదం చేస్తాయట. గుండె నుంచి కాలేయం వరకు శరీరంలోని అన్ని అవయవాలకూ ఆలివ్ ఆయిల్ మేలు చేస్తుందనేది నిపుణుల మాట. భోజనానికీ భోజనానికీ మధ్య విరామంలో ఆలివ్ షాట్స్ తీసుకుంటే మంచిదని సూచిస్తున్నారు. దీనికోసం ఎలాంటి రసాయనాలూ కలవని వర్జిన్ ఆలివ్ ఆయిల్‌ని రెండు చెంచాలు వాడాలి. అయితే, ఇలా చేయడం అందరి శరీరాలకు పడకపోవచ్చునీ, వైద్యులను సంప్రదించిన తర్వాతే ఆలివ్ షాట్స్ తీసుకోవాలనీ నిపుణులు సూచిస్తున్నారు.

## మౌత్‌వాష్ వాడటం మంచిదేనా.. నోటిలో పుండ్లు ఉంటే వాడొచ్చా ?




మౌత్‌వాష్‌ను ఒకప్పుడు విలాసంగా భావించేవారు. ఇప్పుడలా కాదు. నలుగురిలో మాట్లాడే టప్పుడు అసౌకర్యంగా ఉండకూడదన్నా, నోరు తాజాగా అనిపించాలన్నా.. మౌత్‌వాష్ వాడేస్తున్నారు. ఫ్లోరైడ్ జోడించిన మౌత్‌వాష్ వల్ల పళ్లకు బలమనీ, ఆల్కహాల్ కలవని మౌత్‌వాష్ వల్ల దుష్ఫలితాలు తగ్గుతాయనీ, అలోవెరా లాంటి సహజ పదార్థాలు జోడించిన మౌత్‌వాష్ మరింత ప్రయోజనకరమని నిపుణులు చెబుతున్నారు. ఇంకా బ్యాక్టీరియాను అరికట్టి, పంటి ఎనామిల్‌ను కాపాడటంలో ఫ్లోరైడ్ కలిగిన మౌత్‌వాష్‌లు సాయపడతాయి. హానికర సూక్ష్మక్రిములను అడ్డుకుని.. చిగుళ్లు గట్టిగా ఉండేలా, వాపులాంటి సమస్యలు రాకుండా చూసుకుంటాయి. పంటి మీద మరకల్ని పోగొట్టి, మెరిసేలా చేస్తాయి. శ్వాసలో దుర్వాసన హరించి, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి. నోటిలో ఏర్పడే పుండ్లను తగ్గించడంలోనూ కీలకపాత్ర పోషిస్తాయి. అయితే ఏ మౌత్‌వాష్ వాడాలి అనే విషయాన్ని దంతవైద్యుడిని సంప్రదించిన తర్వాతే నిర్ణయించుకోవాలని సూచిస్తున్నారు ఆరోగ్యనిపుణులు.

# గుడ్డు- పాలు..ఇందులో ఆరోగ్యానికి ఏది ఎక్కువ ప్రయోజనకరం!



గుడ్డు, పాలు రెండూ ఎక్కువ పరిమాణంలో తీసుకుంటారు. అయితే ఎప్పుడూ చర్చకు వచ్చే ప్రశ్న ఒకటుంది. అదేంటంటే రెండు గుడ్లు లేదా పాలల్లో ఏది ఎక్కువ ప్రయోజనకరం. ఈ రెండింటిలోనూ శరీరానికి మేలు చేసే పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. గుడ్లు, పాలు రెండింటిలో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. కండరాల పెరుగుదలను మెరుగుపరచాలనుకునే వ్యక్తులు గుడ్లు, పాలు తీసుకోవడం మంచిది. రెండింటిలో విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. అయితే మరింత ప్రయోజనకరమైనది ఏమిటో తెలుసుకుందాం. ఒక గుడ్డులో ఎలాంటి పోషకాలు ఉంటాయి? హెల్త్‌లైన్ నివేదికల ప్రకారం, ఒక ఉడికించిన గుడ్డు (1 గుడ్డు)లో 6.3 గ్రాముల ప్రోటీన్, 77 కేలరీలు, 5.3 గ్రాముల మొత్తం కొవ్వు, 212 మిల్లీగ్రాముల కొలెస్ట్రాల్, 0.6 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 25 మిల్లీగ్రాముల కాల్షియంతో పాటు విటమిన్ విటమిన్ 2, విటమిన్ 12, విటమిన్ బి5, ఫాస్పరస్, సెలీనియం వంటి అనేక పోషకాలు కూడా ఉన్నాయి. ఇంకో విషయం ఏంటంటే ఇది కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది. అయితే ఇది రక్త కొలెస్ట్రాల్‌పై తక్కువ ప్రభావాన్ని చూపుతుంది. అలాగే గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచదు. అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారు గుడ్లు తీసుకునే ముందు వారి వైద్యుడిని లేదా డైటీషియన్‌ను సంప్రదించాలి. ఒక కప్పు పాలలో ఎలాంటి పోషకాలు ఒక కప్పు పాలలో అంటే 250 గ్రాముల పాలు. 8.14 గ్రాముల అధిక నాణ్యత గల ప్రోటీన్, 152 కేలరీలు, 12 గ్రాముల పిండి పదార్థాలు, 12 గ్రాముల చక్కెర, 8 గ్రాముల కొవ్వు, 250 మిల్లీగ్రాముల కాల్షియం, విటమిన్ 12, రిబోఫ్లావిన్, ఫాస్పరస్, అనేక ఇతర పోషకాలు ఉన్నాయి. పాలలో 88 శాతం నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. పాలలో కొంత వెయ్ ప్రొటీన్ కూడా ఉంటుంది. ప్రోటీన్‌తో పాటు, పాలు కాల్షియం అద్భుతమైన మూలంగా పరిగణించబడుతుంది. ముఖ్యంగా పాల నుండి లభించే కాల్షియం శరీరం సులభంగా గ్రహించబడుతుంది. రెండింటిలో ఏది ఎక్కువ ప్రయోజనకరం? ఇప్పుడు మనం పాలు, గుడ్లను పోల్చినట్లయితే రెండింటిలో మంచి మొత్తంలో ప్రోటీన్లు ఉంటాయి. కానీ పాలలో గుడ్లు కంటే ఎక్కువ కాల్షియం ఉంటుంది. గుడ్లలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది. కానీ పాలలో ఉండదు. రెండూ చాలా ఎక్కువ కేలరీలు కలిగి ఉండవు. తినడానికి సురక్షితంగా పరిగణించబడతాయి. కానీ మీరు శాఖాహారులైతే పాలను సమృద్ధిగా తీసుకోండి. కానీ గుడ్లు తింటే వారానికి 4 నుంచి 5 గుడ్లు తినొచ్చు. మరోవైపు మీరు ప్రతిరోజూ పాలు తాగవచ్చు. ఎందుకంటే ప్రతిరోజూ పాలు తాగడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ రావు.

## మందుబాబులు ఇది మీకు తెలుసా..! ఆల్కహాల్.. మెదడుపై ఎంతసేపట్లో ఎఫెక్ట్ చూపుతుంది..?






సాధారణంగా చాలామంది మానసిక ఉల్లాసం కోసం మద్యం సేవిస్తుంటారు. మద్యం అలవాటు, ఆల్కహాల్ తాగడం అనేది కొందరికి హాబీ, కొందరికి అలవాటు. మద్యానికి అలవాటు పడిన చాలా మంది దానికి బానిసలయ్యారు. ఇప్పుడు చాలా పార్టీలలో ఆల్కహాల్ ప్రత్యేక విందుగా, స్టేటస్ సింబల్‌గా ఏర్పాటు చేస్తున్నారు. మద్యం అలవాటుతో మెదడు ఉత్తేజితమవుతుంది. ఆల్కహాల్ తాగిన వెంటనే శరీరంలో ఉత్సాహం పెరుగుతుంది. అయితే మద్యం మెదడుపై ప్రభావం చూపడానికి ఎంత సమయం పడుతుందో తెలుసా? మద్యానికి సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలు ఇక్కడ తెలుసుకుందాం.. మద్యం సేవించిన తర్వాత ఎంతకాలం అది మెదడుపై ప్రభావం చూపుతుందనే విషయంపై అధ్యయనం చేసిన పరిశోధకులు పలు విషయాలను వెల్లడించారు. ఒక పరిశోధన ప్రకారం, మద్యం తాగిన 6 నిమిషాల తర్వాత మెదడుపై ప్రభావం చూపుతుందని తేల్చారు. అప్పుడు శరీరంలో ఉత్పత్తయ్యే డోపమైన్, ఎండార్ఫిన్ లాంటి హార్మోన్లు మెదడును తాత్కాలికంగా ఉత్తేజపరుస్తాయి. అలాంటి ఆల్కహాల్ ఎఫెక్ట్ ప్రభావం పురుషులు, స్త్రీలపై సమానంగా ఉంటుందా అనే విషయానికి వస్తే.. మద్యం మత్తు పురుషులు, స్త్రీలను భిన్నంగా ప్రభావితం చేస్తుందని చెప్పారు. ప్రపంచంలోనే బలమైన బీర్‌లో ఆల్కహాల్ ఎంత శాతం ఉందనే దానిపై కూడా పరిశోధకులు విశ్లేషించారు. ప్రపంచంలోనే అత్యంత బలమైన బీర్‌లో 67.5 శాతం ఆల్కహాల్ ఉంటుందని వెల్లడించారు. ఇకపోతే, కొందరు మహిళలకు మద్యం అలవాటు ఉంటుంది. అలాంటి వారు గర్భధారణ సమయంలో మద్యపానం చేయటం వల్ల పుట్టబోయే శిశువుపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే విషయంపై కూడా పరిశోధకలు విశ్లేషించారు..గర్భధారణ సమయంలో మద్యం సేవించడం వల్ల బిడ్డకు 428 రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని గుర్తించారు. అలాగే, మద్యం మత్తు ఎప్పుడు గరిష్ట స్థాయికి చేరుకుంటుందనే విషయాన్ని వారు వెల్లడించారు. ఖాళీ కడుపుతో ఆల్కహాల్ తాగడం వల్ల ఎక్కువ మత్తు వస్తుందని చెప్పారు. అయితే ఆహారంతో పాటు ఆల్కహాల్ తీసుకోవడం వల్ల మత్తుకు ఎక్కేందుకు ఆలస్యం అవుతుందని చెప్పారు. అంతేకాదు..ఆల్కహాల్ తాగడం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందా..? అనే విషయంపై కూడా పరిశోదించగా, ఆల్కహాల్ తీసుకున్న తర్వాత శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందని చాలా మంది అనుకుంటారు. కానీ అలా జరగదు. నిజానికి శరీర ఉష్ణోగ్రత తగ్గుతోందని గుర్తించారు. మద్యం అతిగా తాగటం వల్ల మెదడులో క్రియాశీలత తగ్గిపోతుంది. నాడులు దెబ్బతింటాయి. గుండె కొట్టుకునే వేగం తగ్గుతుంది. శ్వాస క్రియ కూడా నెమ్మదిస్తుంది. అది కొన్నిసార్లు మరణానికి కూడా దారితీయవచ్చునని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే, అత్యధికంగా బీరు తాగిన రికార్డుకెక్కిన వ్యక్తి కూడా ఒకరు ఉన్నారని పరిశోధకులు వెల్లడించారు. అతను రెజ్లర్ ఆంద్రీ ది జెయింట్ అత్యధికంగా బీర్ తాగిన రికార్డును సొంతం చేసుకున్నాడు. కానీ, ఆల్కహాల్ ప్రభావం వివిధ దశలుగా ఉంటుంది. ఆఖరి దశ మరణం. మద్యం ఎంత ఎక్కువగా తీసుకుంటే దుష్ప్రభావాల తీవ్రత అంతగా పెరుగుతుంది. గణాంకాల ప్రకారం, మద్యం సేవించడం వల్ల ప్రతి సెకనుకు ఒకరు మరణిస్తున్నారని చెప్పారు. ఇకపోతే, మద్యం సేవించడం వల్ల కొన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయని చెప్పారు. మానవులు జీవించడానికి 13 ఖనిజాలు అవసరం, ఈ ఖనిజాలన్నీ ఆల్కహాల్‌లో ఉంటాయని పరిశోధకులు చెబుతున్నారు.

# టాప్-అప్ లోన్ అంటే ఏమిటి?

## ఎలాంటి ప్రాసెస్ లేకుండానే బ్యాంకు నుంచి రుణం

ఈ రోజుల్లో నగరాల నుండి గ్రామాల వరకు ప్రజలు తమ సొంటింటి కలను నెరవేర్చుకునేందుకు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుంటారు. ఇల్లు కొన్న తర్వాత దాని నిర్వహణ, ఇతర అవసరాలకు తక్కువ డబ్బు ఉండటం సమస్య తలెత్తుతుంది. అలాంటి సమయాల్లో ఒక వ్యక్తి మొదట స్నేహితులు, బంధువుల నుండి డబ్బు తీసుకునేందుకు ప్రయత్నిస్తాడు. అది కుదరకపోతే ఒకరు బ్యాంకులో పర్సనల్ లోన్ కోసం అప్లై చేస్తారు. అయితే పర్సనల్ లోన్ ప్రతికూలత ఏమిటంటే, దానిపై ఎక్కువ వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. మీరు వ్యక్తిగత రుణం కోసం దరఖాస్తు చేయకుండా బ్యాంకు నుండి రుణం తీసుకోవచ్చు. దానిపై మీరు తక్కువ వడ్డీని కూడా చెల్లిస్తారు. ఆ ఎంపికను టాప్-అప్ లోన్ అంటారు. ఇది గృహ రుణంపై ఇచ్చిన అదనపు రుణం. టాప్-అప్ లోన్ అంటే ఏమిటి? అదనపు నిధుల కోసం మీ అవసరాన్ని తీర్చడానికి మీరు హోమ్ లోన్ కూడా తీసుకోవచ్చు. మీరు గత 12 నెలవారీ వాయిదాలను సకాలంలో చెల్లించినట్లయితే, మీరు సులభంగా టాప్ అప్ లోన్ పొందవచ్చు. మీరు ఎంత టాప్-అప్ లోన్




పొందుతారు అనేది మీరు ఇప్పటివరకు చెల్లించిన మొత్తంపై ఆధారపడి ఉంటుంది. మీరు హోమ్ లోన్ మొత్తంలో 10% టాప్-అప్‌గా తీసుకోవచ్చు. 24 ఈఎంఐల తర్వాత 20% మొత్తాన్ని టాప్-అప్ లోన్‌గా తీసుకోవచ్చు. అంటే మీరు రూ. 30 లక్షల రుణం తీసుకున్నట్లయితే, మీరు 1 సంవత్సరం తర్వాత రూ. 5 లక్షల టాప్-అప్ లోన్ కోసం సులభంగా దరఖాస్తు చేసుకోవచ్చు. కొన్ని బ్యాంకులు ఒక వ్యక్తి క్రెడిట్ చరిత్ర, జీతం స్లిప్ ఆధారంగా స్వల్పకాలిక రుణాలను అందిస్తాయి. ఈ విషయాలపై శ్రద్ధ వహించాలి మీరు మీ హోమ్ లోన్ టాప్ అప్ చేయవచ్చు. ఈ రుణాన్ని 30 సంవత్సరాల కాలవ్యవధికి కూడా తీసుకోవచ్చు. సాధారణంగా హోమ్ లోన్ రీపేమెంట్ ప్యాటర్న్‌ని చూసిన తర్వాత బ్యాంకులు మీకు టాప్-అప్ లోన్ ఇస్తాయి. వడ్డీ రేటు లెక్కింపు రుణగ్రహీత క్రెడిట్ చరిత్రపై ఆధారపడి ఉంటుంది. ఇతర రుణాల మాదిరిగానే టాప్ అప్ లోన్ వాయిదాలు కూడా చెల్లింపులు ఉంటాయి. హోమ్ లోన్‌పై టాప్-అప్ తీసుకునే ప్రక్రియ హోమ్ లోన్ మాదిరిగానే ఉంటుంది. దీని కోసం మీకు ఆస్తి పత్రాలు, శాశ్వత చిరునామా, గుర్తింపు కార్డు, ఆదాయ ధృవీకరణ పత్రం అవసరం. ఈ డబ్బును ఇక్కడ ఉపయోగించవచ్చా? టాప్-అప్ లోన్‌పై వడ్డీ రేటు పర్సనల్ లోన్ కంటే తక్కువగా ఉంటుంది. అందుకే మీరు దానిపై భారం పడాల్సిన అవసరం లేదు. ఈ రుణం నుండి డబ్బు వినియోగంపై ఎటువంటి పరిమితి లేదు. మీరు వ్యాపారం, ఆస్తి కొనుగోలు, పిల్లల వివాహం లేదా వారి విద్యతో సహా ఏదైనా ప్రయోజనం కోసం దీనిని ఉపయోగించవచ్చు. టాప్ అప్ లోన్ కోసం అదనపు పూచీకత్తు అవసరం లేదు. టాప్ అప్ లోన్ ప్రాసెస్ చాలా వేగంగా ఉంటుంది. కాబట్టి మీరు దరఖాస్తు చేసిన కొద్ది సమయంలోనే దాన్ని పొందవచ్చు.

# ప్రభుత్వం సంచలన నిర్ణయం..


## 18 లక్షల మొబైల్ నంబర్లు రద్దయ్యే అవకాశం..ఎందుకో తెలుసా?

సైబర్ నేరాల వంటి ఆన్‌లైన్ మోసాలను అరికట్టేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. అందులో భాగంగా 18 లక్షల మొబైల్ కనెక్షన్లను టెలికాం కంపెనీలు డిస్‌కనెక్ట్ చేసే అవకాశం ఉంది. మొబైల్ కనెక్షన్లను దుర్వినియోగం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్న అనేక ఉదంతాలు విచారణలో వెలుగులోకి వచ్చాయి. ఎకనామిక్ టైమ్స్ వార్తాపత్రికలోని ఒక నివేదిక ప్రకారం, దుర్వినియోగం అయ్యే మొబైల్ కనెక్షన్‌లను రద్దు చేయాలని టెలికాం ఆపరేటర్లను ప్రభుత్వం ఆదేశించింది. 'సమగ్ర విచారణలో ఒకే హ్యాండ్‌సెట్‌లో వేల సంఖ్యలో మొబైల్ కనెక్షన్‌లు ఉపయోగించిన అనేక ఉదంతాలు వెలుగులోకి వచ్చాయని ఒక అధికారి ఈ నివేదికలో తెలిపారు. ఈ నివేదిక ప్రకారం.. మే 9న కేంద్ర టెలికమ్యూనికేషన్స్ శాఖ 28,220 మొబైల్ హ్యాండ్‌సెట్‌లను డిస్‌కనెక్ట్ చేయాలని టెలికాం కంపెనీలను ఆదేశించింది. ఈ హ్యాండ్‌సెట్‌లు ఉపయోగించే 20 లక్షల సిమ్‌లను రీవెరిఫికేషన్ చేయించుకోవాలని సూచించింది. అటువంటి సందర్భాలలో10 శాతం మాత్రమే సిమ్‌లను ధృవీకరించారు. దీన్ని బట్టి చూస్తే.. ఇప్పుడు నిఘాలో ఉన్న 20 లక్షల సిమ్‌లలో 10% మొబైల్ కనెక్షన్‌లు మాత్రమే ధృవీకరించనున్నారు. దీంతో సుమారు18 లక్షల మొబైల్ నంబర్లను డిస్‌కనెక్ట్ చేయవచ్చు. టెలికాం కంపెనీలు ఈ నంబర్ల రీవెరిఫికేషన్‌ను పక్షం రోజుల్లో పూర్తి చేయనున్నాయి. ఆ తర్వాత అన్ వెరిఫైడ్ నంబర్లు డిస్‌కనెక్ట్ అవుతాయి' అని అధికారులు నివేదికలో పేర్కొన్నారు. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ప్రకారం.. 2023లో ఆన్‌లైన్ ఆర్థిక మోసం కారణంగా ప్రజలు రూ.10,319 కోట్లు కోల్పోయారు. ఆ ఏడాది దాదాపు ఏడు లక్షల ఫిర్యాదులు నమోదైన సంగతి తెలిసిందే. మోసగాళ్లు చాలా తెలివిగా సిమ్ కార్డులను హ్యాండిల్ చేస్తారు. ఒక టెలికాం సర్కిల్‌కు చెందిన సిమ్ కార్డును మరొక టెలికాం సర్కిల్‌లో ఉపయోగించవచ్చు. ఉదాహరణకు,



బెంగళూరులో మధ్యప్రదేశ్ సర్కిల్ సిమ్ కార్డ్‌ని ఉపయోగించవచ్చు. మోసగాళ్లు ఒకే సిమ్ కార్డ్‌ని వేర్వేరు హ్యాండ్‌సెట్‌లలో ఉపయోగిస్తారు. ఈ ఫిర్యాదుదారులు సిమ్ కార్డ్‌లు, హ్యాండ్‌సెట్‌లను మారుస్తూ ఉంటారు. ఎందుకంటే ఒకే మొబైల్ హ్యాండ్‌సెట్ నుండి మోసపూరిత కాల్ వస్తే వాటిని త్వరగా గుర్తించవచ్చు. ఉదాహరణకు, ఒక హ్యాండ్‌సెట్ నుండి కొన్ని మొబైల్ కాల్‌లు చేసిన తర్వాత, మీరు కాల్ చేయడానికి సిమ్‌ని తీసివేసి మరొక హ్యాండ్‌సెట్‌లో ఉంచవచ్చు.

## మొదటిసారి లాభాల బాటలో బ్యాంకింగ్ రంగం.. పేదలు, రైతులకు మేలు చేస్తుందన్న ప్రధాని మోదీ..




బ్యాంకింగ్ రంగం లాభాల బాటలో పరుగులు తీస్తోంది. గత ఏడాదితో పోలిస్తే.. 2024 ఆర్థిక సంవత్సరంలో తొలిసారిగా బ్యాంకింగ్ రంగ నికర లాభం రూ.3 లక్షల కోట్లు దాటింది. స్టేట్ ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకుల నికర లాభం ఆర్థిక సంవంత్సరం-2023లో రూ.2.2 లక్షల కోట్ల నుంచి .. 39% పెరిగి రూ.3.1 లక్షల కోట్లకు చేరుకుంది. ప్రభుత్వ రంగ బ్యాంకులు 2024 ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో రూ. 1.4 లక్షల కోట్ల నికర లాభాన్ని ఆర్జించాయి.. గతేడాది (2023) తో పోలిస్తే 34% పెరుగుదల నమోదైంది. ప్రైవేట్ రంగ బ్యాంకులు రూ. 1.2 లక్షలతో పోలిస్తే తమ నికరలాభం 42% పెరిగి దాదాపు రూ. 1.7 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఏడాది క్రితం నాటి నుంచి బ్యాంకింగ్ రంగంలోని ప్రభుత్వం-ప్రైవేటు రెండు రంగాల మధ్య ఆదాయం భారీ పెరిగింది. కాగా.. బ్యాంకింగ్ రంగం లాభాల బాటలో పయనించడం పట్ల ప్రధాన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్ వేదికగా స్పందించారు. భారతదేశ బ్యాంకింగ్ రంగం నికర లాభం మొదటిసారిగా రూ. 3 లక్షల కోట్లు దాటిందని తెలిపారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో బ్యాంకింగ్ రంగం కుదేలయిందని పేర్కొన్నారు. "గత 10 సంవత్సరాలలో చెప్పుకోదగ్గ మలుపులో ఇదొకటి.. భారతదేశ బ్యాంకింగ్ రంగ నికర లాభం మొదటిసారిగా రూ. 3 లక్షల కోట్లు దాటింది. మేము అధికారంలోకి వచ్చినప్పుడు,ఫోన్-బ్యాంకింగ్ విధానం కారణంగా మన బ్యాంకులు నష్టాలు, అధికలతో కొట్టుమిట్టాడాయి. పేదలకు బ్యాంకుల తలుపులు మూసివేశారు.. బ్యాంకింగ్ రంగంలో ఈ మెరుగుదల మన పేదలు, రైతులు, లకు రుణ లభ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది." అని ప్రధాని మోదీ అన్నారు. ప్రధాని మోదీ ట్వీట్.. వాస్తవానికి రూ. 3 లక్షల కోట్లు అనేది ఆర్థిక సంవత్సరం మొదటి మూడు త్రైమాసికాలలో అన్ని లిస్టెడ్ కంపెనీల మొత్తం త్రైమాసిక లాభాలు.. నిజానికి, బ్యాంకుల లాభాలు ఇటీవలి సంవత్సరాలలో అత్యంత లాభదాయకమైన గ్రూప్‌గా ఉన్న సేవల కంటే చాలా ఎక్కువ.. స్టేడ్ సేవల కంపెనీలు 24కి దాదాపు రూ. 1.1 లక్షల కోట్ల నికర లాభాన్ని నమోదు చేశాయి. గత సంవత్సరాల్లో, ప్రభుత్వ రంగ బ్యాంకులు తమ బ్యాలెన్స్ షీట్‌లను క్లీన్ చేయడం.. ఆదాయాలను పెంచుకోవడంతో ప్రైవేట్ బ్యాంకులతో తమ లాభ అంతరాన్ని తగ్గించాయి. వాస్తవానికి గత మూడేళ్లలో ప్రభుత్వ రంగ బ్యాంకుల నికర లాభం నాలుగు రెట్లు పెరిగింది.

## రూ. 20 వేల పెట్టుబడితో.. రోజుకు రూ. వెయ్యి సంపాదించొచ్చు.

సింగిల్ ఆదాయం సరిపోని రోజులివీ. రోజురోజుకీ ఖర్చులు పెరిగిపోతుండడంతో చాలా మంది సైడ్ ఇన్‌కమ్ కోసం చూస్తున్నారు. అయితే పార్ట్ టైమ్ జాబ్‌లు చేయాలన్నా అందుకోసం కొంత సమయం కేటాయించాల్సి ఉంటుంది. అందులోనూ లీవ్స్ దొరకవు. రెండు ఉద్యోగాలను ఒకేసారి హ్యాండిల్ చేయడం కూడా ఇబ్బందిగా ఉంటుంది. మరి ఇంట్లోనే ఉంటూ మీకు నచ్చిన సమయంలో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ భారీ లాభాలు ఆర్జించే అవకాశం ఉంటే భలే ఉంటుంది కదూ! ఎవరి సహాయం అవసరం లేకుండా ఎంచక్కా ఒక్కరే రన్ చేసుకునే బిజినెస్‌లు చాలా ఉన్నాయి. అలాంటి వాటిలో ఒకటి బాల్ పెన్ తయారీ. అసలు నష్టం అనేది లేకుండా సీజన్‌తో సంబంధం లేకుండా పెన్స్ అసవరం పడుతుంది. కాబట్టి ఇలాంటి బిజినెస్‌ను మీ సైడ్ ఇన్‌కమ్‌గా మార్చుకుంటే వేలలో ఆర్జించవచ్చు. ఇంతకీ బాల్ పెన్ మేకింగ్ వ్యాపారాన్ని ప్రారంభించాలంటే ఎంత ఖర్చు అవుతుంది.? లాభాలు ఎలా ఉంటాయి.? లాంటి పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.. బాల్ పెన్ తయారీకి మొత్తం ఐదు రకాల మిషన్స్ అవసరపడతాయి. అయితే వీటన్నింటి ధర కేవలం రూ. 20వేల లోపు మాత్రమే ఉంటుంది. బాల్ పెన్ తయారీకి ఇంక్ ఫిల్లర్, ఆడప్టర్ ఫిట్టింగ్ మిషిన్, టిఫ్ ఫిట్టింగ్, నేమ్ ప్రింటింగ్ మిషన్, సెంట్రి ఫ్యూజ్ మిషన్స్ అవసరపడతాయి. యూజ్ అండ్ త్రో బాల్ పెన్స్‌ను తయారు చేయడానికి పెన్స (బ్యారెల్), క్యాప్స్, నిబ్స్, ఆడపర్లు అవసరపడతాయి. ఈ రా మెటీరియల్‌ను బాల్ పెన్ తయారీ మిషిన్స్‌ను అమ్మే చోట్ల లభిస్తాయి. పెన్నులను ఎలా తయారు చేయాలన్న విషయాన్ని కూడా వారు నేర్పిస్తారు. ఇక లాభాల విషయానికొస్తే ఒక బాల్ పెన్నును తయారు చేయడానికి మనకు సుమారు రూ. 1.50 అవుతాయి. మార్కెట్లో ఈ పెన్నులను రూ. 3 నుంచి రూ. 4 వరకు విక్రయిస్తున్నారు. హోల్ సేల్‌గా ఒక్క పెన్‌పై కేవలం 75 పైసల లాభానికి విక్రయించొచ్చు. రోజుకు సులభంగా వెయ్యి పెన్నులను తయారు చేసుకోవచ్చు. ఈ లెక్కన రోజుకు సుమారు రూ. 750 సంపాదించవచ్చు. ఇలా నెలకు కనీసం రూ. 20 వేలు ఏటు పోవు. అందులోనూ ఈ బాల్ పెన్ తయారీకి రూమ్ రెంట్ అవసరం ఉండదు, కరెంట్ అవసరం ఉండదు. ప్రతీసారి రా మెటీరియల్ కొనుగోలు చేసుకుంటే సరిపోతుంది.




# వ్యాపారం



## ఆధార్ దుర్వినియోగం కేసులో ఎలాంటి శిక్షలు ఉంటాయో తెలుసా..?




ఆధార్ కార్డు పత్రాలను దుర్వినియోగం చేసిన అనేక ఉదంతాలువ్యక్తుల వేలిముద్ర, చిరునామా మొదలైన గుర్తింపు సమాచారాన్ని దొంగిలించి, ఆర్థిక నేరాలకు ఉపయోగించుకునే అవకాశాలు ఉన్నాయి. ఆధార్ సమాచారాన్ని అనేక రకాలుగా దుర్వినియోగం చేయవచ్చు. ఆధార్ నంబర్‌ని ఉపయోగించి ఒకరి బ్యాంక్ ఖాతా నుండి డబ్బును కూడా తీసుకోవచ్చు. ఈ విధంగా ఆధార్ దుర్వినియోగమైతే, చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు (ఆధార్ దుర్వినియోగానికి వ్యతిరేకంగా చట్టాలు). పదేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది. ఆధార్ సంబంధిత నేరాలు, శిక్షల జాబితా ఇక్కడ ఉంది. ఆధార్ దుర్వినియోగం శిక్షార్హమైనది: ఆధార్ కోసం నమోదు చేసుకునేటప్పుడు బయోమెట్రిక్స్, పేరు వంటి వ్యక్తిగత సమాచారాన్ని తప్పుగా అందించినట్లయితే గరిష్టంగా 3 సంవత్సరాల జైలు శిక్ష విధించబడుతుంది. లేదా రూ.10,000 వరకు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. లేదా జరిమానా, శిక్ష రెండు కూడా పడవచ్చు. గుర్తింపు పత్రాలు సేకరిస్తున్న అధికారిక సంస్థగా పేర్కొంటూ సమాచారం పొందితే 3 ఏళ్ల జైలు శిక్ష, రూ.10 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ లేదా ప్రామాణీకరణ సమయంలో సేకరించిన సమాచారాన్ని అనధికార వ్యక్తికి పంపితే 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ. 10,000 వరకు జరిమానా విధిస్తారు. ఆధార్ డేటా నిల్వ చేయబడినకి అనధికారిక యాక్సెస్ లేదా హ్యాకింగ్ 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, కనీసం రూ. 10 లక్షల జరిమానా విధించబడుతుంది.లోని డేటాను తప్పుగా చూపితే 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ. 10,000 వరకు జరిమానా విధించవచ్చు.ఆధార్ కార్డుదారుని గుర్తింపు సమాచారాన్ని కోరే సంస్థ ఆ సమాచారాన్ని అనధికార పద్ధతిలో ఉపయోగిస్తే, వారికి గరిష్టంగా 3 సంవత్సరాల జైలు శిక్ష, రూ. 10,000 వరకు జరిమానా విధిస్తారు.

## ఈపీఎఫ్ డెత్ క్లెయిమ్ కోసం కొత్త నియమం.. ముందు అప్‌డేట్ తెలుసుకోండి




ఎంప్లాయిా ప్రావిడెంట్ ఫండ్ డెత్ క్లెయిమ్‌కు సంబంధించి కొత్త నిబంధనలను ప్రకటించింది. ఫిజికల్ క్లెయిమ్‌ల సెటిల్‌మెంట్ వివరాలను తెలియజేస్తూ డిపార్ట్‌మెంట్ సర్క్యులర్‌ను విడుదల చేసింది. ఈపీఎఫ్‌వో వివరాల ప్రకారం.. ఈపీఎఫ్ సభ్యులు మరణించిన సందర్భంలో ఫీల్డ్ ఆఫీసర్లు ఆధార్‌ను లింక్ చేయడంలో, ప్రామాణీకరించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అటువంటి పరిస్థితిలో ఈపీఎఫ్ సభ్యులకు చెల్లింపులో జాప్యం జరుగుతోంది. సభ్యుడు మరణించిన తర్వాత ఆధార్ వివరాలను సరిదిద్దలేము కాబట్టి, ఆధార్‌ను లింక్ చేయకుండానే భౌతిక క్లెయిమ్‌లను అనుమతించాలని ఈపీఎఫ్‌వో నిర్ణయించింది. అయితే ఇది ఫీల్డ్ ఆఫీసర్ల అనుమతితో ఇ-ఫైల్‌లో మాత్రమే చేయబడుతుంది. అయితే యూఏఎన్‌లో సభ్యుల వివరాలు సరిగ్గా ఉండి ఆధార్ డేటాబేస్‌లో తప్పుగాఉన్నసందర్భాల్లోమాత్రమేఇది వర్తిస్తుంది. ఈపీఎఫ్ ఫీల్డ్ అధికారులు పలు విషయాల్లో ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఆధార్‌లో తప్పు వివరాలు, యూఐడీఏఐ డేటాబేస్ నుండి ఆధార్‌లో సాంకేతిక సమస్యలు, ఇన్‌యాక్టివ్ ఆధార్‌వంటిసమస్యలు ఉన్నాయి. అటువంటి కేసుల దృష్ట్యా, ఇప్పుడు ఆధార్‌తో లింక్ చేయకుండా అన్ని మరణాల కేసులలో భౌతిక క్లెయిమ్ తాత్కాలికంగాచేయబడింది. అయితే ఓఐసీ అనుమతితోఈ-ఆఫీస్ ఫైల్‌లో మాత్రమే వివరాలను ఇవ్వాలి. మోసాన్ని నిరోధించడానికి ఓఐసీ మరణించిన వారి సభ్యత్వం, హక్కుదారులపై దర్యాప్తు చేస్తుంది. ఆధార్‌ను సమర్పించేందుకు అనుమతిస్తారు. ఆధార్ లేకుండా సభ్యుడు మరణిస్తే, ఆవ్యక్తి డేటా ఆధార్‌సిస్టమ్‌లోనిర్వహించబడుతుంది. జాయింట్ డిక్లరేషన్ (జేడీ) ఫారమ్‌పై సంతకం చేయడానికి అనుమతి ఇవ్వబడుతుంది. మరణించిన వ్యక్తి తన పేరును ఎన్నడూ నమోదు చేసుకోని అవకాశం కూడా ఉంది. అటువంటి పరిస్థితిలో ఆ కుటుంబంలోని ఎవరైనా తన ఆధార్‌నుజెడికిసమర్పించడానికి అనుమతిస్తారు.

## రైతులకు శుభవార్త.. పీఎం కిసాన్ నిధులు జమ అయ్యేది అప్పుడే..

రైతన్నలకు ఆర్థిక ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండేందుకు, పెట్టుబడి భారం కాకూడదనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి అనే పథకాన్ని తీసుకొచ్చిన విషయం తెలిసిందే. 2019లో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా రైతులకు ఏడాదికి ఒక్కో ఎకరానికి రూ. 6వేలు ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఈ మొత్తాన్ని ఏడాదిలో మూడు విడతలుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి నేరుగా ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఈ పథకం కింద 16 సార్లు నిధులు విడుదల చేశారు. ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా మొత్తం 9 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరుతోంది. ఇదిలా ఉంటే 17వ విడత నిధులపై అందరి దృష్టిపడింది. రైతుల ఖాతాల్లోకి ఈ నిధులు ఎప్పుడు వస్తాయన్న దానిపై అందరిలోనూ ఉత్కంఠ నెలకొంది. తాజాగా ఈ నిధులకు సంబంధించి పలు వైరల్ అవుతున్నాయి. పీఎం కిసాన్ 17వ విడత డబ్బులు మే నెల చివరి వారంలో లేదా జూన్ మొదటి వారంలో విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఈసారి ఈ-కేవైసీ పూర్తి చేసిన వారికి మాత్రమే పీఎం కిసాన్ డబ్బులు వస్తాయని సమాచారం. ఒకవేళ కేవైసీ పూర్తి చేయకపోతే వెంటనే చేసుకోవాలని అధికారులు చెబుతున్నారు. బ్యాంక్ ఖాతా కూడా ఆధార్‌తో లింక్ అయ్యి ఉండాలని అధికారులు చెబుతున్నారు. సమయానికి కిసాన్ నిధులు రావాలంటే కేవైసీ చేసుకోవాలని సూచిస్తున్నారు. ఇంతకీ ఈ కేవైసీ ఎలా చేసుకోవాలనేగా మీ సందేహం. ఇందుకోసం ఈ స్టెప్స్ ఫాలో అవ్వాలి.. ముందుగా పీఎం కిసాన్ అధికారిక వెబ్ సైట్ లోకి లాగిన్? అవ్వాలి. అనంతరం హోమ్ పేజీలో కుడివైపున కనిపించేఆప్షన్స్‌పై క్లిక్ చేయాలి. ఆ తర్వత మీ ఆధార్ నెంబర్‌ను ఎంటర్ చేసి సెర్చ్ ఆప్షన్‌ను ఎంచుకోవాలి. వెంటనే మీ వివరాలు స్క్రీన్? మీద డిస్?ప్లే అవుతాయి. ఓటీపీ సాయంతో ఈ ప్రక్రియ పూర్తి చేయొచ్చు.



# చందన



## పాదాలలో.. ఇలాంటి సమస్యలున్నాయా? అయితే ఇలా చేయండి!

మారుతున్న వేడి వాతావరణం కారణంగా చర్మ సమస్యలు రావచ్చు. పాదాల విషయానికొస్తే.. దుమ్ము, దూళితో పాదాలు నలుపెక్కే అవకాశం ఉంది. చెమటతో మరింత మందంగా చీలికలేర్పడవచ్చు. కనుక మృదువైన పాదాల సంరక్షణకై ఈ చిన్న చిట్కాలు ఏంటో చూద్దాం. ఇలా చేయండి.. చేతులు, పాదాలపై నల్లటి మచ్చలుంటే వాడేసిన నిమ్మతొక్కతో రుద్దితే పోతాయి. సమ్మర్‌లో బయటకు వెళ్ళేటప్పుడు పాదాలకు సాక్స్ వేసుకుంటే పగుళ్ళు రాకుండా ఉంటాయి. రాత్రి పడుకునే ముందు పాదాలను శుభ్రంగా కడిగి ఆరిన తర్వాత మసాజ్ క్రీమ్ లేదా ఆయిల్‌తో ఐదు నిమిషాల పాటు మర్దన చేయాలి. పదిహేను రోజులకు ఒకసారి పెడిక్యూర్ చేసుకోవాలి. స్నానం పూర్తయిన తర్వాత పమిస్ స్టోన్‌తో పాదాలను మెల్లగా రుద్దాలి. ఇలా చేస్తే మృతకణాలు తొలగిపోయి పాదాలు నునుపుగా ఉంటాయి.

## పాలలో తామరవిత్తనాలు కలుపుకొని తాగితే ఇన్ని ప్రయోజనాలుంటాయా..?

తామరపువ్వును పూజలో వాడుతాము. కానీ తామర పువ్వును ఆహారంగా తీసుకుంటే ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని ఆయుర్వేద పండితులతో పాటు వైద్యులు కూడా సూచిస్తున్నారు. భారతదేశంలో 7వేల సంవత్సరాల నుంచి ఈ తామరపువ్వును వైద్యంలో ఉపయోగిస్తున్నారు. ఇక చైనా ప్రభుత్వం, తామరపువ్వుకు ఆహారంగా, ఓషదంగా గుర్తింపునిచ్చి మార్కెట్లలో అమ్మడానికి అనుమతిస్తోంది. హిందూ దేవీ లక్ష్మీదేవి నివసించేది తామర పువ్వులోనే. బురదనీటిలో తామరపువ్వు పెరిగినా ఎన్నో ఓషధ గుణాలు వాటి విత్తనాల్లో ఉన్నాయ్. రాత్రి పడుకునే సమయంలో పాలల్లో తామరపువ్వ విత్తనాలు వేసి కలుపుకొని తాగితే ఆరోగ్యానికి చాలా మంచిది. దీని వల్ల అనేక లాభాలున్నాయ్. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. 2011లో జరిగిన పరిశోధనల ప్రకారం ఇది రుజువైనట్లు ఆధారాలు చూపించారు. తామర విత్తనాల్లో ఉండే పాలిఫెనాల్స్‌కు ఈ గుణం ఉన్నట్లు కొనుగ్గొన్నారు. డిప్రెషన్ ఇప్పుడున్న ఆరోగ్యసమస్యల్లో డిప్రెషన్ కేసులు ఎక్కువగా ఉన్నాయ్. తామర విత్తనాల్లో డిప్రెషన్‌ను తగ్గించే సాపొనిన్స్, ఫ్లావనాయిడ్లు ఉన్నాయంటున్నారు. ఇందులో నిద్రను సరిగ్గా బ్యాలెన్స్ చేసే ఆల్కలాయిడ్లు కూడా ఉన్నట్లు తేలింది. పెయిన్ కిల్లర్ తామర విత్తనాల్లో ఉండే ఫ్లావనాయిడ్లు పెయిన్ కిల్లర్‌గా కూడా పనిచేస్తాయటి. ఈ విషయాన్ని 2009లో జరిపిన పరిశోధనలో కనుగ్గొన్నారు. వేసవిలో మైగ్రేన్ తలనొప్పి ఎందుకు పెరుగుతుంది, లక్షణాలు, ఉపశమనం ఎలా పొందాలో తెలుసుకోండి గుండె వ్యాధులు యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగా ఉండడంతో శరీరంలో ఉండే హానికరమైన బ్యాక్టీరియాతో సమర్ధవంతంగా పోరాడుతుంది. దీంతో గుండె సంబంధిత వ్యాధులు, మధుమేహం బారినపడకుండా చేసే శక్తి తామర విత్తనాలకు ఉందని చెబుతున్నారు. రోగనిరోధక శక్తి రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది. పాలల్లో ఉండే క్యాల్షియం, ప్రొటీన్లు, తామర విత్తనాల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు కలిస్తే ఇక రోగనిరోధకశక్తి బలంగా ఉంటదనడంలో అనుమానం లేదు. ఫైబర్ తామర విత్తనాల్లో జీర్ణక్రియకు అవసరమైన ఫైబర్ ఉంటుంది. పాలల్లో కలిపి తీసుకుంటే మలబద్దకం, యాసిడిటీ లాంటి సమస్యలు దూరమౌతాయ్. పాలల్లో క్యాల్షియం ఉంటుందన్న విషయం తెలిసిందే. తామర విత్తనాలలో కూడా క్యాల్షియం అధికంగా ఉంటుంది. ఇక రెండూ కలిపి తీసుకుంటే యముకలకు సంబంధించి ఎటువంటి అనారోగ్య సమస్య తలెత్తదని అంటున్నారు. కార్బోహైడ్రేట్లు తామర విత్తనాల్లో కార్బొహైడ్రేట్లు మెండుగా ఉంటాయ్. విలువైన పోషకాలతో పాటు ఇవి కూడా ఉండడంతో పాలల్లో కలిపి తీసుకుంటే అప్పటికప్పుడే శరీరం అలసట నుంచి దూరమై యాక్టివ్ అవుతుంది. ముందు జాత్రత్తలు తామరపువ్వ విత్తనాలను పాలల్లో కలిపి తీసుకునే ముందు వైద్యులను ఒకసారి సంప్రదించాల్సిన అవసరం ఉంది. విత్తనాలకు వేడి ఎక్కువగా పుట్టించే లక్షణం ఉండడం వల్ల గుండె సంబంధిత రోగులు, గర్భిణులు, పిల్లలు వైద్యుల సలహా తీసుకున్న తరువాత వీటిని తినాలి.



# తను ఒక 'రైజింగ్ స్టార్ ఆఫ్ ది ఇయర్'..

బాధ పడి ఆ బాధను కాలగమనంలో మరచిపోయేవారు కొందరు. బాధ పడి ఆ బాధలో నుంచి కొత్త అడుగు వేసేవారు కొందరు. కలైయారసి రెండో కోవకు చెందిన మహిళ. నేతకార్మికుల బంగారు కాలాన్ని కళ్లతో చూసిన కలైయారసి అవే కళ్లతో వారి కష్టాలను చూసింది. ఆ బాధలో నుంచి 'రాటై' స్టార్టప్‌కు స్వీకారం చుట్టింది. సంప్రదాయ నేతకళకు డిఐవై(డూ ఇట్ యువర్ సెల్ఫ్) కిట్స్ ద్వారా కొత్త వెలుగు తెస్తోంది తమిళనాడుకు చెందిన కలైయారసి రామచంద్రన్. పిల్లలు, పెద్దలు ఉపయోగించేలా ఈ కిట్‌ను డిజైన్ చేశారు. సంప్రదాయ కళకు విస్తృతప్రాచుర్యం కల్పిస్తున్న కలైయారసి గురించి... కొన్ని సంవత్సరాల క్రితం.. 'చదువుకోవాలని ఉంది' అని తన మనసులోని మాటను భర్తకు చెప్పింది కలైయారసి. పెళ్లికి ముందు పై చదువులు చదువుకోడానికి ఆర్థిక ఇబ్బందులు అడ్డుగోడలుగా నిలిచాయి. ఆర్థిక ఇబ్బందుల వల్ల పై చదువులకు తల్లిదండ్రులు ససేమిరా అన్నారు. కలైయారసి మనసులో మాట విన్న భర్త 'తప్పకుండా' అని ప్రోత్సహించాడు. అలా కలైయారసి ఎంసీఎ పూర్తి చేసింది. ఆ తరువాత ఒక ఐటీ కంపెనీలో డెవలపర్‌గా పని చేసింది. ఈరోడ్(తమిళనాడు) జిల్లాలోని సాలంగపాలయం గ్రామానికి చెందిన కలైయారసి నేతకార్మికుల కుటుంబం నుంచి వచ్చింది. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేసినా నేతకళపై ఆమెకు ఉన్న ప్రత్యేకాభిమానం మాత్రం దూరం కాలేదు. సెలవుల్లో సొంత ఊరుకు వచ్చిన కలైయారసి అక్కడ నేతకార్మికుల కష్టాలను ప్రత్యక్షంగా చూసింది. ఊళ్లో చేనేత మగ్గాల సంఖ్య 7,500 నుంచి 2,500కు పడిపోయింది. కష్టాలలో ఉన్న నేతకార్మికులకు ఆసరాగా నిలవడానికి తన వంతుగా ఏదైనా చేయాలనుకుంది కలైయారసి. నేతకళ గురించి మరిన్ని వివరాలు తెలుసుకొని 'రాటై



హ్యాండ్లూమ్' పేరుతో స్వగ్రామంలో ఎకో%-%ఫ్రెండ్లీ హ్యాండ్లూమ్ స్టార్టప్‌కు శ్రీకారం చుట్టింది. పర్యావరణహిత కోణంలో ఆలోచించి ఆర్గానిక్ క్లాత్ వీవింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టింది. 'నేతపని ద్వారా ఉపాధి పొంది సంతోషంగా ఉన్న కార్మికుల ఆర్థికపరిస్థితి ఆ తరువాత దిగజారిపోయింది. చాలామంది ఉపాధి వెదుక్కుంటూ పట్టణాల బాట పట్టారు. డబుల్ షిఫ్టులలో పనిచేసేవాళ్లు. కొందరు వాచ్‌మెన్‌గా పని చేశారు. తల్లిదండ్రులు ఊళ్లో లేకపోవడంతో పిల్లల చదువు గాడి తప్పింది. తమిళనాడులో ఎన్నో గ్రామాలకు వెళ్లి నేతకార్మికులతో మాట్లాడి వారి కష్టాలు తెలుసుకున్నాను. ఈ పరిస్థితి నాకు బాధాకరంగా అనిపించింది' అంటున్న కలైయారసి తాను చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేసి నేతకళను స్వయంగా నేర్చుకుంది. సహజరంగులతో పాటు అరటి పీచు, జనపనార, ఇతర పదార్థాలతో తయారుచేసిన సేంద్రియ నూలును 'రాటై' ఉపయోగిస్తోంది. ప్రస్తుతం 28 కుటుంబాల వరకు 'రాటై హ్యాండ్లూమ్' కోసం పనిచేస్తున్నాయి. సంప్రదాయ చేనేత వస్త్రాలకు ఊతం ఇచ్చేందుకు పోర్టబుల్ డిఐవై హ్యాండ్లూమ్ కిట్‌ల ఆలోచనకు శ్రీకారం చుట్టింది కలైయారసి. ఎక్కడికంటే అక్కడికి చేతితో తీసుకెళ్లగలిగే ఈ మగ్గాలకు యూజర్ మాన్యువల్, క్యూ ఆర్ కోడ్ ఉంటుంది. దీని ద్వారా యూట్యూబ్ వీడియోల సహాయంతో పరికరాన్ని ఎలా ఉపయోగించాలో తెలుసుకోవచ్చు. తమిళనాడులోని ఎన్నో స్కూల్స్‌లో పిల్లల దగ్గర పోర్టబుల్ లూమ్స్ కనిపిస్తున్నాయి. స్కూల్స్‌లో వీవింగ్ క్లబ్స్ ఏర్పాటు కావడం మరో విశేషం. మూడు ఆప్షన్‌లలో, మూడు స్థాయుల్లో అందుబాటులో ఉన్న వీటిని పెద్దలు, పిల్లలు ఉపయోగించవచ్చు. 'రాటై' స్టార్టప్ 'రైజింగ్ స్టార్ ఆఫ్ ది ఇయర్' అవార్డ్ గెలుచుకుంది. టాన్‌సీడ్ (తమిళనాడు స్టార్టప్ అండ్ ఇనోవేషన్ మిషన్) ద్వారా పది లక్షల గ్రాంట్ వచ్చింది. 'నేతకార్మికులకు ఉపాధి కల్పించడమే కాదు ఈ తరానికి ఆ కళపై ఆసక్తి కలిగేలా, నేర్చుకునేలా చేయాలనేది నా లక్ష్యం' అంటుంది కలైయారసి. పిల్లల కోసం వర్క్‌షాప్.. 'రాటై' ద్వారా నేత కార్మికులకు అండగా నిలిస్తూనే మరో వైపు నేతకళపై పిల్లలకు అవగాహన, ఆసక్తి కలిగించడానికి వర్క్‌షాప్‌లు నిర్వహిస్తోంది కలైయారసి. పెద్దలకు 'నేతపని'ని స్ట్రెస్%-%బస్టింగ్ ఎక్సర్‌సైజ్‌గా పరిచయం చేస్తోంది. 'వీలైనన్ని ఎక్కువ స్కూల్స్‌కు వెళ్లి పిల్లలకు నేతకళ గురించి చెప్పాలనుకుంటున్నాను. ఒక ఆర్ట్‌గా మన విద్యావిధానంలో నేతకళ భాగం కావాలని ఆశిస్తున్నాను' అంటుంది కలైయారసి.

# ఏంటి? వైరల్ ఫీవరా! ఇలా జాగ్రత్త పడండి..



3, 4 రోజులకి పైబడి జ్వరంగా ఉండటం, వాంతులు, విరేచణాలు కావటం, చలిగా ఉండటం ఇవన్నీ మలేరియా వ్యాధికి కారకాలవచ్చు. మలేరియా సోకితే చాలా ప్రాణంతకంగా భావించే గత రోజుల్లో.. ప్రస్తుతం వాటికి తగిన మాత్రలు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఎన్నో ఉన్నాయి. ఒకప్పుడు ప్రతి జ్వర పీడితుడిని పరీక్షించి, మలేరియా వ్యాధిగా గుర్తించి నిర్ధారణ పరీక్షల నిమిత్తం జాగ్రత్తలు చెప్పేవారు. కానీ ఇప్పుడు ఇలాంటి విషపూరిత జ్వరాల నుంచి, పీడిత వ?ద్ధుల నుంచి ముందుగానే నివారిత వ్యాక్సిన్లు ప్రతి ఒక్కరికీ ఇస్తున?రు. వ్యాధి సోకాక ఇబ్బంది పడటం కన్నా, ముందుగానే వ్యాధి నివారణకు, కారకాలైన దోమలను నివారించుటలో ప్రతీ ఒక్కరి పాత్ర ఎంతో ముఖ్యమైనది. నేడు 'ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.. 'చార్లెస్ ఆల్ఫన్సో లావెరన్' 1880లో మనుషుల్లో మలేరియా వ్యాధికారక క్రిమిని కనుగొన్నారు. ఇది 'ప్లాస్మోడియం' జాతికి చెందిన పరాన్నజీవిగా గుర్తించారు. ఇవి 5 రకాలు. అవి.. ప్లాస్మోడియం నాలెస్సి, ప్లాస్మోడియం వైవాక్స్, ప్లాస్మోడియం ఫాల్సిపారమ్, ప్లాస్మోడియం మలేరియే, ప్లాస్మోడియం ఓవేల్. ఈ పరాన్నజీవులతో మలేరియా సోకే అవకాశం ఉంది. ఈ క్రిమి మనుషుల్లో ఒకరి నుండి మరొకరికి దోమల ద్వారా వ్యాపిస్తుందని నిర్ధారించడం జరిగింది. ఈ వ్యాధిని అధికంగా అనుభవించిన ఆఫ్రికా ఖండం 2001లో "ఆఫ్రికా మలేరియా డే" ఆచరించిగా. ప్రపంచ దేశాలు ఏప్రిల్ 25ను 'వరల్డ్ మలేరియా డే'గా ఆచరిస్తూ వస్తున్నాయి. ఇలా వ్యాపిస్తుంది.. అపరిశుభ్రత వాతావరణం, చెత్తా చెదారంతో కూడిన తడి ప్రదేశాలతో వ్యాధికి అవకాశం ఆడ అనాఫిలిస్ దోమకాటుతో ఒకరి నుంచి మరొరికి వ్యాధికారక క్రిమి ప్లాస్మోడియాగా వ్యాప్తి చెందుతుంది. ఈ వ్యాధి దోమకుట్టిన 8 నుంచి 12 రోజుల్లో లక్షణాలు బయటపడతాయి. చిన్నపిల్లలకు, గర్భిణులకు త?వ్రగా సోకడమే కాకుండా చాలా ప్రమాదకరంగా మారుతుంది.

వ్యాధి లక్షణాలు.. చలి, వణుకుతో కూడిన జ్వరం రావడం. వాంతులు విరేచణాలు కావడం. ప్లాస్మోడియా జాతికి చెందిన రెండు క్రిముల వల్ల పరసర ప్రాంతాలలో మలేరియా సోకే అవకాశం. ఇందులో వైవాక్స్ మలేరియా తక్కువగా బాధిస్తే, పాల్సిఫారమ్ మలేరియా ఎక్కువ బాధిస్తుంది. కొన్ని పరిస్థితుల్లో ప్రాణాపాయం కూడా ఉండవచ్చు. మురికి, నీటి నిలువ, రద్దీ ప్రాంతాల్లో పాల్సిఫారమ్ మలేరియా ఎక్కువగా సోకుతుంది. మైదాన, పట్టణ ప్రాంతాల్లో వైవాక్స్ మలేరియా ఎక్కువగా ప్రబలుతోంది. మలేరియా రాకుండా జాగ్రత్తలు.. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించడం తప్పనిసరి. ఇళ్లలో, చుట్టూర పరిసర ప్రాంతాల్లో దోమల దోమలపొగగానీ, మందుగానీ చల్లించాలి. నివసిస్తున్న ప్రదేశాల చుట్టూ నీటి నిల్వలు లేకుండా చూడాలి. అనాఫిలిస్ దోమలు మంచినీటి నిల్వల్లో గుడ్లు పెట్టి.. లార్వా, ప్యూపాగా పెరిగి పెద్ద దోమలుగా మారే అవకాశం.. కనుక వాటి నుంచి ముందు జాగ్రత్తలు తీసువకోవాలి. ఖాళీ కడుపుతో మలేరియా చికిత్స మాత్రలు మింగరాదు. డాక్టర్ సూచనల మేరకు వాటిని ఉపయోగించాలి. వ్యాధి నిర్ధారణ పరీక్షల్లో సత్వర విధానాలు, చికిత్సలో సంయుక్త ఔషధ పద్దతులు, దోమల నియంత్రణకు వినియోగించే నూతన కీటక సంహారిణీలచే.. వృధిని అరికట్టవచ్చు. దీర్ఘకాలం వినియోగించగలిగిన దోమతెరలు, ఆరోగ్యసేవల అందుబాటు మొదలైన నూతన విధానాలతో మలేరియా వ్యాధి నివారణ సాధ్యపడుతుంది.

# అమెరికాలో ఐటీ జాబ్ వదిలేసి, రీ యూజబుల్ న్యాప్‌కిన్స్ తయారీ




'ఎంత పెద్ద చదువులు చదివినా.. ఆర్థికంగా ఎంత ఎదిగినా మనసుకు తృప్తిగా లేకపోతే అందులో సహజత్వం లోపిస్తుంది. చేసే పనుల్లో నైపుణ్యం రాదు..' అంటున్నారు హేమ. పర్యావరణహితంగా మహిళలకు ఉపయుక్తంగా ఉండే రీ యూజబుల్ క్లాత్‌తో ప్యాడ్స్, పిల్లలకు డైపర్లు తయారు చేస్తూ, గ్రామంలోని మహిళలకు ఉపాధి కల్పిస్తూ వాటిని మార్కెటింగ్ చేస్తున్నారు. తమిళనాడు, చిత్తూరు బార్డర్‌లో ఉన్న అతిమంజరీ పేట్‌లో ఉన్న హేమ తన ఉత్పత్తులతో హైదరాబాద్‌లోని క్రాఫ్ట్ కౌన్సిల్‌లోని ప్రదర్శనశాలలో తన స్టాల్ ద్వారా పరిచయం అయ్యారు. అత్యంత నిరాడంబరంగా కనిపిస్తున్న ఆమె... అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఉద్యోగం చేసి, స్వదేశానికి వచ్చి తనను తాను పర్యావరణ ప్రేమికగా ఎలా మలచుకున్నారో, మరికొందరి మహిళలను ఎలా భాగస్వాములను చేస్తున్నారో వివరించారు. "మా ఊరిలో పన్నెండేళ్లుగా ఉంటున్నాం. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో వాడకంలో ఉన్న వస్తువులకు ప్రత్యామ్నాయ, పర్యావరణ అనుకూల ఉత్పత్తులను తయారుచేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నాను. చాలా ఆలోచనలు చేశాక మహిళల రుతుక్రమ సమయంలో వాడే ప్యాడ్స్‌కు సంబంధించిన పరిష్కారం కనుక్కోవాలనుకున్నాను. అందులో భాగంగా 2020లో 'కొన్నై' పేరుతో మా ఉత్పత్తులన్నీ గ్రామంలోని మహిళలు, యువతతో కలిసి చిన్న చిన్న సమూహాలుగా ఏర్పాటు చేసి, వారితో తయారుచేస్తున్నాను. మహిళలు, చంటిపిల్లలకు ఉపయోగపడే రీ యూజబుల్ ఉత్పత్తుల తయారీకి కొంతమందిని గ్రూప్‌గా చేసి వారి ఇళ్ల నుంచే, సౌకర్యవంతమైన సమయంలో తయారుచేసిచ్చేలా ప్రణాళిక చేశాను. చదువుకునే అమ్మాయిలకు, అబ్బాయిలకు ఇది ఒక పార్ట్‌టైమ్ ఉపాధి లాగా కూడా ఉపయోగపడుతుంది. వాడకం సులువు.. మృదువుగా, మన్నికగా ఉండటమే కాకుండా వాడిన తర్వాత రెండు గంటల పాటు నీళ్లలో నానబెట్టి, ఎండలో ఆరవేయవచ్చు. తిరిగి వీటిని వాడుకోవచ్చు. వెదురు కాటన్‌ను వాటర్‌ప్రూఫ్ ఫ్యాబ్రిక్‌తో జత చేసి వీటిని తయారుచేస్తుంటాం. ఇవి సురక్షితంగానూ, అనుకూలంగానూ ఉంటాయి. తిరిగి ఉపయోగించడం వల్ల పర్యావరణానికి కలిగే నష్టాన్నీ నివారించవచ్చు. డిస్పోజబుల్ ప్యాడ్‌లలో రసాయనాల కారణంగా చర్మానికి హాని కూడా కలిగిస్తాయి. మహిళలకు రీ యూజబుల్ క్లాత్ ప్యాడ్స్ మాత్రమే కాదు పిల్లలకు డైపర్లు, మ్యాట్లు, వైప్స్.. అన్నీ ఎకో ఫ్రెండ్లీవే తయారుచేస్తున్నాం. ఇవి మృదువుగా ఉంటాయి. కాబట్టి చర్మానికి ఎలాంటి హానీ కలిగించవు. స్మాల్, మీడియమ్.. సైజులను బట్టి డిజైన్ల బట్టి ధరలు ఉన్నాయి. ఆర్డర్లను బట్టి ఒక్కొరికి రూ.5,000 వరకు ఆదాయం లభిస్తుంది. ఇందులో ఇప్పుడు పెద్దగా ఆదాయం రాకపోవచ్చు. నేను ఆదాయం, రాబడి గురించి ఆలోచించడం లేదు. మునుముందు అందరూ పర్యావరణహితంగా మారాల్సిందే. అందుకు నా వంతు ప్రయత్నం చేస్తున్నాను. సొంత ఊరికి... మేం పన్నెండేళ్లు అమెరికాలో ఉన్నాం. నేనూ, మా వారు దేవ్ అక్కడే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా ఉద్యోగాలు చేశాం. మాకు ఇద్దరు పిల్లలు. ఒక దశలో మాకు అక్కడ ఉండాలనిపించలేదు. మొత్తం కుటుంబంతో సొంత ఊరికి వచ్చేశాం. ఇక్కడే ఊళ్లో ఏడెకరాల భూమి కొనుగోలు చేశాం. అందులో ఎక్కువ శాతం రాగులు పండిస్తాం. ఆ పని అంతా మా వారు చూసుకుంటారు. ఎవరికి నచ్చిన పని వాళ్లు... అమెరికన్ సంస్కృతిలో పిల్లల మీద చదువుల ఒత్తిడి ఉండదు. పిల్లలకు ఏది ఇష్టమో, ఏ కళలో నైపుణ్యం సాధించాలనుకుంటారో దానిని వారే కనిపెట్టేలా, నైపుణ్యాలు సాధించేలా చూస్తారు. మేం కూడా పిల్లలను స్కూళ్లను, కాలేజీకి పంపించలేదు. హోమ్ స్కూలింగ్ అని మాకు గ్రూప్ ఉంటుంది. ఆ కమ్యూనిటీలో పిల్లలకు నచ్చినవి చదువుకుంటారు. తప్పనిసరిగా చదవాలనే నిబంధన పెడితే, మనసుకు ఇష్టంలేని దానిమీద వారెప్పటికీ ప్రావీణ్యులు కాలేరు. ఇవన్నీ ఆలోచించాం. పిల్లలకు ఏది ఇష్టమో అదే చేయమన్నాం. ఇద్దరూ సంగీతం నేర్చుకున్నారు. ఇరవై ఏళ్ల మా అబ్బాయికి శాస్త్రీయ సంగీతం అంటే ఎక్కువ ఇష్టం. పద్దె నిమిదేళ్ల మా అమ్మాయి ఉడెన్ ఫర్నీచర్‌లో తన నైపుణ్యాలను చూపుతుంటుంది. నేను పర్యావరణ హితంగా ఉండే పనులు చేయాలనే ఆలోచనతో రీ యూజబుల్ న్యాపికిన్స్ పై దృష్టి పెట్టాను. మా విధానాలు మా ఇతర కుటుంబాల వారికి నచ్చుతుందని నేను అనుకోను. ఎందుకంటే, ఈ పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ పరుగులు పెట్టేవారే. తమకేది నచ్చుతుందో, ఏం చేయగలమో, ఎందులో సంతృప్తి లభిస్తుందో దానిని కనుక్కోలేరు. ప్రకృతి నీడన, నచ్చిన పనుల్లో భాగస్వాములం అవుతూ పర్యావరణహితగా జీవిస్తున్నాం. నా ఈ ఆలోచనను విరివిగా మార్కెట్లోకి తీసుకెళ్లడానికి ఆన్‌లైన్‌లోనే కాకుండా ఆఫ్‌లైన్ ద్వారా రకరకాల క్రాఫ్ట్ మేళాలో పెడుతూ సాధ్యమైనంత వరకు ప్రజల్లోకి తీసుకెళుతున్నాను' అని వివరించారు హేమ.

# స్పోర్ట్స్

## కెప్టెన్ అవతారమెత్తిన టీమిండియా సీనియర్ ప్లేయర్..

### కన్నేసిన 3 జట్లు.. ఎవరంటే?



అనుభవజ్ఞుడైన భారత ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్ తమిళనాడు ప్రీమియర్ లీగ్ 2024లో మొదటిసారిగా దిండిగల్ డ్రాగన్స్‌కు నాయకత్వం వహించాడు. అప్పటి నుంచి ఆయన నాయకత్వంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. అతను 2025లో కెప్టెన్‌గా ఉండటానికి కొన్ని ఫ్రాంచైజీల కన్ను పడేలా చేసింది. ఐపీఎల్‌లో రెండు సీజన్లలో (2018, 2019లో) పంజాబ్ కింగ్స్‌కు అశ్విన్ కెప్టెన్‌గా కూడా ఉన్నాడు. దిండిగల్ డ్రాగన్స్ జట్టులో భాగమైన బాబా ఇందర్‌జీత్, దాదాపు అన్ని ఐపీఎల్ ఫ్రాంచైజీలు అశ్విన్‌ను కెప్టెన్‌గా చేయాలని ఖచ్చితంగా ఆలోచిస్తాయని చెప్పుకొచ్చాడు. క్రికెట్‌పై అశ్విన్‌కు మంచి మనసు ఉందని, కెప్టెన్‌గా ఐపీఎల్‌లో విజయం సాధించాలని తానే కోరుకుంటున్నానని తెలిపాడు. ఐపీఎల్ 2025కి ముందు మెగా వేలం జరగనుంది. ఈ కారణంగా, అనేక జట్లు తమ కెప్టెన్‌లను విడుదల చేయవచ్చు. కొత్త ఎంపికల కోసం వెతుకుతున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని రవిచంద్రన్ అశ్విన్ కెప్టెన్‌గా నిరూపించుకోగల 3 ఫ్రాంచైజీలను ఇప్పుడు చూద్దాం.. 3. పంజాబ్ కింగ్స్.. 2014 నుంచి పంజాబ్ కింగ్స్ ప్రదర్శన చాలా పేలవంగా ఉంది. తరువాతి సీజన్లలో ఒక్కసారి కూడా ప్లేఆఫ్‌లకు చేరుకోలేకపోయింది. గత రెండు సీజన్‌లుగా శిఖర్ ధావన్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నప్పటికీ ఫిట్‌నెస్ సమస్యల కారణంగా గత రెండు సీజన్‌లలో మొత్తం మ్యాచ్‌లకు కెప్టెన్‌గా వ్యవహరిం చలేకపోయాడు. అదే సమయంలో, అతని బ్యాటింగ్ ఫామ్ కూడా ప్రత్యేకంగా లేదు. ఇటువంటి పరిస్థితిలో, పంజాబ్ ఫ్రాంచైజీ ధావన్‌ను విడుదల చేయగలదని నమ్ముతున్నారు. ఇది జరిగితే, వారికి కొత్త కెప్టెన్ అవసరం. అశ్విన్ వారికి మంచి ఎంపిక కావొచ్చు అని తెలుస్తోంది. అశ్విన్ ఇంతకు ముందు కమాండ్ తీసుకున్నాడు. అతనికి పర్యావరణంపై మంచి అవగాహన ఉంది. అదే సమయంలో, అశ్విన్ తన అనుభవాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా జట్టును మంచి ప్రదర్శన చేయగలడు. 2. లక్నో సూపర్ జెయింట్స్.. 2022లో తొలిసారిగా ఐపీఎల్‌లో భాగమైన లక్నో సూపర్ జెయింట్స్, తొలి రెండు సీజన్‌లలో ప్లేఆఫ్‌కు అర్హత సాధించింది. కానీ, గత సీజన్‌లో అలా చేయలేకపోయింది. ఐపీఎల్ 2025 కోసం కేఎల్ రాహుల్‌కు బదులుగా ఫ్రాంచైజీ కెప్టెన్సీ బాధ్యతలను మరొకరికి అప్పగించవచ్చని విశ్వసిస్తున్నారు. 2024లో రాహుల్ కెప్టెన్సీ, బ్యాటింగ్ రెండూ ప్రశ్నార్థకమయ్యాయి. ఈ కారణంగా, అశ్విన్ ఎల్ఎస్‌జీకి మంచి ఆప్షన్ కావొచ్చు. లక్నో పిచ్ స్పిన్ బౌలర్లకు ఉపయోగపడుతుంది. ఇది అశ్విన్‌కి చాలా ఇష్టం. 1. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 2022లో అనుభవజ్ఞుడైన ఫాఫ్ డు ప్లెసిస్‌ను తమ జట్టుకు కెప్టెన్‌గా చేసింది. అయితే, అతను ఈ సీజన్‌లో విడుదల చేయవచ్చు. గత సీజన్‌లో, మొదటి 7 మ్యాచ్‌లలో 1 మ్యాచ్‌లో మాత్రమే గెలిచింది. అయితే, చివరి 7 మ్యాచ్‌లలో విజయం సాధించి ప్లేఆఫ్‌కు అర్హత సాధించింది. కానీ, ఎలిమినేటర్‌లో ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. అదే సమయంలో, యుజ్వేంద్ర చాహల్ నిష్క్రమణ తర్వాత కూడా మంచి స్పిన్నర్ కోసం వెతుకుతోంది. ఇటువంటి పరిస్థితిలో, కెప్టెన్సీ, స్పిన్ డిపార్ట్‌మెంట్ బాధ్యతలను నెరవేర్చడానికి అశ్విన్ కి మంచి ఎంపిక.

## ప్రపంచ రికార్డు అంచున నిలిచాడు హిట్‌మ్యాన్



ఏంటి రోహిత్ భయ్యా.. అందుకోసం వచ్చే ఏడాది వరకు ఆగాల్సిందేనా.. ఎంత కష్టమొచ్చే శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్‌లో అద్భుత బ్యాటింగ్ ప్రదర్శన కనబరిచిన టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ.. ఇప్పుడు ప్రపంచ రికార్డు అంచున నిలిచాడు. అయితే, హిట్‌మ్యాన్ ఈ ప్రపంచ రికార్డు సృష్టించాలంటే వచ్చే ఏడాది వరకు ఆగాల్సిందే. అంటే, వన్డే క్రికెట్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన బ్యాట్స్‌మెన్‌ల జాబితాలో హిట్‌మన్ ఇప్పుడు రెండో స్థానానికి చేరుకున్నాడు. అది కూడా క్రిస్ గేల్ పేరిట ఉన్న సిక్సర్ల రికార్డును సమం చేయడం. గేల్‌ను అధిగమించేందుకు రోహిత్ శర్మకు ఇప్పుడు ఒకే ఒక సిక్సర్ అవసరం. ఈ ఒక్క సిక్సర్ కొట్టాలంటే రోహిత్ శర్మ వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఇంగ్లండ్‌తో జరిగే వన్డే సిరీస్ వరకు వేచి చూడాల్సిందే. ఎందుకంటే, ఈ ఏడాది భారత్‌కు వన్డే సిరీస్‌లు లేవు. తద్వారా 2025లో ఇంగ్లండ్‌తో జరిగే సిరీస్ ద్వారా మాత్రమే హిట్‌మ్యాన్ సిక్స్ లీడర్‌బోర్డ్‌లో పైకి చేరుకుంటాడు. వన్డే క్రికెట్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన ప్రపంచ రికార్డు పాకిస్థాన్ మాజీ పేసర్ షాహిద్ అఫ్రిది పేరిట ఉంది. 369 వన్డే ఇన్నింగ్స్‌లు ఆడిన ఆఫ్రిది మొత్తం 351 సిక్సర్లు కొట్టి ఈ ప్రపంచ రికార్డు సృష్టించాడు. ఈ జాబితాలో క్రిస్ గేల్ రెండో స్థానంలో ఉన్నాడు. గేల్ 294 వన్డే ఇన్నింగ్స్‌ల్లో 331 సిక్సర్లు బాదాడు. దీంతో వన్డే క్రికెట్‌లో 2వ సిక్సర్ కింగ్స్‌గా అవతరించాడు. ఇప్పుడు క్రిస్ గేల్ రికార్డును రోహిత్ శర్మ సమం చేశాడు. 257 వన్డే ఇన్నింగ్స్‌లు ఆడిన ఈ హిట్‌మ్యాన్ మొత్తం 331 సిక్సర్లు కొట్టాడు. మరో సిక్స్ కొడితే రోహిత్ శర్మ క్రిస్ గేల్ రికార్డును బద్దలు కొట్టి సిక్సర్ల జాబితాలో రెండో స్థానంలో నిలుస్తాడు.

## ఇకపై టెస్ట్ జట్టులో కనిపించని ముగ్గురు దిగ్గజ ఆటగాళ్లు..



భారత క్రికెట్ జట్టు ఈ సీజన్‌లో కూడా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకోవడానికి బలమైన పోటీదారుగా ఉంది. ఎన్నో సిరీస్‌లలో టీమిండియా అద్భుతమైన విజయాలు సాధించింది. ఇప్పుడు భారత్ తన తదుపరి టెస్టు సిరీస్‌ను సెప్టెంబర్ 19 నుంచి బంగ్లాదేశ్‌తో ఆడాల్సి ఉంది. ఈ కాలంలో కూడా టీమిండియా తన ఆధిపత్యాన్ని కొనసాగించాలని కోరుకుంటోంది. చాలా కాలంగా టెస్టు జట్టుకు దూరమైన భారత ఆటగాళ్లు చాలా మంది ఉన్నారు. ఈ ఆటగాళ్లు చాలా కాలంగా టెస్ట్ జట్టులోకి తిరిగి రాలేదు. ఇప్పుడు వారికి భారత టెస్ట్ జట్టుకు ఆడే అవకాశం లభించదని తెలుస్తోంది. కాగా, ఈ ముగ్గురి ఆటగాళ్లు టెస్టు జట్టులోకి తిరిగి రావడం చాలా కష్టం అని తెలుస్తోంది. వారెవరో ఇప్పుడు తెలుసుకుందాం.. 3. మయాంక్ అగర్వాల్.. మయాంక్ అగర్వాల్ ఒకప్పుడు భారత టెస్టు జట్టులో రెగ్యులర్‌గా ఉండేవాడు. భారతదేశం అనేక చిరస్మరణీయ విజయాలలో అతను ముఖ్యమైన పాత్ర పోషించాడు. మయాంక్ ఇప్పటివరకు టీమ్ ఇండియా తరపున మొత్తం 21 టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. అయితే, అతను గత రెండేళ్లుగా జట్టుకు దూరంగా ఉన్నాడు. అతను 2022లో శ్రీలంకతో భారత్ తరపున తన చివరి టెస్టు మ్యాచ్ ఆడాడు. యశస్వి జైస్వాల్ రాకతో ఇక మయాంక్ అగర్వాల్ మళ్లీ టెస్టు జట్టులోకి వచ్చే అవకాశం లేదని తెలుస్తోంది. 2. అజింక్యా రహానే.. ఆస్ట్రేలియాలో భారత్ చారిత్రాత్మక టెస్టు సిరీస్ గెలవడంలో అజింక్య రహానే కీలక పాత్ర పోషించాడు. అతని కెప్టెన్సీలోనే భారత జట్టు చరిత్ర సృష్టించింది. అయితే, గత ఏడాది కాలంగా అతడు జట్టుకు దూరంగా ఉన్నాడు. అతను చివరిసారిగా వెస్టిండీస్‌తో పోర్ట్ ఆఫ్ స్పెయిన్‌లో ఆడాడు. ఇప్పుడు రహానే పునరాగమనం కూడా చాలా కష్టమేనని తెలుస్తోంది. తన కెరీర్‌లో భారత్ తరపున మొత్తం 85 టెస్టు మ్యాచ్‌లు ఆడి 5 వేలకు పైగా పరుగులు చేశాడు. 1. చేతేశ్వర్ పుజారా.. భారత జట్టు వాల్‌గా పిలుచుకునే ఛతేశ్వర్ పుజారా కూడా చాలా కాలంగా పునరాగమనం కోసం ప్రయత్నిస్తున్నాడు. గత వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో పుజారా తన చివరి మ్యాచ్‌ను ఆస్ట్రేలియాతో ఆడాడు. ఇప్పుడు అతడి నుంచి టీమ్ వెళ్లినట్లు తెలుస్తోంది. అతను తన కెరీర్‌లో మొత్తం 103 టెస్టు మ్యాచ్‌లు ఆడి 7195 పరుగులు చేశాడు.

## బుచ్చిబాబు టోర్నమెంట్‌లో ఆడనున్న ముగ్గురు టీమిండియా ఆటగాళ్లు..



బుచ్చిబాబు టోర్నమెంట్ ఆరేళ్ల తర్వాత దేశీయ క్రికెట్‌కు తిరిగి వస్తోంది. ఇందులో ఎక్కువగా దేశీయ జట్లు మాత్రమే ఆడతాయి. ఈ టోర్నీ ఆగస్టు 15 నుంచి ప్రారంభం కాగా, సెప్టెంబర్ 11న ముగుస్తుంది. టోర్నమెంట్‌లో 12 జట్లు పాల్గొంటాయి. దీనిని మొదట నాలుగు గ్రూపులుగా విభజించారు. ఈ టోర్నీ ద్వారా భారత ఆటగాళ్లు భవిష్యత్తులో జరిగే ప్రధాన దేశీయ టోర్నీలకు సన్నద్ధం కానున్నారు. లీగ్ దశ మ్యాచ్‌ల కోసం నాలుగు వేదికలను ఎంపిక చేశారు. ఈ టోర్నీలో భారత దేశవాళీ క్రికెటర్లతో పాటు టీమిండియా సీనియర్ ఆటగాళ్లు కూడా కనిపించనున్నారు. బుచ్చిబాబు టోర్నీలో ఆడబోతున్న టీమిండియా కీలక ఆటగాళ్లు ఎవరో ఇప్పుడు చూద్దాం.. 1. సూర్యకుమార్ యాదవ్.. భారత జట్టు ప్రస్తుత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఈ టోర్నీలో తన ప్రతిభను కనబరుస్తున్నాడు. అనుభవజ్ఞుడైన కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ ముంబైకి ప్రాతినిధ్యం వహిస్తాడు. అతను అద్భుతమైన ఆటగాడు. దేశీయ క్రికెట్‌లో అతని రికార్డు అద్భుతమైనది. శ్రీలంకతో టీ20 సిరీస్ ఆడిన స్కై ముంబై రాబోయే టోర్నీకి చెమటలు పట్టిస్తోంది. ఇప్పుడు దేశవాళీ సీజన్ కూడా ప్రారంభం కానుండడంతో పటిష్ట ప్రదర్శన చేసేందుకు ఉత్సాహం చూపుతున్నాడు. 2. ఇషాన్ కిషన్.. ఇషాన్ కిషన్ చాలా కాలంగా టీమ్ ఇండియాకు దూరంగా ఉన్నాడు. అతను చివరిసారిగా ఐపీఎల్‌లో ఆడాడు. జాతీయ జట్టులో పునరాగమనం చేయాలంటే, ఇషాన్ ముందుగా దేశవాళీ క్రికెట్‌లో తనను తాను నిరూపించుకోవాలి. బుచ్చిబాబు టోర్నీ తనకు గొప్ప అవకాశంగా మారింది. ఈ ఈవెంట్‌లో అతను తన సొంత జట్టు జార?ండ్ తరపున ఆడనున్నాడు. అంతే కాకుండా అతనికి కెప్టెన్సీ కూడా ఇవ్వవచ్చు. 3. సర్ఫరాజ్ ఖాన్.. టోర్నీలో ముంబైకి చెందిన సర్ఫరాజ్ ఖాన్ బుచ్చిబాబు తన సొంత జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. అతను ముంబై జట్టులోని అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకడు. అతను కెప్టెన్‌గా ఉండటం మొత్తం జట్టుకు సానుకూల విషయం. దేశవాళీ క్రికెట్‌లో ఈ కుడిచేతి వాటం బ్యాట్స్‌మెన్ గణాంకాలు బాగా ఆకట్టుకుంటాయి. అతను ఇంగ్లాండ్‌తో ఆడిన ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో చివరిసారిగా కనిపించాడు. అందులో అతని ప్రదర్శన అద్భుతమైనది.

## పెళ్లిపీటలెక్కనున్న టీమిండియా క్రికెటర్.. గ్రాండ్‌గా ఎంగేజ్‌మెంట్..



టీమిండియా క్రికెటర్ జితేష్ శర్మ తన జీవితంలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టనున్నారు. టీ20 స్పెషలిస్టుగా పేరొందిన ఈ డ్యాషింగ్ బ్యాటర్ త్వరలోనే పెళ్లిపీటలెక్కనున్నాడు. తాజాగ తన చిన్ననాటి స్నేహితురాలితో జితేశ్ శర్మ నిశ్చితార్థం గ్రాండ్ గా జరిగింది. జితేశ్ శర్మకు కాబోయే భార్య పేరు శలక మకేశ్వర్‌తో. తన నిశ్చితార్థం ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకున్నాడీ టీమిండియా డ్యాషింగ్ ప్లేయర్ ప్రస్తుతం ఈ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి. టీమిండయా క్రికెటర్లతో పాటు అభిమానులు, నెటిజన్లు కాబోయే జంటకు అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతున్నారు. గతేడాది చైనా వేదికగా జరిగిన ఆసియా క్రీడల ద్వారా భారత జట్టు తరపున అరంగ్రేటం చేశాడు జితేష్ శర్మ. టీమిండియాతో పాటు ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. భారత్ ఇప్పటివరకు 9 మ్యాచ్‌లు ఆడిన జితేష్ కేవలం 100 పరుగులు మాత్రమే చేశాడు. అలాగే ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ తరపున 40 మ్యాచ్‌లు ఆడిన జితేష్ శర్మ.. 730 పరుగులు చేశాడు

# అన్ని ఇండస్ట్రీలు కవర్ చేస్తున్న సాయి పల్లవి

అటు నువ్వే.. ఇటు నువ్వే.. అనే పాట గుర్తుంది కదా..! సాయి పల్లవిని చూస్తుంటే ఈ పాటే గుర్తుకొస్తుందిప్పుడు. ఆ ఇండస్ట్రీ.. ఈ ఇండస్ట్రీ అని తేడా లేకుండా ఎక్కడ చూసినా ఈ భామే కనిపిస్తున్నారు. ముంబైలోనే ఉంటూ.. సౌత్ లను కూడా సెట్ చేస్తున్నారు సాయి పల్లవి. అసలిన్ని ఇండస్ట్రీలను ఈ బ్యూటీ ఎలా బ్యాలెన్స్ చేస్తున్నారు..? ఆ మధ్య ఏడాది పాటు లే చేయలేదు సాయి పల్లవి. దాంతో ఎందుకు ఈ గ్యాప్ అనుకున్నారు ఆమె ఫ్యాన్స్. అటు నువ్వే.. ఇటు నువ్వే.. అనే పాట గుర్తుంది కదా..! సాయి పల్లవిని చూస్తుంటే ఈ పాటే గుర్తుకొస్తుందిప్పుడు. ఆ ఇండస్ట్రీ.. ఈ ఇండస్ట్రీ అని తేడా లేకుండా ఎక్కడ చూసినా ఈ భామే కనిపిస్తున్నారు. ముంబైలోనే ఉంటూ.. సౌత్ లను కూడా సెట్ చేస్తున్నారు సాయి పల్లవి. అసలిన్ని ఇండస్ట్రీలను ఈ బ్యూటీ ఎలా బ్యాలెన్స్ చేస్తున్నారు..? ఆ మధ్య ఏడాది పాటు లే చేయలేదు సాయి పల్లవి. దాంతో ఎందుకు ఈ గ్యాప్ అనుకున్నారు ఆమె ఫ్యాన్స్.



ఇప్పుడేమో అస్సలు గ్యాప్ లేకుండా వరస లు చేస్తున్నారు. కేవలం తెలుగు మాత్రమే కాదు.. హిందీ, తమిళంలోనూ సత్తా చూపిస్తున్నారు. అన్ని ఇండస్ట్రీల్లోనూ జెండా పాతేస్తున్నారు న్యాచురల్ బ్యూటీ. తెలుగులో ప్రస్తుతం నాగచైతన్య హీరోగా నటిస్తున్న తండేల్‌లో హీరోయిన్‌గా నటిస్తున్నారు. లవ్ స్టోరీ తర్వాత చైతూతో ఈమె నటిస్తున్న రెండో ఇది. మరోవైపు తమిళంలో శివకార్తికేయన్ హీరోగా కమల్ హాసన్ నిర్మాతగా వస్తున్న అమరన్‌లో నటిస్తున్నారు. ఈ చిత్ర డబ్బింగ్ పనులు ముంబైలోనే పూర్తి చేస్తున్నారు సాయి పల్లవి. ఈ మధ్య ఎక్కువగా ముంబైలోనే ఉంటున్నారు సాయి పల్లవి. అక్కడ ఇప్పటికే అమీర్ ఖాన్ కొడుకుతో ఓ చేస్తున్న సాయి పల్లవి.. రణ్‌బీర్ కపూర్ రామాయణలోనూ సీతమ్మ తల్లి పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్ర షూట్ ముంబైలోనే జరుగుతుంది. దంగల్ ఫేమ్ నితీష్ తివారి దీనికి దర్శకుడు. మొత్తానికి గ్లామర్ షోకు దూరంగా ఉంటూ.. గ్లామర్ ఇండస్ట్రీని దున్నేస్తున్నారు సాయి పల్లవి.

# తెలుగులో డబ్బింగ్ చెప్పుకోలేకున్న ముద్దుగుమ్మలు



సమ్‌థింగ్ స్పెషల్ అనిపించుకోవాలంటే... సమ్‌థింగ్ స్పెషల్‌గానే ఏదో ఒకటి చేయాలి కదా... అలా కాకుండా నలుగురూ నడిచిన దారిలోనే నడుస్తానంటే ఏం బావుంటుంది? ఈ విషయాన్ని ఇప్పుడు జాన్వీ కపూర్‌కి ఎవరైనా చెప్పాలి... ఫస్ట్ విడుదల కాకముందే, ఒకటీ రెండూ, మూడూ అంటూ మల్టిపుల్ ప్రాజెక్టులకు సంతకాలు చేసిన ఈ బ్యూటీ అర్జంటుగా నేర్చుకోవాల్సింది ఏంటి? సమ్‌థింగ్ స్పెషల్ అనిపించుకోవాలంటే... సమ్‌థింగ్ స్పెషల్‌గానే ఏదో ఒకటి చేయాలి కదా... అలా కాకుండా నలుగురూ నడిచిన దారిలోనే నడుస్తానంటే ఏం బావుంటుంది? ఈ విషయాన్ని ఇప్పుడు జాన్వీ కపూర్‌కి ఎవరైనా చెప్పాలి... ఫస్ట్ విడుదల కాకముందే, ఒకటీ రెండూ, మూడూ అంటూ మల్టిపుల్ ప్రాజెక్టులకు సంతకాలు చేసిన ఈ బ్యూటీ అర్జంటుగా నేర్చుకోవాల్సింది ఏంటి? ట్రిపుల్ ఆర్ కోసం ఆలియా తెలుగు నేర్చుకున్నారు. తెలుగు ట్యూటర్‌ని పెట్టుకుని కూడా ప్రాక్టీస్ చేశారు. అయినా ఎక్కడో ఆమె మాటలు.. ఎమోషన్స్ ని పండించకపోవడంతో వాయిస్ రీప్లేస్ జరిగింది... ట్రిపుల్ ఆర్ ప్రమోషన్ల జరిగినన్ని రోజులూ జనాల్లో నానిన వార్త ఇది.



కల్కి కోసం దీపికే డబ్బింగ్ చెప్పుకున్నారా? అన్నది ఈ మధ్య వైరల్ అయిన మరో టాపిక్. కల్కి కోసం దీపిక డబ్బింగ్ చెప్పుకోలేదు. ఆ మాటకొస్తే ఆ లో చేసిన దిశా పాట్నీది కూడా సొంత వాయిస్ కాదు. వాళ్లకు తెలుగు రాదు కాబట్టి, మరొకరి డబ్బింగ్ మీద బేస్ అయ్యారు. సాహో టైమ్‌లో శ్రద్ధా కపూర్ కూడా సొంత డబ్బింగ్ చెప్పుకోలేదు. తెలుగులో ఏ టాప్ షురూ అవుతుందనే వార్త వినిపించినా, నాయికగా కియారా పేరు తప్పక ట్రెండ్ అవుతుంది. అంత చరిష్మా ఉన్నప్పటికీ కియారా ఇంకా తెలుగు నేర్చుకోలేదు. మరి గేమ్ చేంజర్‌లో అయినా సొంత డబ్బింగ్ చెప్పుకుంటారా? అని ఎదురుచూస్తున్నవారూ లేకపోలేదు. కియారా విషయంలో వినిపిస్తున్న మాటలే జాన్వీ విషయంలోనూ ట్రెండ్ అవుతున్నాయి. దేవర రెండు పార్టులతో పాటు, చరణ్ చేస్తున్నారు కియారా. ఆమె ఓన్ డబ్బింగ్ చెప్పుకోవడానికి ఇంతకన్నా మంచి అవకాశం దొరకదేమో.. మరి తెలుగులో మాట్లాడాలని జాన్వీకీ ఉందా? లేకుంటే డబ్బింగ్ మీదే బేస్ అవుదామని అనుకుంటున్నారా? లెట్స్ వెయిట్ అండ్ సీ...



# గత్తర లేపిన ప్రగ్యాజైస్వాల్..

## సోషల్ మీడియాను షేక్ చేస్తోన్న క్రేజీ బ్యూటీ




కంచెతో హీరోయిన్ గా మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ చిన్నది ప్రగ్య జైస్వాల్. వరుణ్ తేజ్ హీరోగా నటించిన కంచె తో తెలుగు ప్రేక్షకులను అలరించింది. తొలి తోనే తన నటనతో ప్రేక్షకులను మెప్పించింది ప్రగ్య జైస్వాల్. కంచె తో హీరోయిన్ గా మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ చిన్నది ప్రగ్య జైస్వాల్. వరుణ్ తేజ్ హీరోగా నటించిన కంచె తో తెలుగు ప్రేక్షకులను అలరించింది. తొలి తోనే తన నటనతో ప్రేక్షకులను మెప్పించింది ప్రగ్య జైస్వాల్. 12 జనవరి 1988న మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబల్పూర్ లో జన్మించింది ప్రగ్య జైస్వాల్. ప్రంజూల్ జైస్వాల్ అనే సోదరి కూడా ఈమెకు ఉంది. పూణేలోని సింబయాసిస్ లా స్కూల్‌లో విద్యాభ్యాసం పూర్తి చేసింది. 2014లో తమిళ-తెలుగు ద్విభాషా చిత్రం 'దేగ'లో అవకాశం లభించింది. ఆ తరవాత 'టిట్టూ ఎంబీఏ' అనే హిందీ చిత్రంతో బాలీవుడ్‌లోకి ఎంటరిచ్చింది. అలా ఒకే సంవత్సరంలో తమిళం, తెలుగుతో పాటు హిందీలో కూడా తెరంగేట్రం చేసింది. 2015 ఆమె తెలుగులో వచ్చిన మిర్చిలాంటి కుర్రాడు తో తెలుగు సినీరంగంలోకి అడుగుపెట్టింది. జైస్వాల్ గతంలో క్రిష్ తీసిన గబ్బర్ ఈజ్ బ్యాక్ అనే లోని పాత్రకోసం ఆడిషన్ ఇచ్చింది. అయితే, ఆలో ఆమెకు పాత్ర లభించలేదు. క్రిష్ తరువాతి చిత్రమైన కంచెలో హీరోయిన్ పాత్ర ఇచ్చాడు. ఇక ఈ అమ్మడు లతో కంటే సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా హాట్ ఫోటోలు షేర్ చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు వైరల్ గా మారింది.

# ఈ హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.? ఇప్పుడు చూస్తే షాక్ అవుతారు..



ఇండస్ట్రీకి చెందిన హీరోయిన్స్ ఫోటోలు నిత్యం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఉంటాయి. తాజాగా ఓ హీరోయిన్ కు సంబందించిన ఫోటోలు, వీడియోలు నిత్యం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఉంటాయి. తాజాగా ఓ హీరోయిన్ కు సంబందించిన పిక్ వైరల్ గా మారింది. ఇండస్ట్రీకి చెందిన హీరోయిన్స్ ఫోటోలు నిత్యం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఉంటాయి. తాజాగా ఓ హీరోయిన్ కు సంబందించిన ఫోటోలు, వీడియోలు నిత్యం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఉంటాయి. తాజాగా ఓ హీరోయిన్ కు సంబందించిన పిక్ వైరల్ గా మారింది. పై ఫోటోలో ఉన్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.? ఆమె రీసెంట్ గా చాలా పాపులర్ అయ్యింది. ఇప్పుడు ఎక్కడ చూసిన ఆమె పేరే వినిపిస్తుంది. ఇంతకు ఆమె ఎవరో కనిపెట్టరా.? అప్పటికీ ఇప్పటికీ ఆమె చాలా మారిపోయింది.

ఆమె ఎవరంటే.. పై ఫొటోలో ఉన్న హీరోయిన్ ఎవరో కాదు హాట్ బ్యూటీ శోభిత దూళిపాళ్ల. అడవి శేష్ హీరోగా నటించిన గూఢచారి తో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఆతర్వాత మేజర్ మూవీలో నటించింది శోభిత దూళిపాళ్ల. అలాగే హాలీవుడ్ మూవీలోనూ నటించింది. శోభిత దూళిపాళ్ల 2013 మిస్ ఇండియా అందాల పోటీల్లో రెండో స్థానం సొంతం చేసుకుంది. 2013లో జరిగిన మిస్ ఎర్త్ ఇండియా అందాల పోటీల్లో భారతదేశం తరపున పాల్గొంది. ఈ అమ్మడు తెనాలిలో జన్మించింది. తాజాగా అక్కినేని యంగ్ హీరో నాగ చైతన్యను ఎంగేజ్ మెంట్ చేసుకుంది. త్వరలోనే వీరి వివాహం జరగనుంది. శోభిత దూళిపాళ్ల చైతన్యను వివాహం చేసుకోనుంది. ఈ ఇద్దరూ 2022 నుంచి ప్రేమలో ఉన్నట్టు తెలుస్తోంది.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 9014159785, Mail:thecrimenews123@gmail.com